RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 28 || సంచిక :74 || హైదరాబాద్ || మంగళవారం, ఏప్రిల్ 01, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12



### ఆ 400 ఎకరాల భూమి

# ప్రభుత్వానిదే

- ప్రాజెక్టులో సెంట్రల్ యూనివర్సిటీ భూమి లేదు.
- ఆ భూమి యజమాని తానేనని న్యాయస్థానం ద్వారా తెలంగాణ ప్రభుత్వం నిరూపించుకుంది.
- ప్రైవేటు సంస్థకు 21 ఏళ్ల క్రిత్రం కేటాయించిన భూమిని న్యాయపోరాటం ద్వారా ప్రభుత్వం దక్కించుకుంది.
- వేలం... అభివృద్ధి పనులు అక్కడ ఉన్న రాళ్లను దెబ్బతీయవు..
- అభివృద్ధికి ఇచ్చిన భూమిలో చెరువు (లేక్) లేదు....

హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలపై యాజమాన్యం తనదేనని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.. 2004లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రైవేటు సంస్థకు ఈ భూమిని

### వారిని

# ఇబ్బంది పెట్టొద్దు

- సీఎం రేవంత్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్
- హెచ్‌సీఏ, సన్ రైజర్స్ హైదరాబాద్ వివాదంపై స్పందించిన రేవంత్ రెడ్డి
- ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లిన హెచ్‌సీఏ, సన్ రైజర్స్ వివాదం
- హెచ్‌సీఏపై వస్తోన్న ఆరోపణల మీద విచారణ జరపాలని సీఎం ఆదేశాలు



హైదరాబాద్

సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మధ్య వివాదం జరుగుతోంది. అయితే ఈ విషయంలో హెచ్‌సీఏపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని వేధింపులకు గురిచేసి పాసులు అడిగిన విషయంపై వివరాలు సేకరించారు. ఈ మేరకు సీఎంఓ కార్యాలయం ముఖ్యమంత్రితో చర్చించింది. అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల విషయంలో బెదిరించిన అంశంపై విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. విచారణ జరిపి నివేదిక ఇవ్వాల్సిందిగా విజిలెన్స్ డీజీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల కోసం ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మధ్య వైరం నెలకొన్న విషయం తెలిసిందే. ఫ్రీ పాసుల కోసం తమను హెచ్‌సీఏ వేధిస్తోందని ఎస్‌ఆర్‌హెచ్ -

### ప్రాణత్యాగానికైనా

# సిద్ధమే

- ఈద్ ప్రార్థనల్లో మమతా బెనర్జీ
- అల్లర్లను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి
- అలాంటి వారి ఉచ్చులో పడవద్దు
- బెంగాల్ ప్రభుత్వం మైనారిటీలకు అండగా నిలుస్తుంది
- రాష్ట్రంలోని మతసామరస్యాన్ని ఎవరూ దెబ్బతీయలేరు
- అన్ని మతాలను పరిరక్షించేందుకు ప్రాణత్యాగానికైనా సిద్ధం

# బీజేపీ టార్గెట్ ఫిక్స్



- స్థానిక ఎన్నికలపై ఫోకస్..
- ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు హాజరు
- రేవంత్ ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటాలకు సిద్ధం చేసేలా బీజేపీ కేడర్‌కు సలహాలు, సూచనలు
- ఆరు గ్యారెంటీలపైన రైతుల తరపున పోరు బాట పట్టేలా చర్యలు తీసుకోవాలి
- రాష్ట్రంలోని ప్రజలు ఇప్పుడు బీజేపీ వైపు చూస్తున్నారు
- బీజేపీ నేతలు ఇంకా పోరాటాలు చేయాలి
- అధికారంలోకి రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారు
- ఓటేసిన ప్రజలకు వెన్నుపోటు పొడిచేందుకూ రేవంత్ ప్రభుత్వం చూస్తోంది

హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి అధ్యక్షతన పదాధికారుల సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు హాజరయ్యారు. కీలక అంశాలపై కిషన్‌రెడ్డి చర్చించారు. సంస్థాగత వ్యవహారాలపై కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. మిగిలిన జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు పూర్తి చేయాలని చర్చించారు. రేవంత్ ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటాలకు సిద్ధం చేసేలా బీజేపీ కేడర్‌కు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆరు గ్యారెంటీలపైన రైతుల తరపున పోరు బాట పట్టేలా తీసుకోవాల్సిన చర్యలపై కిషన్‌రెడ్డి చర్చించారు. రాష్ట్రంలోని ప్రజలు ఇప్పుడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పారు. బీజేపీ నేతలు ఇంకా పోరాటాలు చేయాలని, అధికారంలోకి రావాలని ఎదురు చూస్తున్నామని అన్నారు. టీచర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాము గెలిచామని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేసినా రెండు సీట్లు తాము గెలిచామని అన్నారు. గత బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పోటీ చేయలేదని.. కాంగ్రెస్ ఎన్నికల ముందే చేతులు ఎత్తేసిందని కిషన్‌రెడ్డి విమర్శించారు. ఓటేసిన ప్రజలకు



# ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్

- వరంగల్ అగ్ర నేత రేణుక మృతి
- వారం రోజుల వ్యవధిలో ఇద్దరు అగ్రనేతల్ని కోల్పోయింది.
- దంతెవాడ జిల్లాలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య భీకర ఎదురుకాల్పులు
- ఆపరేషన్ కగార్ పేరిట హోం మంత్రి అమిత్ షా పర్యవేక్షణలో ఆపరేషన్

# ఫిలిప్పీన్స్‌తో ఒప్పందం చేసుకున్నాం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

'ఫిలిప్పీన్స్‌కు 8 లక్షల టన్నుల బియ్యం ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నాం

తొలి విడతగా రూ. 45 కోట్ల విలువైన 12,500 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిస్తున్నాం

ఇతర దేశాలతో సంప్రదింపులు జరుగుతున్నాయి.

మా రాష్ట్ర రేషన్ అవసరాలు తీరిన తర్వాత మిగిలిన వాటిని సివిల్ సప్లయి ద్వారా విదేశాలకు ఎగుమతి చేస్తున్నాం



కాకినాడ/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రం నుంచి బియ్యం ఎగుమతులకు సంబంధించి ఫిలిప్పీన్స్ తో ఒప్పందం చేసుకున్నామన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. సోమవారం కాకినాడ పోర్ట్ నుంచి ఉత్తమ్ మాట్లాడారు. తొలి విడతలో ఫిలిప్పీన్స్ కు సరఫరా చేసే బియ్యం షిప్ కు జెండా ఊపి ప్రారంభించారు ఉత్తమ్ కుమార్ రెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'ఫిలిప్పీన్స్ కు 8 లక్షల టన్నుల బియ్యం ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నాం.తొలి విడతగా - ౬

# 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా?



- 'హెచ్‌సీయూ ఘటన వీడియోలు చూసి తెలంగాణ సమాజం బాధ పడుతుంది.
- దొంగతనంగా రాత్రికి రాత్రికి చెట్లు కొట్టేశారు.
- వర్సిటీలో భూములు అమ్మితే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నడిచే పరిస్థితి లేదు
- గజం తావు కూడా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేస్తోంది.
- ఎబీవీపీ కార్యకర్తను పోలీస్ స్టేషన్ లోపల వేసి కొట్టారు
- బీఆర్ఎస్ కంటే ఎక్కువ అరాచకం కాంగ్రెస్ చేస్తోంది
- విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్

తెలంగాణలో గత బీఆర్ఎస్ పాలన కంటే కాంగ్రెస్ పాలనలోనే అరాచకత్వం ఎక్కువైందని ఆరోపించారు కేంద్రమంత్రి బండి సంజయ్. హెచ్‌సీయూలో విద్యార్థులను కొట్టడం ఎంత వరకు కరెక్ట్?. అమ్మాయిలను మెడలు పట్టుకుని లాక్కెళ్లడం దారుణం. వర్సిటీలో 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా? అని ప్రశ్నించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థుల అరెస్ట్, అక్కడ ఉద్రిక్తతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ .

# 2029లోనూ మోదీనే ప్రధాని

- "మోదీనే మా నేత. అలాగే ఆయన కొనసాగుతారు
- మన సంస్కృతిలో తండ్రి బతికుండగా వారసుని గురించి మాట్లాడం.
- మోదీకి వారసుడిని అన్వేషించాల్సిన అవసరమే లేదు
- మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్



# సంపాదకీయం

## మావోయిస్టులతో చర్చలే పరిష్కారం!

ఒక హక్కును మనం కోరుకోవాలంటే దానికి చట్టంలోనైనా సంప్రదాయంలోనైనా గుర్తింపు ఉండాలి. రెండింటిలోను లేని హక్కు మనకు కావాలంటే రెండింటినీ గుర్తించని వారి అండ కావాలి. (ఆ హక్కు ఇప్పటికున్న చట్టాన్నీ, సంప్రదాయాన్నీ దాటిపోయేది కావచ్చు. లేదా ఏ చట్టమూ ఏ సంప్రదాయమూ ఒప్పుకోజాలనిది కావచ్చు.) అంటారు మానవ హక్కుల నేత డాక్టర్ కే. బాలగోపాల్. ఇది మావోయిస్టులు, పాలకులు ఇరువర్గాలు పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశం. పౌర సమాజం సైతం ఆలోచించాల్సిన అంశం. ఇప్పుడు డాక్టర్ కే. బాలగోపాల్ విశ్లేషణ మరింత చర్చ జరుగాల్సిన సందర్భమిది. ఎందుకంటే క్రమంగా మావోయిస్టుల భావజాలానికి బహిరంగంగా ప్రజలు అండగా నిలిచే పరిస్థితి లేదు. మావోయిస్టులు కోరుకునే వ్యవస్థను ప్రజలు తమ హక్కుగా భావించే పరిస్థితి కూడా లేదు. ఇదే పాలకులకు వరంగా మారి చట్టంలోనూ సంప్రదాయంలోనూ లేని కొత్త హక్కు అన్నట్లుగా ఆపరేషన్ కగార్ పేరుతో ఈ దేశపౌరులపైనే ( మావోయిస్టులు కూడా మనుషులే, ఈదేశ పౌరులే అనే భావంతో చెప్తున్న మాట ఇది ) ఈ దేశ సైన్యంతో యుద్ధం చేయిస్తున్నారు. మరోవైపు తమ భావజాలాన్ని ప్రశ్నించినా లేదా ఏమాత్రం అభ్యుదయంగా ఆలోచించినా వారిని ప్రమాదకరంగా భావించి మేధావులు, జర్నలిస్టులు, రచయితలు, ప్రజాస్వామికవాదులు అనేక మందిపై, UAPA ఉపా, దేశద్రోహం చట్టం క్రింద అర్బన్ నక్సలైట్ల పేరుతో జైలుపాలు చేశారు. చేస్తూనే ఉన్నారు. ఇప్పటికీ వారంతా హక్కుల నేపథ్యం, కేవలం ప్రగతిశీల భావాలు కలిగి ఉన్న నేరానికి ఏళ్ళ తరబడి విచారణ ఖైదీలుగా జైళ్ళలో మగ్గుతుండగా, మరి కొందరు కోర్టుల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి ఉంది. పాలకులు తమకు వ్యతిరేక భావజాలాన్ని గానీ, తనకు వ్యతిరేక పక్షాలను గానీ సహించలేకపోతుందనే ఆరోపణల్లో నిజం లేకపోలేదు. ఎందుకంటే ప్రజాస్వామ్య భావన పలుసందర్భాల్లో అపహాస్యం చేయబడుతూనే ఉంది. దేశంలో కీలకమైన రైతులు, కార్మికుల విషయంలో తెచ్చిన చట్టాలు కూడా ఇందుకు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. మూడుసార్లు ఢిల్లీ సిఎంగా పని చేసిన కేజ్రీవాల్ను తీవ్రవాదుల మద్దతుదారుగా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అర్బన్ నక్సలైట్ గా ముద్రవేయడం ప్రతిపక్షాలను సహించలేని అసహనం నుండి ఉద్భవించిన విమర్శలే. ఇవన్నీ పాలకుల తీరుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

అయితే ముందే చెప్పినట్లుగా.. ఒక హక్కును మనం కోరుకోవాలంటే దానికి చట్టంలోనైనా సంప్రదాయంలోనైనా గుర్తింపు ఉండాలి. రెండింటిలోను లేని హక్కు మనకు కావాలంటే రెండింటినీ గుర్తించని వారి అండ కావాలి. ఈ విషయం సరిగ్గా ఇప్పుడు మావోయిస్టులు, పాలకులు అన్వయించుకున్నప్పుడు ఖచ్చితంగా ఒక ప్రశ్న తలెత్తుతుంది. మావోయిస్టులు చట్టంలోనూ, సంప్రదాయంలోనూ లేని హక్కు కోసం వారి ఆచరణ ఉన్నట్లు పాలకులు భావించినట్లైతే మరి ఏ చట్టంలోను ఏ సంప్రదాయంలో ఉన్న హక్కులాగా ఆపరేషన్ కగార్ పేరుతో పాలకులు మావోయిస్టులపై యుద్ధానికి దిగినట్లు..? చట్టంలో ఉన్నహక్కును, ప్రజాస్వామ్యయుతంగా, రాజ్యాంగబద్ధంగా, రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛా హక్కును ఉపయోగించుకునే మేధావులు, జర్నలిస్టులు, రచయితలు, ప్రజాస్వామ్యిక వాధులపై అర్బన్ నక్సల్స్ ముద్రవేసి, ఆ పేరుతో చంపడమో, లేక బంధించడమో, లేక కేసులు పెట్టి భయపెట్టడమో చేస్తున్నారంటే ఏ చట్టంలోని, ఏ సంప్రదాయంలోని హక్కుతో పాలకులు చేస్తున్నట్లు..? ఇప్పటివరకు అధికారిక సమాచారం ప్రకారం 20214 %-% 2022 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా 8719 'ఉపా' కేసులు నమోదయ్యాయంటే అతిశయోక్తి కాదు. అయితే వాటిలో శిక్షలు పడినవి 222 మాత్రమే. ఆ ఎనిమిదేండ్లలో 14,809 మంది ఉపా కింద అరెస్టయితే, 356 మందిపైనే నేరాభి యోగాలు రుజువయ్యాయి. ఉపా కేసుల బనాయింపు పాలకుల కనుసన్నల్లోనే సాగుతోందనడానికి ఈ గణాంకాలే నిదర్శనం. ఈ చర్యలను ప్రజాస్వామ్య పాలనకగా చూడగలమా..? ఇక మావోయిస్టులపై యుద్ధంలో 2000వ సంవత్సరం నుండి 2025 మార్చ్ 21 వరకూ భారత దేశవ్యాప్తంగా 5549 సంఘటనలు నమోదు అయినట్లు ఒక అంచన. ఈ సంఘటనలల్లో పోలిసులు, భద్రత దళాల మరణాల సంఖ్య 2704 కాగా, మావోయిస్టుల మరణాల సంఖ్య 4712 మందిగా ఉన్నది. ఈ ప్రాణ నష్టానికి, ఈ యుద్ధానికి ఈ పేరుతో సమాజంలో ఉన్న అలజడికి ఇరుపక్షాలు బాధ్యులే అనేది గుర్తించాలి. మావోయిస్టులు చట్టం, సంప్రదాయంలోనూ రెండో హక్కు కోసం ఉద్యమించడం నేరమైనప్పుడు, ఒక భావజాలాన్ని యుద్ధంతో అంతమొందించాలని చూడటం కూడా పాలకులకు తగదు. ఇది మావోయిస్టులు కోరుకునే హక్కులాగే పాలకులు కూడా మరో హక్కు కోసం చేస్తున్నట్లుగా భావించాల్సి వస్తుంది. అది ఈ దేశంలో ఏ భావజాలం లేకుండా పాలకులు చెప్పే భావజాలమే ఫైనల్ గా ఉండాలని అది హక్కుగా భావించి చేస్తున్న యుద్ధం లాగా మిగిలిపోతుంది. అందుకోసమే అటు మావోయిస్టులు, ఇటు పాలకవర్గాలు ఆలోచించాల్సిన అవసరం ఉంది. యుద్ధం ఫలితాలు చరిత్రలో రక్తపు చరిత్రగా లిఖించబడుతున్నప్పుడు మరో పరిష్కార మార్గాన్ని ఎంచుకోవడానికి సిద్ధపడటంలో వెనుకాడాల్సిన అవసరం లేదు. అందుకే యుద్ధం కంటే శాంతియుత చర్చలతో రాజకీయ పరిష్కారానికి మావోయిస్టులు, పాలకులు సిద్ధపడాలి. అందుకు ఇరువర్గాలు సంసిద్ధంగా ఉండాలి. దేశవ్యాప్తంగా మేధావులు, ప్రజాస్వామిక వాదులు, పౌరసమాజం చర్చలకు దారులు వేయాలి. మావోయిస్టులు, పాలకులు అందుకు ద్వారాలు తెరువాల్సిన అవసరం ఉంది. అలాంటప్పుడే ప్రజాస్వామ్యానికి మేలు.

# సర్వేంద్రియానాం నయనం ప్రధానం

పంచేంద్రియాల్లోకి నేత్రాలు ప్రధానమైనవి మనకు తెలుసు. చూపు మందగిస్తే బతుకు చీకటిమయం అవుతుంది. చూపు కలిగిన వారికి దృష్టి ప్రాధాన్యం పెద్దగా అర్థం కాదు. ప్రపంచవ్యాప్తంగా 2.2 బిలియన్ల ప్రజలు దృష్టి సమస్యలతో బాధపడుతున్నారు. వీరిలో 10 మిలియన్లకు పైగా భారతీయులు కూడా ఉండడం విచారకరం. రాజస్థాన్, ఎంపీ రాష్ట్రాల్లో అంధత్వ సమస్య ఎక్కువగా ఉన్నది. అంధత్వ నివారణకు తగు జాగ్రత్తలు పాటించడంతో పాటు నేత్ర సంబంధ వ్యాధుల పట్ల అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 01 - 07 ఏప్రిల్ వరకు దేశవ్యాప్తంగా "అంధత్వ నివారణ వారోత్సవాలు (ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ వీక్)" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. అంధత్వ నివారణ, అంధ పాఠశాలల నిర్వహణ, హక్కుల పరిరక్షణ, నేత్రదాన ఉద్యమాలు, అంధులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కల్పన లాంటి చర్యలు తీసుకోవడం నేటి ప్రభుత్వాల, పౌర సమాజ కనీస బాధ్యత అని తెలపడానికి ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. నేత్ర ఆరోగ్య ప్రాధాన్యతను గుర్తించిన పౌర సమాజం ప్రతి ఏట 08 అక్టోబర్ రోజున "ప్రపంచ దృష్టి దినం", మార్చి 07 నుంచి 13 వరకు "ప్రపంచ గ్లకోమా వారం", అక్టోబర్ నెలను "అంధత్వ అవగాహన మాసం"గా పాటించడం జరుగుతున్నది. అంధత్వం మూడు రకాలుగా కనిపిస్తుంది. వీటిలో ట్రకోమా, కాటరాక్ట్, విటమిన్–ఏ లోపం కారణాలతో అంధత్వ సమస్య ఉత్పన్నం అవుతున్నది. డబ్ల్యూహెచ్ఓ చేపట్టిన "రైట్ టు సైట్ (దృష్టి హక్కు)" నినాదంతో అంధత్వ నివారణ చర్యలు కొనసాగుతున్నాయి. విటమిన్–ఏ లోపం కారణంగా వచ్చే అంధత్వం నివారించదగినదని ప్రభుత్వాలు, ప్రజలు గుర్తించాలి. నేత్ర ఆరోగ్య పరిరక్షణ, నేత్ర రుగ్మతల చికిత్స, దృష్టి దోషం ఉన్న మేధావుల విజయగాథలు, నేత్ర ఈరోగ్య పరిరక్షణ పరిశోధనలు, స్వచ్ఛంద సంస్థల సహకారం లాంటి అంశాల్లో శ్రద్ధ వహించడం వల్ల సత్ఫలితాలు కనిపిస్తాయని తెలుసుకోవాలి. గ్లకోమా, కంటి శుక్లాలు, కండ్ల కలకలకు వైద్యం సకాలంలో అందితే అంధత్వం రాకుండా కాపాడుకోవచ్చు. కంప్యూటర్, ల్యాబ్‌టాప్, స్మార్ట్‌ఫోన్, ట్యాబ్ లాంటి ఎలక్ట్రానిక్ ఉపకరణాలను గంటల తరబడి వాడడంతో నేత్ర సమస్యలు ఉత్పన్నమవుతాయి. అంధత్వ సమస్యలు 80 శాతం వరకు నివారించదగినవే. వయస్సు 50 ఏండ్లు దాటిన వారికి నేత్ర సమస్యలు అధికంగా కనిపిస్తాయి. నేత్ర గాయాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవడం, కంటి గాయాలకు సత్వరమే చికిత్స తీసుకోవడం, తరుచుగా నేత్ర పరీక్షలు చేయించుకోవడం, విటమిన్ ఏ కలిగిన పోషకాహారం తీసుకోవడం, కాటరాక్ట్ చికిత్సలు చేయించుకోవడం, నేత్రాలను కళ్ల అద్దాలతో పరిరక్షించుకోవడం, నేత్ర శుభ్రతను పాటించడం, ముందస్తు లాంటి చర్యలు, పొగాకు వంటి దురలవాట్లకు దూరంగా ఉండడం లాంటి చర్యలు అంధత్వాలను నివారిస్తాయి. విధిగా మరణానంతరం నేత్ర దానం చేయడం తప్పనిసరి అని తెలుసుకోవాలి. మనం మరణించిన తర్వాత కూడా నేత్ర దానంతో మరో జన్మకు అర్థాన్ని, దృష్టిని ఇవ్వవచ్చు. సర్వేంద్రియానాం నయనం ప్రధానం. కంటి చూపు లేని జీవితం చీకటిమయం. చూపును పరిరక్షించుకోవడం మన చేతుల్లోనే ఉన్నది. తగు జాగ్రత్తలు పాటిస్తే జీవితం రంగుల హరివిల్లు అవుతుంది.

# శరీర ధర్మశాస్త్ర పితామహుడు

శరీరంలో రక్తప్రసరణ జరిగే పద్ధతి గురించి చాలా కాలం క్రితమే పరిశోధించి, భావి వైద్యులకు అపూర్వ విజ్ఞానాన్ని అందించిన గొప్ప శాస్త్రవేత్త విలియం హార్వే. మనిషి గుండెకు సంబంధించిన పూర్తి వివరాలను మిగతా జంతువుల గుండెలతో పోల్చి చూసి శాస్త్ర బద్ధంగా అందజేసిన ఘనత విల్లియం హార్వేకు దక్కుతుంది. శరీరం ద్వారా రక్త ప్రసరణను కనుగొన్న మొదటి పరిశోధకుడు. శరీరంలో రక్త ప్రసరణను సరిగ్గా వివరించి, విలియం హార్వే, ధమనులు మరియు సిరలు పూర్తి సర్క్యూట్ ను ఏర్పరుస్తాయని చూపించాడు. సర్క్యూట్ గుండె వద్ద మొదలై గుండెకు తిరిగి వెళుతుందని అపూర్వ పరిశోధనల ఫలితాలను రుజువు పరిచాడు. మానవ శరీరంపై ఆసక్తి పెంచుకున్న హార్వే అనేక జంతువుల శరీర అంతర్భాగాలను క్షుణ్ణంగా పరిశీలించి గుండెకు, రక్త ప్రసరణ వ్యవస్థ కు సంబంధించి లోతుగా అధ్యయనం చేసిన క్రమంలో గుండె పనితీరు, రక్త ప్రసరణ విధానాలను గమనించాడు. నాడి కొట్టుకోవడం అంటే గుండె కొట్టు కోవడమే అని రుజువు చేశాడు. మనిషి గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టు కుంటుందో, ఎంత రక్తాన్ని పంప్ చేస్తుందో చెప్పగలిగాడు. తన పరిశీలనలతో రెండు అమూల్యమైన గ్రంథాలను వెలువరించాడు. విలియం హార్వే (ఏప్రిల్ 1, 1578 – జూన్ 3, 1657) ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వైద్యశాస్త్రవేత్త. గుండె పనిచేసే తీరును, శరీరంలో రక్తప్రసరణ జరిగే పద్ధతిని చాలా క్రితమే వివరించి నేటి వైద్యులకు మార్గదర్శకు డయ్యాడు. నేడు హృదయం గురించి అందరికీ తెలుసు. రక్త ప్రసరణ వ్యవస్థ మొత్తం ఎలా నడుస్తుందో చెప్పగలుగు తున్నారు. అదే 16 వ శతాబ్దం వరకు గుండె గురించి దేవునికి తప్ప మానవ మాత్రులకు ఏమీ తెలియదు అని భావించేవారు. విలియం హార్వే ఇంగ్లండులోని ఫోక్‌స్టోన్‌లో 1578 ఏప్రిల్ 1న సంపన్నుడైన పట్టణ మేయరుకు పదిమంది సంతానంలో ఒకడిగా పుట్టాడు. పదిహేనవ యేట కేంబ్రిడ్జిలోని సైన్స్ కాలేజీలో చేరాడు. పట్టభద్రుడయ్యాడు. ఆపై వైద్య విద్య కోసం ఇటలీలోని పాడువా వైద్య విద్యాలయంలో చేరాడు. అక్కడ హరోనిమస్ ఫాబ్రీసియస్ అనే ప్రముఖ వైద్య శాస్త్రజ్ఞుని వద్ద శిష్యరికం చేశాడు. 1602 లో వైద్య శాస్త్రంలో పట్టా పుచ్చు కొనటమే కాకుండా ప్రత్యేకమైన యోగ్యతా పత్రాన్ని పొంద గలిగాడు. అక్కడి నుంచి లండన్ తిరిగి వచ్చాక ఇంగ్లండ్ రాజు మొదటి ఛార్లెస్ కొలువులో ఆస్థాన వైద్యుడిగా నియమితు డయ్యాడు. అంతటి హోదాలో ఉన్న సంపన్నులు ఎవరైనా విలాసంగా జీవితం గడిపేస్తారేమో కానీ, విలియం హార్వే మాత్రం కొత్త విషయాలు తెలుసు కోడానికి పరిశోధకుడిగా మారాడు. గుండెకు సంబంధించిన సందేహాలు మాత్రం ఆయనను వదలలేదు. గుండె నుండి బయలు దేరిన రక్తం రక్త నాళాలలో అటూ ఇటూ ప్రవహించి చివరికి హరించుకు పోతుందే తప్ప మళ్లీ గుండెను చేరదు అనే వాదంలో నిజం ఉన్నట్లు హార్వేకు తోచలేదు. పెద్ద పెద్ద సిరలలో కవాటాలు ఎందుకు ఉంటాయనే తపన కూడా ఆయనలో బయలు దేరింది. 1615 లో రాయల్ కాలేజ్ ఆఫ్ ఫిజీషియన్స్ లో ఆయన లెక్చరర్ గా నియమింప బడ్డాడు. చేపలు, కప్పలు, కోళ్ళ పిండాలను జాగ్రత్తగా పరిశీలిస్తూ వాటి రక్త ప్రసరణ గురించి ఎంతో క్షుణ్ణంగా అధ్యయనం చేయ సాగాడు. గుండె ముడుచు కోవటం వల్ల రక్తం ధమనుల ద్వారా రక్త నాళాలకు వెళుతుందని తెలుసు కున్నాడు. నాడి కొట్టుకోవడం అంటే గుండె కొట్టు కోవడమే అని రుజువు చేశాడు. గుండెలో నాలుగు గదులు ఉంటాయని, ధమనుల ద్వారా గుండె లోని రక్తం బయటికి పంప్ చేయ బడుతుందని, సిరల ద్వారా కవాటాలు రక్తాన్ని గుండె వైపుకి వెళ్ళనిస్తాయే కాని గుండె లోంచి రక్తాన్ని వెలుపలికి రానివ్వవని తెలుసు కున్నాడు. ఒక అర గంటలో శరీరంలో ఉన్న మొత్తం రక్తం గుండె నుండి వెలువడే రక్తమే ఎక్కువగా ఉంటుందని నాడీ వేగం, గుండె స్పందించే రేటు ఆధారంగా నిర్ధారించుకో గలిగాడు. చనిపోయిన ఖైదీల శరీరాలను అడుగడుగునా పరిశీలించడం ద్వారా గుండె ఒక పంపులాగా పనిచేస్తుందని, శరీరంలో సిరలు, ధమనుల ద్వారా రక్తం వలయా కారంలో ప్రవహిస్తుందని తెలుసు కున్నాడు. రక్తం ప్రవహించే మార్గంలో వాల్వులు ఎలా పనిచేస్తాయో కనిపెట్టాడు. మనిషి గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకుంటుందో, ఎంత రక్తాన్ని పంప్ చేస్తుందో చెప్ప గలిగాడు. తన పరిశీలనలతో రెండు అమూల్యమైన గ్రంథాలను వెలువరించాడు. 1628 లో, 50 సంవత్సరాల వయస్సులో, హార్వే తన పరిశోధనా ఫలితాలను ప్రచురించాడు – సాధారణంగా దీనిని డి మోటో కార్డిస్ – ది మోషన్ ఆఫ్ ది హార్ట్ అని పిలుస్తారు. ఆంగ్లంలో అనాటమికల్ స్టడీస్ ఆన్ ది మోషన్ ఆఫ్ ది హార్ట్ అండ్ బ్లడ్ ఇన్ యానిమల్స్ అంటారు. ఈ ప్రచురణ వైద్య శాస్త్ర చరిత్రలో అపూర్వమైనది. పరిశోధనల ద్వారా వచ్చిన ఫలితాలను మళ్ళీ పరిశోధనల ద్వారానే రూఢి పరచాలనే శాస్త్రవాది హార్వే. ఈ పుస్తకం ప్రచురించిన మూడు సంవత్సరాల తరువాత హార్వే మొదటి చార్లెస్ మహారాజుకు రాజ వైద్యునిగా నియమించ బడ్డాడు. కానీ రాజకీయ విపరిణామాల కారణంగా హార్వే లండన్ విడిచి పెట్టవలసి వచ్చింది. అప్పుడే కొంతమంది దుండగులు హార్వే ఇంటిలో లేని సమయం చూసి ఆయన నాలుగు దశాబ్దాలుగా సేకరించిన దాచుకున్న అమూల్యమైన విజ్ఞాన సంపద నంతా నాశనం చేశారు. అయినా హార్వే బాధ పడలేదు. నిరాశతో క్రుంగిపోలేదు. ప్రత్యుత్పత్తి, పిండాభివృద్ధి అంశాల మీద జీవితమంతా పరిశోధించాడు. 1651 లో "ఎక్సర్ సైజస్ ఆన్ ది జనరేషన్ ఆఫ్ ఆనిమల్స్" అనే పుస్తకాన్ని ప్రచురించాడు. ఈ పుస్తకం ప్రతులు అతి త్వరిత గతిలో అమ్ముడైపోయి కొత్త చరిత్రను సృష్టించాయి. హార్వే 1657 సంవత్సరం జూన్ 3 న మరణించాడు.

# డిజిటల్ ప్రపంచం ప్రతిక్షణం

## ఫూల్స్ అవుతూనే ఉన్నాం !

"తాజా సమాచారం ప్రకారం, అమెరికా అధ్యక్షుడు తాను ఇటీవల తీసుకున్న నిర్ణయాలన్నింటినీ వెనక్కి తీసుకున్నారనే వార్త ప్రపంచ మానవాళిని ఆనంద డోళికల్లో ముంచేస్తున్నది. అదే విధంగా ప్రపంచ ప్రజలు స్మార్ట్‌ఫోన్‌పై విరక్తి చెంది నేటి నుంచి వాడడం మానేశారనే వార్త కూడా సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తున్నది". ఈ వార్తలను మీరు నమ్మడం లేదు కదా ! మీరు నమ్మినట్లైతే మీరు పప్పులో కాలేయినట్లే, ఏప్రిల్ ఫూల్ అయినట్లే. నేటి డిజిటల్ మార్కెట్‌లో వినియోగదారుడు నిత్యం ఫూల్ అవుతూనే ఉన్నాడు. ఒకటి కొంటే వంద ఉచితం అంటూ ఊదరగొట్టడం, అందమైన అబద్ధాల ప్రకటనలతో మోసాలు చేయడం, మా రుద్రాక్షలు కొంటే మీకు అదృష్ట దేవత అంటువ్యాధి వలె సోకుతుందంటూ పలు విధాలుగా మనం వినియోగదారులుగా నిత్యం సత్యంగా ఫూల్ అవుతూనే ఉన్నాం. అనాదిగా ప్రపంచ దేశాలు 01 ఏప్రిల్ రోజున "ఏప్రిల్ ఫూల్స్ డే" లేదా "ఆల్ ఫూల్స్ డే" నిర్వహించుకోవడం చూస్తేనే ఉన్నాం. ఆత్మీయులను సరదాగా ఆట పట్టించడం, క్షణ కాలం పాటు అబద్ధాలతో సహచరులు లేదా బంధువులను ఆశ్చర్యచకితులను లేదా ఫూల్ చేయడం, లేని దానిని ఉన్నట్లు లేదా ఉన్న దానిని లేనట్లుగా భ్రమింపజేయడం, జోక్స్ వేసుకొని నవ్వుకోవడం,

చిలిపిగా ఒకరినొకరు మోసం చేసుకోవడం, అబద్ధపు వార్తలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం లాంటి పలు ప్రవర్తనలతో ఏప్రిల్ ఫూల్ అంటూ సంతోషంగా గడపడం "ఆల్ ఫూల్స్ డే"కు మాత్రమే సొంతం. చారిత్రక నేపథ్యాలను తవ్వి చూస్తే ఏప్రిల్ ఫూల్స్ డే జననం 1582కు చెందుతుంది.

ఫ్రాన్స్‌లో 01 ఏప్రిల్ రోజున ప్రారంభం అయ్యే జూలియన్ క్యాలెండర్ నుంచి 01 జనవరిన ప్రారంభమయ్యే గ్రిగోరియన్ క్యాలెండర్‌కు మారిన సందర్భంలో ప్రజల కొంత అసౌకర్యానికి లోనుకావడం, ఈ మార్పును అర్థం చేసుకోలేదని వారిని ఏప్రిల్ ఫూల్‌గా గేలి చేయడం ఆచారంగా మారి, కాల క్రమంలో అన్ని దేశాలకు విస్తరించడంతో ఏప్రిల్ ఫూల్ డే బహుళ ప్రచారంలోకి వచ్చింది.

మరో వివరణ ప్రకారం హిలారీ అనే పురాతన రోమ్ పండుగలో రుతువులు మారుతూ వాతావరణ మార్పులు అసంబద్ధంగా ఉండడంతో ఏప్రిల్ ఫూల్ అంటూ ఒకరినొకరు ఆట పట్టించుకోవడం జరిగేదని కూడా తెలుపబడింది. బైబిల్ ఆచారం ప్రకారం 'నోహ' అనే పాత్ర తొలి ఏప్రిల్ ఫూల్ అయ్యాడని తెలుపుతున్నది. వ్యాపార సామ్రాజ్యాలు, క్రీడలు, రెస్టారెంట్లు లాంటి అనేక స్థలాల్లో కూడా 01 ఏప్రిల్ రోజున ఆల్ ఫూల్స్ డేను సరదాగా ప్రదర్శించడం జరుగుతూ వస్తున్నది. హానికరం కాని, మరొకరి మనసు నొప్పించని జోక్స్, అవమానకరం కాని అవాస్తవ సమాచారాలు, ఆట పట్టించే సందర్భాలతో కొనసాగుతున్న ఆల్ ఫూల్స్ డే ప్రపంచ మానవాళిని సంతోష సాగరంలో ముంచేయడంతో పాటు మానసిక సాంత్వన చేకూర్చడం జరుగుతున్నది. నేటి ఏప్రిల్ ఫూల్ డే సరదాగా గడపాలని, మన వల్ల మరొకరి మనసు నొచ్చుకోకూడదని అర్థం చేసుకుంటూ ఆనందంగా ఆల్ ఫూల్స్ డేను జరుపుకుందాం.

దైనందిన వేగవంతమైన జీవన విధానం లోంచి కొంత సమయాన్ని కేటాయించి ఏప్రిల్ ఫూల్ అంటూ మానసిక ఒత్తిడిని తగ్గించుకుంటూ ఈ రోజైనా ఉల్లాసంగా గడుపుదాం.

# వైవిధ్య పాత్ర చిత్రణలు

## మధురాంతకంకే సొంతం



400కు పైగా కథలు, రెండు నవలలు, నవలికలు, నాటకాలు, గేయాలు, సాహితి వ్యాసాలు రచించిన మధురాంతకం రాజారం (అక్టోబర్ 5, 1930 – ఏప్రిల్ 1, 1999) తెలుగు సాహితీ ఉన్నతికి చేసిన కృషి అనన్య సామాన్యం. తెలుగు సాహిత్యపు మాధుర్యాన్ని ప్రపంచమంతా చాటిన గొప్ప కథకులు. . ఆయన ఎక్కువగా తమిళ రచనలను తెలుగులోకి అనువదించారు. ఆయన కథలు అనేకం తమిళ, కన్నడ, హిందీ, ఆంగ్ల భాష లలోకి అనుమతించ బడ్డాయి. చిన్ని ప్రపంచం – సిరివాడ నవల రష్యన్ భాషలోకి తర్జుమా చేయబడి ప్రచురితమైంది. 1993 లో మధురాంతకం రాజారాం కథలు పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది. మధురాంతకం రాజారాం చిత్తూరు జిల్లా మొగరాల గ్రామంలో 1930, అక్టోబర్ 5న ఆది లక్ష్మమ్మ, విజయరంగం పిళ్ళై దంపతులకు జన్మించారు. ఆయన ప్రాథమిక విద్య ఒక ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో జరిగింది. 1945 లో చిత్తూరులోని జిల్లా బోర్డు హైస్కూలు (ప్రస్తుతం పి. సి. ఆర్ కళాశాల) నుంచి ఎస్. ఎస్. ఎల్. సి పూర్తి చేశారు. చదువుకునే రోజుల నుంచి ఆయన సాహిత్యం పట్ల అభిరుచి కలిగి ఉండేవారు. రాజారాం వృత్తి రీత్యా ఉపాధ్యాయులు. ఆయన ప్రాథమిక విద్య ఒక ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో జరిగింది. 1945 లో చిత్తూరు లోని జిల్లా బోర్డు హైస్కూలు (ప్రస్తుతం పి. సి. ఆర్ కళాశాల) నుంచి ఎస్. ఎస్. ఎల్. సి పూర్తి చేశారు. ముందు గేయ రచయితగా తన రచనా ప్రస్థానం ప్రారంభించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్నారు. ఆయనకు ఆంధ్రపత్రిక, భారతి లాంటి పత్రికలతో పరిచయం ఏర్పడింది. అందులో రచనలు, పద్యాలు, గేయాలు చదివి ఆయన సాహితీ రంగం వైపు ఇంకా ఉత్తేజితులు కావడం జరిగింది. 1951లో ఆయన రాసిన పరమానంద శిష్యులు అనే కథా గేయం ఆంధ్రపత్రికలో ప్రచురితమైంది. ఆయన రాసిన మొట్టమొదటి కథ కుంపట్లో కుసుమం. 1968 లో ఆయనకు ఉత్తమ కథకుడిగా సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది. తెలుగులో మలితరం కథా రచనలో రాజారం దొక భిన్నమైన శైలి. వందలాది కథలలో అమోఘమైన వైవిధ్య భరిత పాత్ర చిత్రణలు ఆయనకే ప్రత్యేకం. పోలికలు ఏ మాత్రం లేని విభిన్న వ్యక్తిత్వాలు దర్శనం ఇస్తాయి. ఆయన పాత్రలు వాస్తవాలకు ప్రతిరూపాలు. పలు రకాల మనుషులు, భిన్న మనస్తత్వాలు, గ్రామీణ జీవితాలు, మధ్యతరగతి మానవులు, సగటు మనిషి సమస్యలు ఆయన కథా వస్తువులు. గ్రామీణ వాతవరణంలో పుట్టిపెరిగి, టీచరుగా పల్లెటూళ్ళు తిరుగుతూ, పలురకాల మనుషులను, భిన్న మనస్తత్వాలను లోతుగా, అత్యంత సమీపంగా చూసే అవకాశం ఆయనకు కలిగింది. ఆ అనుభవాలే కథల రూపంలో వ్యక్తీకరించ బడి, విడమరిచి చెప్ప బడి, గ్రామీణ జీవితానికి, మధ్య తరగతి మానవుల మానసిక ప్రవృత్తులకు, సగటు మనిషి సమస్యల భిన్నత్వాలకు నిలువుటద్దంగా నిలిచాయి. ఆయన రాసిన కథలన్నీ మనకు నిత్య జీవితంలో మన చుట్టూ జరిగినట్టే ఉంటాయి. ఆయన కథలు మాత్రమే కాక, నవలలు, నాటకాలు, గేయాలు, వ్యాసాలు కూడా ఎన్నో రాశారు. 1968 లో తాను వెలిగించిన దీపాలు కథా సంపుటికకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం. అనువాద రచనకు తంజావూర్ విశ్వ విద్యాలయం వారి అవార్డు, 1990 లో గుంటూరు అరసం వారిచే కొండేపూడి శ్రీనివాసరావు సాహితీ సత్కారం, 1991 లో గోపీచంద్ సాహితి సత్కారంబీ 1993 లో మధురాంతకం రాజారాం కథలు పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతిబీ 1994 లో శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌బీ 1996 లో అప్పాజోస్యుల విష్ణుభొట్ల ఫౌండేషన్ వారి ప్రతిభామూర్తి పురస్కారం లభించాయి. ఆయన 1999, ఏప్రిల్ 1వ తేదిన ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు



నారాయణఖే నియోజకవర్గం మార్చి31(ఉదయం ప్రతినిధి): పవిత్ర రంజాన్ సందర్భంగా ఈద్గా దగ్గర ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన గౌరవ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ గారు,గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి గారు నారాయణఖే నియోజకవర్గం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో ఈరోజు పవిత్ర రంజాన్ పండుగని పురస్కరించుకొని ఈద్గా దగ్గర ముస్లిం సోదరులతో కలిసి వారికి అలయ్ బాలయ్ చేసి ఈద్గా లో ప్రత్యేక ప్రార్ధనలు చేసి ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన లిగౌరవ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ గారు,గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి గారులి ముందుగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ సందర్భంగా ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో జీవించాలని మరియు ఈ రంజాన్ పండుగ ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగు నింపాలని వారన్నారు ఈ కార్యక్రమంలో వారితో పాటు నగేష్ శేట్కర్ మాజీ జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు, కర్నె శ్రీనివాస్ pcc సభ్యులు,ఆనంద్ స్వరూప్ శేట్కర్ మున్సిపల్ మాజీ చైర్మెన్,దారం శంకర్ సెట్ మున్సిపల్ వైస్ చైర్మన్, మరియు ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు,తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.

## ఈనెల 4వ తేదీన మెగా జాబ్ మేళా.

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల మార్చి 31 (ఉదయం ప్రతినిధి): పరకాల పట్టణ కేంద్ర సమీపంలోని లలిత కన్వెన్షన్ హాల్లో ఈ నెల 4వ తేదీన జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు అన్నారు. ఈ రోజు సంబంధిత అధికారులతో కలిసి లలిత కన్వెన్షన్ హాల్లో జాబ్ మేళా నిర్వహించే పరిసర ప్రాంతాలను పరిశీలించి స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే గారు పలు సూచనలు చేసి, జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగులు రెజ్యూమ్, విద్యార్హతా జిరాక్సులు, ఆధార్ కార్డు, పాన్ కార్డ్, పాస్పోర్ట్ సైజు ఫోటో తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టామని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.

# లక్షెట్టిపేటలో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్



లక్షెట్టిపేట, మార్చి 31 (ఉదయం ప్రతినిధి): పట్టణంలో ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ముస్లింలు స్థానిక ఈద్గాలో పెద్ద ఎత్తున ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణ, మండల ముస్లింలు భారీ సంఖ్యలో తరలి రావడంతో ఈద్గా ప్రాంతం కిటకిటలాడింది. ఉదయం 8.30 గంటలకల్లా ఈద్గా కు చేరుకుని ప్రార్థనలు చేశారు. మౌలానా ఇఫ్తేఖార్ ఖురాన్‌లోని అంశాలను బోధించి, ప్రార్థనలు చేయించారు. ప్రార్థనలు అనంతరం ఆలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం బస్టాండ్ వద్ద ముస్లిం మైనార్టీ తరపున కుల మతానికి అతీతంగా మిఠాయిలు, షీర్ కుర్మా పంచి పొరుగు వారి నుంచి శుభాకాంక్షలు పొందారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సయ్యద్ షాహిద్ అలీ, నవాబ్ ఖాన్, షేక్ చాంద్, అన్వర్ ఖాన్, అబ్బు భాయ్, జమీర్, ఇంతియాజ్ ఖాన్, గుత్తికొండ శ్రీధర్, చిన్నా రమేష్, మెట్టు రాజు, సూరారం చంద్రమౌళి, బాణాల రమేష్ తదితరు లు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి బంజారా సమాజాము రుణపడి ఉంటుంది

## – గుగులోతు రవీందర్ నాయక్




హనమకొండ, మార్చి 31(ఉదయం జిల్లా ప్రతినిధి) : గోర్ గోలి లంబాడి, బంజారా భాష రాజ్యాంగం లోని 8వ షెడ్యూల్లో చేర్చాలని ఇటీవల రాష్ట్ర శాసనసభలో చర్చించి ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసిన సీఎం రేవంత్ రెడ్డి బంజారుల పక్షపాతి అని వరంగల్ ఉమ్మడి జిల్లా ఆదివాసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుగులోతు రవీందర్ నాయక్ అన్నారు. హనమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్దఆదివారం సిఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ, టిపిసిసి ఆదివాసి చైర్మన్, తెలంగాణ ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ గోరు బోలి భాషను భారత రాజ్యాంగంలో ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చడం తెలంగాణ అసెంబ్లీలో చరిత్రాత్మక నిర్ణయం అని పేర్కొన్నారు. భాష హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ముందడుగు ప్రశంసనీయమని కొనియాడారు. రాష్ట్రంలో 40 లక్షలు, దేశంలో 15 కోట్ల మంది బంజారాలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో బంజారాల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. సీఎంకు బంజారా సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వినోద్ లోక్ నాయక్, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భానోతు సునీల్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూక్య తిరుపతి నాయక్, రాథోడ్ పందు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరుల శాంతియుత నిరసన

బోథ్, మార్చి31(ఉదయం ప్రతినిధి): ఇంద్రవెల్లి మండల కేంద్రంలో సోమవారం ముస్లిం సోదరులు కలిసి రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఈద్గా వద్ద వక్ఫ్ బోర్డుపై వ్యతిరేకంగా శాంతియుత నిరసన వ్యక్తం చేశారు. వక్ఫ్ ఆస్తులు రాష్ట్రానికి చెందవు అని, వక్ఫ్ ను రాజకీయ పరంగా పరిపాలించవద్దని డిమాండ్ చేశారు. రాష్ట్ర వక్ఫ్ ను కాపాడుకోవాలని కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట, మార్చి31(ఉదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన మొండివర్రె గ్రామపంచాయతీలో ముమ్మరంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని నాణ్యతలో రాజీ పడకుండా లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను పూర్తిచేయాలని ఆదేశించారు అనంతరం పవిత్ర రంజాన్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మొండివర్రె గ్రామ శాఖ అధ్యక్షులు సాకీర్ పాషా,ఇంట్లో నిర్వహించిన రంజాన్ వేడుకలలో పాల్గొన్నారు అదే గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు సాకీర్ పాషా, గ్రామశాఖ పాలకవర్గ సభ్యులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# అగ్నిప్రమాదానికి గురై 50 లక్షల ఆస్తి నష్టం

## బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఆర్యవైశ్య నేతలు




కల్వకుర్తి మార్చి 31 (ఉదయం ప్రతినిధి) పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీకి చెందిన మారం రాకేష్ సోదరుల వ్యాపార సముదాయం సోమవారం వేకువజామున 3 గంటల ప్రాంతంలో అగ్ని ప్రమాదానికి గురైంది ఈ దుర్ఘటనలో దాదాపు 50 లక్షల ఆస్తి నష్టం సంభవించింది. ఈ అగ్ని ప్రమాదంలో మారం రాకేష్ నిర్వహిస్తున్న ఎమ్మెస్ సొల్యూషన్ లో ఉన్న కంప్యూటర్ సామాగ్రి లాప్టాప్ ల తో పాటు అమ్మకానికి ఉంచిన కంప్యూటర్ సామాగ్రి మొత్తం పూర్తిగా దగ్ధమైంది వారి సోదరుడు రాఘవేందర్ నిర్వహించే గానుగ మిషన్లు దెబ్బతిన్నాయి వారి ఉపాధి గగనంగా మారింది. సమాచారం తెలుసుకున్న ఆర్యవైశ్య మహాసభ నాయకులు బాధ్యత కుటుంబాన్ని పరామర్శించారు ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ కల్వకుర్తికి విచ్చేసి జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ తో కలిసి మొదట ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి బాధిత కుటుంబం ఇబ్బందులను వివరించి వారికి అండగా నిలవాలని కోరారు. అనంతరం రాకేష్ రాఘవేందర్ లను పరామర్శించారు సంఘం సంఘం తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కల్మచర్ల రమేష్, నాగర్ కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జూలూరు రమేష్ బాబు, జిల్లా సంఘం కోశాధికారి శివ జగదీశ్వర్, అదనపు కార్యదర్శి శ్రీధర్ ఈ కార్యక్రమంలో మండల మహాసభ అధ్యక్షుడు గంధం ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్, డివిజన్ రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు బీచ నీ బాలకృష్ణ జిల్లా ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్య తోపాటు ఆర్యవైశ్య ప్రముఖులు ఉన్నారు

# రంజాన్ సంబరాలు జరుపుకున్న ముస్లిం సోదరులు



కొండపాక మార్చి31(ఉదయం ప్రతినిధి): కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో సోమవారం రోజు ఆనందోత్సవాల మధ్య రంజాన్ పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముస్లిం సోదరులు. రంజాన్ పండగని పురస్కరించుకొని 41 రోజులు అత్యంత భక్తిశ్రద్ధలతో నమాజ్ చేస్తూ, ఉపవాసాలు ఆచరించి రంజాన్ చివరి రోజు అయిన ఆదివారం ఉదయం నూతన వస్త్రాలు ధరించి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసారు. ఈ సందర్భంగా దుద్దెడ గ్రామ ముస్లిం మైనారిటీ సంఘం అధ్యక్షులు పాషా మాట్లాడుతూ ప్రతివ్యక్తి దయా గుణం, దానగుణం కలిగి ఉండాలని, తమకు ఉన్నదాంట్లో ఎంతో కొంత భాగం ఇతరులకు దానం చేయడమే గొప్ప లక్ష్యంగా భగవంతుడు పేర్కొన్నారని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూపిన మార్గాన్ని అనుసరించి ప్రతి ప్రాణిని గౌరవిస్తూ ప్రేమతో గడపాలని తెలిపారు. ప్రతీ ఒక్కరూ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ఈద్గాలో ఉన్న ఖబరస్తాన్లోని తమ పూర్వీకుల సమాధుల వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నూరుద్దీన్, క్యాషియర్ నవీద్, మాజీ అధ్యక్షులు మొయినుద్దీన్, రఫీయోద్దీన్, ఉపాధ్యక్షులు మాజిద్ పాషా, సలహాదారులు సల్మాన్, కరీం, నబీ సాబ్, యూసఫ్, పాషా, దస్తగిరి, శాబొద్దిన్, ఖాజా, , జబ్బార్, హాఫిజ్, జావిద్, షాదుల్, అజ్గార్ , హైమద్, జహంగీర్ అక్రమ్, అస్లం కుల బంధువులు పాల్గొన్నారు.



# నల్ల బ్యాడ్జీలతో ముస్లిం సోదరులు ప్రార్థనలు..

## కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు లో ప్రవేశపెట్టనున్న వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా నిరసన..



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( ఉదయం ప్రతినిధి )డోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా మైనార్టీ నాయకులు మహమ్మద్ జానీమియా, మోల్ సాబ్ , ముస్లిం మత పెద్దల, అధ్వర్యంలో ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించారు.. ఖబరస్తాన్ లో పూర్వీకుల సమాధుల వద్ద పూలు చల్లి దువ నిర్వహించారు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు లో ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు, బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ, నరేంద్ర మోడీ సర్కార్ కావాలని నల్ల చట్టాలను తీసుకొచ్చి వక్ఫ్ బోర్డు బిల్లు ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారన్నారు.. భారతదేశంలో హిందూ ముస్లింలు సోదరభావంతో కలిసివెలిసి ఉంటున్నారని తెలిపారు..మతాల మధ్య నరేంద్ర మోడీ సర్కార్ చిచ్చు పెట్టాలని చూస్తుందని విమర్శించారు..వక్ఫ్ బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని అవలంబిస్తున్న నరేంద్ర మోడీ నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు కోరారు..



నారాయణఖే నియోజకవర్గం మార్చి31(ఉదయం ప్రతినిధి): నారాయణఖేడ్ మండలం పరిధిలోని హనుమంతరావుపేట్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ఉగాది జాతర సందర్భంగా ఈరోజు శాసనసభ్యులు గారి సోదరుడు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి గారు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగింది. వేంకటేశ్వర దేవస్థాన చైర్మన్ అంతయ్య, మచ్కూరి సంగయ్య, సాయగౌడ్,అందోల్ నాగభూషణం, చందుబట్ల శ్రీకాంత్,కొండ చంద్రశేఖర్, విజయకుమార్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

# నిజాంపేట్ లో ఘనంగా రంజాన్ వేడుకలు...



కుత్బుల్లాపూర్, మార్చి 31,(ఉదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. నిజాంపేట్ ఈద్గా వేడుకలలో చైర్మన్ సయ్యద్ సలీమ్, అధ్యక్షులు ఖాన్, ఉపాధ్యక్షులు ఎండీ అంజద్ ఆహ్వానం మేరకు రంజాన్ ప్రత్యక పార్థనలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి...

## : కాంగ్రెస్ ఇంచార్జి హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, మార్చి 31,(ఉదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ జర్నలిస్ట్ కాలనీ మారుతీ ఎలైట్ వాసులకు మౌళిక సదుపాయలు సరిగా లేక తీవ్ర ఇబ్బంది గురవుతున్నారని గత వారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, దృష్టికి కాలనీ వాసులు తీసుకురాగ కాలనీకి వెళ్ళి పరిశీలించి వారి సమ్యసలపై సానుకూలంగా స్పందించి కమీషనర్ తో మాట్లాడి సమస్యని త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ టేకుల ప్రవీణ్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ షమీర్



(గద్వాల మార్చి 31 ఉదయం ప్రతినిధి) ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) వేడుకలను సోమవారం ధరూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయమే కొత్త బట్టలు ధరించి ఈద్గాల వద్దకు చేరుకున్న ముస్లిం సోదరులు సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉప్పేరు గ్రామంలో ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధరూర్ మండలం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సమీర్ ముజాహిద్దీన్ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ముస్లిం సోదరుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో నెలరోజుల పాటు ముస్లింలు ఉపవాస దీక్షను చేయడం ప్రత్యేకతను చాటుతుందన్నారు.

## లోక కళ్యాణార్థం శబరిమాత భక్తుల పాదయాత్ర

ఆదిలాబాద్, మార్చి31(ఉదయం ప్రతినిధి): శ్రీరామనవమి పురస్కరించుకొని బాలయ్య మహారాజ్, దేవన్న మహారాజ్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ నుండి శబరిమాత భక్తులు పాదయాత్ర చేపట్టారు. కాలినడకన కామారెడ్డి జిల్లాలోని తాడ్వాయి గ్రామంలో వెలసిన శబరిమాత ఆలయాన్ని దర్శించుకొని అమ్మవారి ఆశిస్సులు పొందుతారు. సోమవారం పాదయాత్ర ప్రారంభోత్సవంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా

**- కాంగ్రెస్ నేత మల్లం అనిల్**



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ నేత సామాజిక కృషివలుడు మల్లం అనిల్ రంజాన్ పర్వదినం పురస్కరించుకొని పేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొన్ని ఏండ్లుగా పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని పేద ముస్లిం కుటుంబాలు సంతోషంగా జరుపుకోవాలని సంబంధిత నిత్యవసర సరుకులు అందజేసినట్లు పేర్కొన్నారు. ముస్లిం సోదరీమణులు ఆ దేవుని ఆశీస్సులు ఉండాలని దీవించారు. సామాజిక కార్యకర్త ఎన్టీఆర్ అభిమాని రామకృష్ణ(ఆర్కే) తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం.



పరకాల మార్చి 31(వుదయం ప్రతినిధి) పరకాల లోని ఎం ఎన్ రావు ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఉగాది పర్వదినాన 2004-2005 పదవ తరగతి విద్యార్థుల పూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఉగాది పచ్చడిని అందరూ ఆస్వాదించారు. విద్యార్థులు ఒకే చోట కలుసుకొని వారి వారి పూర్వ అనుభవాలను పంచుకున్నారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్నారు. ఆనాడు ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను మెమెంటో,
శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాంబమూర్తి, జగన్నాథం, సాంబయ్య, మల్లేశం, నర్సయ్య, మధు, నర్సయ్య, రవీందర్, జియావుల్, సరిత, రుక్మిణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి



కొండపాక మార్చి31(వుదయం ప్రతినిధి): మండల పరిధిలోని దుద్దెడ గ్రామానికి చెందిన రోడ్డ మల్లేశం వయస్సు 31 సంవత్సరాలు వృత్తి డ్రైవర్, ఆదివారం ఉదయం తన గూడ్స్ వాహనం యొక్క టైర్ పంచర్ వేయించుకు వస్తానని చెప్పి ఆదివారం ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లి రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో భార్య అనూష, తండ్రి శంభయ్య, తల్లి ఎల్లవ్వ ఎక్కడ వెతికినా కూడా ఆచూకీ లభించలేదన్నారు. రాత్రి 10 గంటల సమయంలో మృతుని చిన్నాన్న లక్ష్మణ్ తన వ్యవసాయ పొలం వద్ద మోదుగ చెట్టుకు తాడుతో ఉరి వేసుకోని ఉన్న మల్లేశమును గమనించి కుంభీకులకు తెలియజేసాడు. ఆత్మహత్య చేసుకున్న మల్లేశం తాగుడుకు బానిసై అప్పుల పాలయ్యాడని దీనితో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుని ఉంటాడని భావిస్తున్నారు. మృతుడుకి భార్య అనూష కూతురు తన్విశ్రీ, కొడుకు రియాన్ష్ ఉన్నారు. భార్య అనూష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు త్రి టౌన్ పోలీసులు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం ముస్లీంలకు వ్యతిరేకంగా విధనాలు

**నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపిన ముస్లీంలు**



చంద్రుగొండ, మార్చి31: (వుదయం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వం ముస్లీం మైనార్టీలకు వ్యతిరేకంగా వక్ఫ్బుర్డు మార్పిడి బిల్లును తెచ్చేందుకు ప్రయత్నిస్తుందని మండల ముస్లీం మైనార్టీలు ఆరోపించారు. సోమవారం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిప్పనపల్లి, చంద్రుగొండ, మహ్మద్నగర్ గ్రామాల్లోని ఈద్గాల వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముస్లీం మైనార్టీ నాయకులు మాట్లాడుతూ.....కేంద్రం ముస్లీం మైనార్టీల వక్ఫ్బుర్డు ఆస్తులను స్వాధీనపర్చుకోవడానికి అడ్డదారిలో కేంద్రం బిల్లుతేవాలని చూస్తుందని, దీనికి ప్రతి రాజకీయపార్టీ సంఘటితంగా వ్యతిరేకించాలన్నారు. కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం మతాల పేరిట ప్రజల్ని విభజిస్తోందన్నారు. ప్రజల మధ్య చిచ్చుపెడుతన్న బిజేపిని ప్రతి రాజకీయపార్టీ ప్రతిఘటించాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ముస్లీం మైనార్టీ నాయకులు, మసీద్కమిటీల బాధ్యులు,..

# ఘనంగా ఈద్గా వద్ద రంజాన్ ఈదుల్ ఫితర్ వేడుకలు







అందోల్ మార్చి31(వుదయం ప్రతినిధి): మెదక్ జిల్లా అల్లాదుర్గం కేంద్రంలోని చిల్వర్ , మాదాపూర్ ముప్పారం , బైరన్ దిబ్బ , చేవెళ్ల , అల్లాదుర్గం,రేగోడ్,గడి పెద్దాపూర్, ముస్లాపూర్ , సంగారెడ్డి జిల్లా వట్ పల్లి నాగులపల్లి కేరూర్,బిజిలిపూర్,రాయికోడ్ , బుదేరా, మునిపల్లి, అందోల్, జోగిపేట్ పుల్కల్ , సింగూర్ తదితర గ్రామాల్లోని ఈద్గా వద్ద మైనారిటీలు సోదరులు రంజాన్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో అల్లాదుర్గంలో స్థానిక ఎస్సై ప్రవీణ్ రెడ్డి బందోబస్తు నిర్వహించారు. అనంతరం ఎస్సై ప్రవీణ్ రెడ్డి ముస్లిం మతం పెద్దలకు, సోదరులకు రంజాన్ (ఈద్ ముబారక్) శుభాకాంక్షలు తెలియజేశారు. ఈద్గా వద్ద ముస్లిం మత పెద్దలు ఇమామ్ సాబ్ (గురువు) అలీమ్, అబ్దుల్ కలీం, షేక్ మదర్ , సయ్యద్, అర్షద్ అయూబ్ ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్ జహంగీర్, షేక్ మోసిన్,మూసా కరిముల్లా, కాజిమ్, షేక్ రజాక్ , రషీద్, రంజాన్ పవిత్రత త్యాగం, శాంతి, సమానత్వానికి ప్రతీక అని అన్నారు. మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయన్నారు. అన్ని మతాల ప్రజలలు స్నేహభావంతో కలిసి ఉండాలని కోరారు.

# ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు....





అన్నపురెడ్డిపల్లి, మర్చి 31:(వుదయం ప్రతినిధి) పవిత్ర రంజాన్ పర్వదినాన్ని అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరి కొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ..... ప్రేమ, సోదర భావం,శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ,ముస్లిం సోదరులు కలిసి ఈద్గాల వద్ద రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. గడిచిన 30 రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. ఆ అల్లా చల్లని దీవెనలతో ఈ ఏడాది చక్కగా వర్షాలు కురిసి,పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఇతర వద్ద పోలీసులు ముస్లింల మత ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులు వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరమైన,ఆధ్యాత్మిక వాతావరణంలో రంజాన్ వేడుకలను జరుపుకున్నారు..

# గ్రూప్-1 అధికారిగా ఎంపికైన తోట సోని.!

**- మల్టీ జోన్ లో 93,రాష్ట్ర స్థాయిలో 203వ ర్యాంకు సాధించిన తోట సోని**

**- సోనికి పలువురి అభినందన తెలిపిన రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి రాజమౌళి**



హనుమకొండ, మార్చి 31(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ టైగర్స్ స్ట్రీట్ కు చెందిన తోట దామోదర్ - జ్యోతి ల కుమార్తె తోట సోని గ్రూప్-1 అధికారిగా ఎంపికైంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ప్రకటించిన గ్రూప్-1 జనరల్ ర్యాంకుల జాబితాలో తోట సోనికి రాష్ట్ర స్థాయిలో 203వ ర్యాంకు, మల్టీ జోన్ స్థాయిలో 93వ ర్యాంకు సాధించింది. తల్లిదండ్రుల ప్రోద్భలంతో ఇంటర్మీడియట్ నుండే సివిల్ సర్వీసెస్ వైపు అడుగులు వేసిన సోని ఇంటర్ తరువాత ఇంటిగ్రేటెడ్ డిగ్రీని ఉస్మానియా పరిధిలో గల టిఐసిఎస్ఈ లో పూర్తి చేసి, ఆ తరువాత ప్రతిష్టాత్మకమైన డిల్లీలోని జె ఎన్ యూ లో ఇంటర్నేషనల్ రిలేషన్స్ లో పిజి పూర్తి చేసింది. అప్పటినుండి సివిల్స్ ప్రిపరేషన్ లో ఉంటూ తెలంగాణాలో టీజీపీఎస్సీ గ్రూప్స్ కు కూడా ప్రిపేర్ అయ్యింది. ఈ క్రమంలో గ్రూప్-4లో ఉద్యోగం సాధించి ప్రస్తుతం శాయంపేట ఎంజేపి లో జూనియర్ అసిస్టెంట్ గా విధులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇటీవల ప్రకటించిన గ్రూప్-2 లో కూడా జోనల్ స్థాయిలో 3వ ర్యాంకు, గ్రూప్-3లో ఉద్యోగ అర్హత సాధించింది. టైలర్స్ స్ట్రీట్ లో చిన్న బియ్యం వ్యాపారం షాపు నిర్వహిస్తున్న తోట దామోదర్, జ్యోతి ల కూతురుగా మద్య తరగతి కుటుంబం నుండి వచ్చినప్పటికీ తోట సోని గ్రూప్-1 అధికారిగా ఎంపికై జిల్లాలో ఉత్తమ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 203వ ర్యాంకు సాధించిన తోట సోనిని పలువురు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి రాజమౌళిలు అభినందనలు తెలిపారు. తోట జ్యోతి జిల్లా రాష్ట్రస్థాయి గ్రూపులో ర్యాంకులు సాధించినందుకు వారు శుభాకాంక్షలు తెలిపారు.

# వేగంగా కొనసాగుతున్న కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ పనులు,

**ఎస్ ఎల్ బి సి, టన్నెల్ ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి,**



నాగర్ కర్నూల్ మార్చి 31(వుదయం ప్రతినిధి)సోమవారం ఎస్ ఎల్ బి సి, టన్నెల్ లో కొనసాగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి, ఎస్ఎల్బీసీ సొరంగంలో జరిగిన ప్రమాద ప్రదేశంలో నిరంతరాయంగా సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు,కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణను వేగవంతం చేసి, సహాయక చర్యలను మరింత సమర్థవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సమీక్ష సమావేశంలో ఉన్నత అధికారులతో ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి, మాట్లాడుతూ %"% రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నదని ,ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా,సింగరేణి మైన్స్ రెస్క్యూ, దక్షిణ మధ్య రైల్వే బృందాలు ప్రతికూల పరిస్థితుల్లోను 24 గంటల పాటు శ్రమిస్తున్నరని వివరించారు. సహాయక బృందాలు, మరియు నిపుణులు సమన్వయంతో పనిచేస్తూ, మైనింగ్ ప్రమాదాల్లో నిష్ణాతులైన వారి సేవలను వినియోగించుకుంటూ, వారి సలహాలు సూచనలు తీసుకుంటూ సహాయక చర్యలు చేపడుతున్నట్లు ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి, తెలియజేశారు. ప్రస్తుతం టన్నెల్ లో కన్వేయర్ బెల్ట్ ను 13630 మీటర్ల నుండి 13730 వరకు(వంద మీటర్లు) పునరుద్ధరిస్తున్నట్లు తద్వారా టన్నెల్ లోపల ఎస్కవేటర్ల సహాయంతో సొరంగం లోపల ఉన్న మట్టిని బయటికి తరలించడానికి పనులను కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు. సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్య లో దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది టన్నెల్లోపల సహాయక చర్యలకు అడ్డంకిగా ఉన్న స్టీల్ను కత్తిరించి లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు వివరించారు. సొరంగంలోని ఊట నీటిని ప్రతిరోజు అత్యధిక సామర్థ్యం గల పంపుల ద్వారా బయటికి పంపించేస్తున్నట్లు తెలిపారు. సహాయక బృందాలు ప్రతినిత్యం తమకు కేటాయించిన పనిని దిగ్విజయంగా పూర్తి చేస్తూ సహాయక పనులను వేగవంతం చేస్తున్నారని కొనియాడారు. సహాయక సిబ్బంది పండుగలను సైతం లెక్కచేయకుండా సహాయక చర్యల్లో పాల్గొనడం అభినందనీయమని, వారి యొక్క స్ఫూర్తిని ప్రశంసించారు. మట్టి తవ్వకాలు కనుగుణంగా వెంటిలేషన్ పునరుద్ధరణ జరుగుతుందని, సహాయక సిబ్బందికి ఎటువంటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి, వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ దేవ సహాయం, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి సుదర్శన్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి నేతి చంద్ర, సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారి, జె పి కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి కి ఘన సన్మానం





బెల్లంపల్లి, మార్చి31 (వుదయం ప్రతినిధి) బెల్లంపల్లి బార్ అసోసియేషన్ నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా సీనియర్ న్యాయవాది అంకేం శివకుమార్, కార్యదర్శి చేను రవి కుమార్లను సోమవారం పలువురు పూల బుకే శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉచితంగా న్యాయ సేవలు అందజేస్తామని పేర్కొన్నారు. ఐబీ తాండూరు ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ సాలిగామ మల్లన్న, ఉపాధ్యాక్షుడు ఈర్ల శ్రీనివాస్, బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారుకురి సదానందం, టిడిపి పార్టీ తాండూరు మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరీ ఆవుల చంద్రశేఖర్ తదితరులు ఘనంగా సన్మానించిన వారిలో ఉన్నారు.

## సేవా దృక్పథంతో గందె సత్యానందం ఉదయలక్ష్మి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం....



పరకాల మార్చి 31 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలోని శ్రీ గందె సీతారాములు కంపెనీ యజమాని గందె సత్యానందం ఉదయలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది పర్వదినమున సేవా దృక్పథంతో వేసవికాలంలో మండుటెండలో బాటసారిలకు వివిధ గ్రామాల నుంచి పరకాల్లో పలు రకాల పనులకు విచ్చేస్తున్న రైతు సోదరులకు ప్రజలకు దాహార్తిని తీర్చుటలో తన వంతు సహాయం చేసే సదుద్దేశంతో ఉచిత చలివేంద్రమును ప్రారంభించడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ చలివేంద్రమును నిర్వహిస్తూ బాటసారిలకు చల్లని నీటిని అందిస్తున్నామని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పరకాల పరిసర గ్రామ ప్రజలకు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందచాహలతో సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు శిరీష దంపతులు పాల్గొని మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులతో ప్రజల ప్రేమానురాగాలతో ఇలాంటి ప్రజా సేవా కార్యక్రమాలు మా కుటుంబం నుండి మరెన్నో నిర్వహిస్తామని తెలిపారు.

## ఖమ్మంపాడు లో ఈద్గా కోసం స్వర్గీయ మువ్వా పున్నయ్య వారసులు స్థలం దానం.



మధిర మార్చి 31 (వుదయం ప్రతినిధి) స్వర్గీయ మువ్వా జానకిరామయ్య, మువ్వా రమణయ్య, మువ్వా శేషగిరి రావు వారసులు 10 సెంట్లు స్థలాన్ని ఈద్గా కోసం ముస్లింలకి ఇవ్వడం జరిగింది. సోమవారం నాడు ఈ స్థలాన్ని మువ్వ జగన్నాథ రావు (జగ్గయ్య) ప్రారంభించారు. ముస్లింల స్మశాన వాటిక ఖబర్ స్థాను కు దారి ఇబ్బందిగా ఉండటంతో ఖమ్మంపాడు ముస్లింలు కోరిక మేరకు వారి వారసులు 10 అడుగుల దారి కోసం స్థలం కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మంపాడు ముస్లింలు వారి కుటుంబాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంపాడు కు చెందిన పలు ముస్లిం కుటుంబాలు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, మార్చి31(వుదయం ప్రతినిధి): పవిత్ర రంజాన్ పండగను పురస్కరించుకొని వేములవాడ పట్టంలోని ఈద్గా వద్ద ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రంజాన్ వేడుకలలో పాల్గొన్నారు. మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలతో ప్రార్థనలు చేశారని రంజన్ పండగ దానం, సేవా స్ఫూర్తి వంటి అత్యున్నత విలువలకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్

కరీంనగర్, మార్చి31(వుదయం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న వీధి విక్రయ మార్కెట్ జోన్(కూరగాయల మార్కెట్ స్టాల్స్) పనులకు, 56 లక్షల 50 వేల రూపాయలతో పట్టణంలోని 11, 12 వార్డుల్లో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు నిర్మాణానికి వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో కలసి శంకుస్థాపన చేశారు.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



మరికల్ మండల కేంద్రంలోని సోమవారం ఘనంగా ముస్లింలు రంజాన్ పండుగ వేడుకలు జరుపుకున్నారు వివిధ గ్రామాల నుండి ముస్లింలు ఈగ వద్ద ముస్లిం సోదరులు ప్రార్థన జరుపుకున్నారు కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి గొల్ల కృష్ణయ్య ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు ముస్లిం సోదరులు నెల రోజులుగా ఉపవాసం నుండి రంజాన్ పండుగను కులమత బేధాలుగా లేకుండా ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇలియాస్ మౌలానా డాక్టర్ ఇస్మాయిల్ ఖాజా హుస్సేన్ మహమ్మద్ తో పాటు అధిక సంఖ్యలో పాల్గొన్నారు టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు వీరన్న హరీష్ గోవర్ధన్ రామకృష్ణారెడ్డి సత్యన్నా రామకృష్ణ పెంటమేని రఘు జింగిడి రవి తోపాటు మాజీ సర్పంచ్ గోవర్ధన్ ఎల్ తిరుపతయ్య చంద్రశేఖర్ తో పాటు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అంబలి కేంద్రం ప్రారంభం



మరికల్ మండల కేంద్ర పరిధిలోని తీలేరు బస్టాండ్ దగ్గర అంబలి కేంద్రం సోమవారం ప్రారంభించినారు ఈ కార్యక్రమం నారాయణపేట జిల్లా డిసిసి అధ్యక్షులు అయిన ప్రశాంత్ కుమార్ రెడ్డి ప్రారంభించారు 44 సంవత్సరాల నుండి మా తాత అయిన కీర్తి శేషులైన మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి కీర్తిశేషులైన మాజీ సర్పంచ్ వజ్రమ్మ మరియు కీర్తిశేషులైన మాజీ ఎమ్మెల్యే మాజీ డిసిజిబి చైర్మన్ కె వీరారెడ్డి జ్ఞాపకార్థాలతో ప్రతి సంవత్సరం బస్టాండ్ దగ్గర వాళ్ల కుటుంబ సభ్యులు అంబలి కేంద్రాన్ని ప్రజల కోసం వేసవి కాలంలో ప్రారంభిస్తారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేవతమ్మ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రదీప్ కుమార్ గౌడ్ నవీన్ పేట జిల్లా ఓబీసీ అధ్యక్షులు వెల్ల కృష్ణయ్య యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అంజిరెడ్డి మా రెడ్డి వెంకట్ రెడ్డి హరీష్ కొండన్న ఆంజనేయులు రామచంద్రయ్య రాములు రవి సలీం కురుమన్న తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే సంజయ్



కోరుట్ల మార్చి 31 (వుదయం ప్రతినిధి): కోరుట్ల పట్టణ అల్లమయ్య గుట్ట ప్రాంతంలో గల ఈద్గా మజీద్ లో రంజాన్ పర్వదినం సందర్భంగా మైనార్టీ సోదరులు ప్రార్థనల నిర్వహించారు ప్రార్థన అనంతరం మైనార్టీ సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్రపతి కోట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు చిటి వెంకట్రావు పలువురు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు కోఆప్షన్ సభ్యులు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జాకీర్ కి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన జువ్వాడి కృష్ణారావు కొమిరెడ్డి కరంచంద్



మెట్ పల్లి మార్చి 31 (వుదయం విలేఖరి): మెట్పల్లి పట్టణ 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జాకీర్ కి రంజాన్ పర్వదినం సందర్భంగా వారి నివాసానికి వెళ్లి జాకీర్ ఆయన కుటుంబ సభ్యులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు సుప్రీంకోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరంచంద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా హిందూ ముస్లిం భాయి భాయి అంటూ నిర్వహించుకునేదే రంజాన్ పండుగని కొనియాడారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ సుప్రీంకోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరంచంద్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు జట్టి లక్ష్మణ్ బుర్ర మహేందర్ ఇల్లెందుల రమేష్ అబ్దుల్ ఖయ్యూం అబీర్ షకీర్జాల రాజగోపాల్ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదార నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ పర్వదినాన ఓగులాపూర్ సైలని బాబా దర్గాలో ప్రత్యేక పూజలు.

## - పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.



పరకాల మార్చి 31 (వుదయం ప్రతిని): పరకాల నియోజకవర్గం దామర మండలం ఒగులాపూర్ సైలని బాబా దర్గా వద్ద రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ముస్లిం సోదర సోదరీమణులంతా రంజాన్ పండగ పర్వదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అన్నారు. రంజాన్ పండుగ మానవులకు మార్గదర్శకం అని, సత్యాన్ని తెలిపే ఉపదేశం అన్నారు.

ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు.

అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. రాష్ట్ర ప్రజలు మరియు పరకాల నియోజకవర్గ ప్రజలపై అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.

ముస్లిం మైనారిటీలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. మతసామరస్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు.

# శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణం...



కోరుట్ల మార్చి 30 (వుదయం ప్రతినిధి): కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం వినిపిస్తున్న అర్చకులు పాలెపు జయరాం ఇందులో భాగంగా ఉగాది పర్వదినం సందర్భంగా ధర్మపురి దేవస్థానం మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు-విజేత దంపతులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ ఎం విక్రమ్ ఆలయ ప్రధాన అర్చకులు బిర్నంది నర్సింహా చారి జూనియర్ అసిస్టెంట్ పెడిపెల్లి నర్సయ్య మాజీ కౌన్సిలర్ పుప్పాల ఉమాదేవి- ప్రభాకర్ మాజీ ధర్మకర్త ఎతిరాజం నర్సయ్య మాజీ కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న లింగారెడ్డి

## - వెంకట్రావుపేట్ ఈద్గా వద్ద మైనార్టీ లకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన లింగారెడ్డి



మెట్ పల్లి మార్చి 31 (వుదయం విలేఖరి): వెంకట్రావు పేట ఈద్గా వద్ద మైనార్టీ లకు సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి తో పాటు సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు గంగోనీ బాలయ్య మాజీ పట్టణ అధ్యక్షులు ఖమ్మం నాగరాజు సంపంగి సాయికుమార్ కత్తుల పవన్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు నాయకులు పాల్గొన్నారు

# రైస్ మిల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సంజయ్



కోరుట్ల మార్చి 31 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం జోగిని పల్లి గ్రామంలో సోమవారం శ్రీ లక్ష్మీ ప్రసన్నాంజనేయ నూతన రైస్ మిల్ ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా ఆయనను రైస్ మిల్ నిర్వాహకులు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ పలువురు మాజీ సర్పంచులు ఎంపిటిసిలు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మాజీ విద్యా కమిటీ చైర్మన్ కు నిత్యవసర సరుకుల పంపిణీ



కోదాడ రూరల్ సూర్యాపేట మార్చి31(వుదయం): కోదాడ మండల పరిధిలోని దోరకుంట గ్రామానికి చెందిన షేక్ యూసఫ్ మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఆర్థిక పరిస్థితి సరిగా లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న దాసరి వీరబాబు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో యూసఫ్ కుటుంబానికి ఆర్థిక చేయూత ఇవ్వాలని ఆలోచనతో రంజాన్ సందర్భంగా 50 కేజీల బియ్యాన్ని ఇచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు వీరబాబును అభినందించారు.

# రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న బి.ఎస్.పి పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ దంపతులు.



రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజల మీద ఉండాలని పొన్నం బిక్షపతి గౌడ్ తిరుమల దంపతులు కోరుకున్నారు.

మార్చి 31 భూపాలపల్లి (వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కుందనపల్లి గ్రామంలోని రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలలో పాల్గొన్న బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం భిక్షపతి గౌడ్ తిరుమల దంపతులు వారు రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి బో నాలా సందర్భంగా పాల్గొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కుందన పెల్లి గ్రామంలో ఉన్నటువంటి బహుజనుల ఇలవేల్పు రేణుక ఎల్లమ్మ తల్లి ప్రజలను పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని

# బి.ఎస్.పి పార్టీ జిల్లా ఇన్చార్జిగా వేల్పుగొండ మహేందర్ నియామకం.

## - రాబోయే ఎన్నికల్లో జిల్లాలో బీఎస్పీ జెండా ఎగురవేస్తాం.
## - వేల్పుగొండ మహేందర్.



మార్చి 31 భూపాలపల్లి (వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిఎస్పీ పార్టీ ఇన్చార్జిగా వేల్పుగొండ మహేందర్ నియామకం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బహుజన్ సమాజ్ పార్టీ నిర్మాణం కొరకు ఒక దఫలో జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి మరొక మారు అసెంబ్లీ అధ్యక్షునిగా పనిచేసిన అటువంటి అనుభవపూర్వకాన్ని గుర్తుంచుకొని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ మంద ప్రభాకర్ బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్చార్జిగా వేల్పుగొండ మహేందర్ ని నియమించడం జరిగింది వేల్పుగొండ మహేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నాకు అప్పచెప్పిన అటువంటి బాధ్యతలను తూచా తప్పకుండా పార్టీ క్రమశిక్షణ పరమైన అంశాలను ఎరిగి బహుజన వాదం కొరకు బహుజన రాజ్యాధికారం కొరకు బహుజన శ్రేయస్సు కొరకు రాష్ట్ర అధ్యక్షుని సూచన మేరకు తూచా తప్పకుండా పనిచేస్తానని మాట్లాడడం జరిగింది రాబోవు స్థానిక ఎలక్షన్లో జయశంకర్ జిల్లాలో అన్ని స్థానాల్లో అభ్యర్థులను నియమించి బహుజన సమాజ్ పార్టీ గెలుపు కొరకు పని చేస్తానని వెల్లడించడం జరిగింది. ఇందులో భాగంగా బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ కి మరియు రాష్ట్ర నాయకత్వానికి రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు జై భీమ్ మ్ జై భారత్ జై బీఎస్పీ

# కార్మికులకు న్యాయం చేయండి





మరికల్ మండల కేంద్రంలోని సోమవారం సిపిఐ జిల్లా నాయకులు పి వెంకటేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కార్మికులకు న్యాయం చేయండి అని మరియు కార్మిక చట్టాలు తుంగలో తొక్కుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులని బానిస బతుకులుగా చూస్తున్నారు తప్ప 20 సంవత్సరాల నుండి కార్మికులు రుణపడి ఉదయం నుంచి రాత్రి 7 గంటల వరకు పనిచేసే జీవనం కొనసాగిస్తున్నారు ఉగాది పండుగ నుండి వాళ్లకు వేతనాలు పెంచాలని వి ఎస్ ఐ కార్డులు పంపిణీ చేయాలని కార్మికులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని అకస్మాత్తుగా మరణిస్తే వారికి పది లక్షల రూపాయలు బీమా చెల్లించాలని అంగవైకల్యం చెందిన వారికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని ఆరు గ్యారెంటీలలో కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భాను ఉపాధ్యక్షులు బాలస్వామి కార్యదర్శి నీలి కథలప్ప బాల నరసింహులు మల్లేష్ కురుమయ్య రాజు నరసింహులు గొల్లంపల్లి అంజి రాములు తదితరులు పాల్గొన్నారు

# నక్సలైట్స్ పేర్లతో అమాయక ఆదివాసీలను క్రూరంగా బూటకపు ఎన్కౌంటర్

## - కాల్చి చంపి శునకానందం పొందుతున్న మోడీ,అమిత్ షా విజయ్ శర్మ
## - సీపీఐ (యం ఎల్) సీపీ రెడ్డిపార్టీ జాతీయ కార్యదర్శి మండి పడ్డ మల్లేపల్లి ప్రభాకర




హైదరాబాద్ మార్చి 31 (వుదయం ప్రతినిధి): చేత్తిస్ గడ్ రాష్ట్రం లోని సుకమా జిల్లా కెరెల్ పాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన బూటకపు ఎన్కౌంటర్ ను సీపీఐ ( యం ఎల్) పార్టీ సిపి రెడ్డి పార్టీ కేంద్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది దేశంలో ఉన్న పిడికెడు సంపన్నులు,టాటా,బిర్లా, అంబానీ, అదానీ, పోస్కో, వేదాంత,విదేశీ కార్పొరేట్ల కంపెనీల దోపిడీ దండకారణ్యంలో ఉన్న అపారమైన బాక్సైట్, నిది నిక్షేపాలు, రంగురాలు విలువైన ఖనిజ నిక్షేపాల కోసం ఇంత మంది ఆదివాసీల ప్రాణాలు తీసే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎవరిచ్చారని మండిపడ్డారు. ఆదివాసీ,అడవి, చట్టాలను తుంగలో తొక్కి దేశానికే మూల పురుషులైన అడివి పుత్రులను చంపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లు శునకానందం పొందుతున్నారు , ఆదివాసీ బిడ్డలను చంపగలరేమో కానీ మార్క్స్ లెనినిజం సిద్ధాంతలను చంపలేరన్నారు. ఆకాశం, భూమి,దోపిడి వ్యవస్త ఉన్నంత వరకు నక్సలైట్స్ పుడుతూనే ఉంటారు , దండకారణ్యని పూర్తి పోలీస్ కానిస్ట్రేషన్ క్యాంపు గా మార్చి, ఉన్న ఆదివాసీ బిడ్డలను పోలీస్ క్యాంపు లో నిర్బంధిస్తున్నారుఈ ఎన్కౌంటర్ లో పాల్గొన్న పోలీస్ లపై హత్య నేరం కింద కఠినంగా శిక్ష చాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ రాజ్య హింసలకు వ్యతిరేకంగా మిగతా విప్లవ సంస్థలు అభ్యుదయ సంఘాలు ఐక్య ఉద్యమాలకు కలసి పీడిత ప్రజల హక్కుల కోసం ప్రజా ప్రత్య మయం ఉద్యమాలను నిర్మించాలన్నారు

# అగ్ని ప్రమాదానికి గుర్రై 50 లక్షల ఆస్తి నష్టం

## - బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఆర్యవైశ్య నేతలు




కల్వకుర్తి మార్చి 31 (వు దయం ప్రతినిధి): పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీకి చెందిన మారం రాకేష్ సోదరుల వ్యాపార సముదాయం సోమవారం వేకువజామున 3 గంటల ప్రాంతంలో అగ్ని ప్రమాదానికి గుర్రైంది ఈ దుర్ఘటనలో దాదాపు 50 లక్షల ఆస్తి నష్టం సంభవించింది. ఈ అగ్ని ప్రమాదంలో మారం రాకేష్ నిర్వహిస్తున్న ఎమ్మెస్ సొల్యూషన్ లో ఉన్న కంప్యూటర్ సామాగ్రి లాప్టాప్ ల తో పాటు అమ్మకానికి ఉంచిన కంప్యూటర్ సామాగ్రి మొత్తం పూర్తిగా దగ్ధమైంది వారి సోదరుడు రాఘవేందర్ నిర్వహించే గానుగ మిషన్లు దెబ్బతిన్నాయి వారి ఉపాధి గగనంగా మారింది. సమాచారం తెలుసుకున్న ఆర్యవైశ్య మహాసభ నాయకులు బాధ్యత కుటుంబాన్ని పరామర్శించారు ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ కల్వకుర్తికి విచ్చేసి జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ తో కలిసి మొదట ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి బాధిత కుటుంబం ఇబ్బందులను వివరించి వారికి అండగా నిలవాలని కోరారు. అనంతరం రాకేష్ రాఘవేందర్లను పరామర్శించారు సంఘం సంఘం తరఫున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కల్మచర్ల రమేష్, నాగర్ కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జూలూరు రమేష్ బాబు, జిల్లా సంఘం కోశాధికారి శివ జగదీశ్వర్, అదనపు కార్యదర్శి శ్రీధర్ ఈ కార్యక్రమంలో మండల మహాసభ అధ్యక్షుడు గంధం ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్, డివిజన్ రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు బీచ నీ బాలకృష్ణ జిల్లా ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్య తోపాటు ఆర్యవైశ్య ప్రముఖులు ఉన్నారు

# జన్మదినం సందర్భంగా కొండగట్టు ఆంజనేయస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నరేష్ రెడ్డి



కోరుట్ల మార్చి 31 (వుదయం ప్రతినిధి): భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నెగూడెం మాజీ సర్పంచ్ టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి మరింత సేవ చేయడానికి కావలసిన శక్తియుక్తుని తనకు ఆంజనేయస్వామి ప్రసాదించాలని అలాగే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ అంశం తెరపైకి వచ్చిన తరుణంలో ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు మంత్రివర్గంలో అవకాశం రావాలని మనస్ఫూర్తిగా ఆంజనేయస్వామిని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో నరేష్ రెడ్డి తో పాటు మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మూదం వినోద్ కుమార్ మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జలంధర్ రెడ్డి మేడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రవి, భీమారం మండల కాంగ్రెస్ సీనియర్ నేతలు ని రేటి మల్లేశం బీమారం మండల అధికార ప్రతినిధి హరీష్ వినయ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదార నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ హిందూ ముస్లిం భాయ్ భాయ్ అన్నా కాంగ్రెస్ శ్రేణులు

- కొయ్యడ శ్రీనివాస్
- పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.



పరకాల మార్చి 31 (వుదయం ప్రతినిధి): నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు,ఖురాన్ పఠనం, ప్రార్థనలతో ముగిసింది.జకాత్ పేరుతో సాటి వారిని ఆదుకునే దయా గుణం ముస్లిం వర్గంలోని మానవత్వానికి ప్రతిరూపం. పేద కుటుంబాల సముద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అల్లా దయవల్ల విజయవంతం కావాలని కోరుకుంటూ..పరకాల పట్టణంలోని ఈద్గాలో ముస్లిం సోదరులు భక్తి భావంతో ప్రార్థనలు ముగించుకున్న అనంతరం వారిని కలిసి హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని ఆలింగానం చేసుకొని, ముస్లిం సోదరులందరికి పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యాడా శ్రీనివాస్,మాజీ మున్సిపాలిటీ చైర్మన్ సోదా అనిత-రామకృష్ణ,దేవాలయ చైర్మన్ కొలుగురి రాజేశ్వర్ రావు గార్లతో పాటుగా మాజీ కౌన్సిలర్లు, సమన్వయ కమిటీ సభ్యులు, పట్టణ కమిటీ సభ్యులు,ముస్లిం సోదరులు,నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరు కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె



మార్చి 31 ములకలపల్లి, (వు దయం ప్రతినిధి): ములకలపల్లి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాత జిన్నెలగూడెం, రాజుపేట గ్రామాలలో నాలుగు కోట్ల తొంబై లక్షలతో నిర్మించే రెండు చెక్ డ్యామ్ లు ములకలపల్లి మండల కేంద్రంలో వైయస్సార్ నగర్ లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 40 లక్షలతో నిర్మించే సీసీ రోడ్లు, రాజుపేటకాలనీలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 60 లక్షలతో నిర్మించే సీసీ రోడ్లకు శంఖుస్థాపన భూమి పూజలు చేసి పనులను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ కుమార్ , డి ఈ మోతిలాల్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ , సీనియర్ నాయకులు బత్తుల అంజి , కారం సుధీర్ కుమార్, ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామశాఖ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దోర్నాల కృష్ణ సేవలు అభినందనీయం : కోట జయరాజు



మధిర మార్చి 31 (వుదయం ప్రతినిధి): పదవి విరమణ పొందిన దోర్నాల కృష్ణకుజి జె సి వాకర్స్ రన్నర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం. గత 35 సంవత్సరాలు పోలీస్ డిపార్ట్మెంట్లో ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ పని చేసి పదవి విరమణ పొందిన దోర్నాల కృష్ణ సేవలు అభినందనీయమని వాకర్స్ అండ్ రన్నర్స్ క్లబ్ సభ్యులు కొనియాడారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ మధిర నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాకర్స్ అండ్ రన్నర్స్ క్లబ్ మధిర వారు కేక్ కటింగ్ చేసి దోర్నాల కృష్ణను పూలదండ శాలువాలతో ఘనంగా సత్కరించారు. హెడ్ కానిస్టేబుల్ గా వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసి సంబంధిత అధికారులు, ప్రజల ఆదరాభిమానాలను ప పొందారని, పదవి విరమణ అనంతరం నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు మెంబర్స్ కోట జయరాజ్, రమేష్, రవి, పోలే సుధాకర్, చిలుకూరు సుధాకర్, సుగుణ రావు, కేశవులు, మధు, ప్రశాంత్, ఆనంద్ బాబు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పర్వదినం సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ కి నూతన వస్త్రాలు వితరణ



మధిర మార్చి 31 (వుదయం ప్రతినిధి): మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో రంజాన్ పర్వదినం సందర్భంగా మధిర వాస్తవ్యులు సుకుర్ వారి సతీమణి మరియు పిల్లలు సోమవారం నాడు వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికీ నూతన వస్త్రాలు సేమియా పాయసం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి , పల్లపోతు ప్రసాదరావు, బజాజ్ సాంబిరెడ్డి, ఎలమద్ది రాము, లింగంపల్లి అప్పారావు, శ్రీనివాసచారి లింగంపల్లి శ్రావణ్ కుమార్ పాల్గొని ఉదయం సిమియా పాయసం చేయటం నూతన వస్త్రాలు సాయంత్రం వారికి బిర్యానీ తో భోజనం అందించడం చాలా మంచి కార్యక్రమం ఇటువంటి వారికి సేవ చేయటం ద్వారా వారికి మేలు జరుగుతుంది తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగ



చంద్రుగొండ, మార్చి31: (వుదయం ప్రతినిధి): మండల వ్యాప్తంగా రంజాన్ పండుగను ముస్లీం మైనార్టీలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం గ్రామ శివారుల్లోని ఈదాల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో ముస్లీంలు ప్రార్ధనలు నిర్వహించారు. ప్రధానంగా తిప్పనపల్లి, మహ్మద్నగర్, చంద్రుగొండ గ్రామాల్లోని ఈదాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. ప్రార్ధనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై శివరామక్రిష్ణ ఆద్వర్యంలో పటిష్టమైనా పోలీస్ బందోబస్తు నిర్వహించారు...

# రైస్ మిల్ ప్రారంభోత్సవంలో జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల మార్చి 31 (వుదయం ప్రతినిధి): కోరుట్ల మండలం జోగిని పెల్లి గ్రామంలో సోమవారం శ్రీ లక్ష్మీ ప్రసన్నాంజనేయ నూతన రైస్ మిల్ ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా రైస్ మిల్ నిర్వాహకులు జువ్వాడి కృష్ణారావుని శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నెగూడం మాజీ సర్పంచ్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ రెడ్డి నాయకులు సైదు గంగాధర్ ఇంద్రాల హరీష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మామస్ ఫుడ్ కోర్ట్ ను ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్...



కుత్బుల్లాపూర్, మార్చి 31,(వుదయం ప్రతినిధి): నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ మంజీరా వాటర్ ట్యాంక్ ఎదురుగా భాను ప్రకాష్, కేశవ్, రాజశేఖర్, హరి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "మామస్ ఫుడ్ కోర్ట్" ను మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ నాయకులు కుమార్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం మామాస్ ఫుడ్ కోర్ట్ యజమానులు ముఖ్య అతిధులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ యువత ఉద్యోగాన్వేషణ కాకుండా సొంత వ్యాపారాలు స్థాపించే విధంగా అభివృద్ధి చెందాలని అన్నారు.

# కుటుంబ సభ్యులతో కలిసి ఉగాది సంబరాలు జరుపుకున్న మంత్రి తుమ్మల



మార్చి 31 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో గండుగులపల్లి లో గ్రామంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఉగాది సంబరాలు జరుపుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని పంటలు బాగా పండి రైతులు ఆనందంగా ఉండాలని ఆయన అన్నారు అదేవిధంగా ఉగాది సందర్భంగా పేద ప్రజలకు రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం అందించడం గత ప్రభుత్వాలు చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తుందని ఇది చాలా సంతోషదగ్గ విషయమై ఆయన అన్నారు అదేవిధంగా రాష్ట్ర ప్రజలందరికీ విశ్వా వసు ఉగాది శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు

# మధిరలో రంజాన్ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

- ఆత్మ కమిటీ సభ్యునికి నివాళులర్పించిన డిప్యూటీ సీఎం
- నూతన వధూవరులను ఆశీర్వదించిన డిప్యూటీ సీఎం



మధిర,మార్చి31(వుదయం ప్రతినిధి): మధిర మున్సిపాలిటీ పరిధిలోని ముస్లిం కాలనీలో గల మైనార్టీ సెల్ నాయకుడు షేక్ గౌసోద్దీన్ నివాసంలో జరిగిన రంజాన్ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరీ సోదరీమణులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. గౌసోద్దీన్ కుటుంబ సభ్యులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు ఘనంగా స్వాగతం పలికి వారి సాంప్రదాయ దుస్తులతో సత్కరించారు.అదేవిధంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లి నరసింహారావు కుమారుడు సాయి నిఖిల్, భార్గవి నూతన వధూవరులను వారి నివాసానికి వెళ్లి డిప్యూటీ సీఎం ఆశీర్వదించారు. పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆత్మ కమిటీ సభ్యులు ఆదిమూలం శ్రీనివాసరావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శ్రీనివాసరావు నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వుళ్ళ దుర్గాప్రసాద్, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా, సూరంశెట్టి కిషోర్, కోన ధని కుమార్, మల్లాది వాసు, ఈది అనిల్ కుమార్ నెహ్రూ, దుంప వెంకటేశ్వర్ రెడ్డి, బండారు నరసింహారావు, మునుగోటి వెంకటేశ్వరరావు, సిద్ధంశెట్టి సందీప్, పగిడిపల్లి డేవిడ్, మాగం ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# బాధిత యువతికి అండగా ఉంటానని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి హామీ

- నిందితులు ఎవరైనా వదిలేది లేదు.
- నిందితులు బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారైనా రాజకీయం చేయదలచుకోలేదు.
- బాధిత యువతికి న్యాయం చేస్తాం అండగా ఉంటాం.



జడ్చర్ల, మార్చి 31, (వుదయం ప్రతినిధి): ఊర్కొండ మండలంలోని పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో జరిగిన సామూహిక అత్యాచార సంఘటనలో నిందితులు ఎవరైనా వదిలేది లేదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. సామూహిక అత్యాచారానికి పాల్పడిన వారు ఏ పార్టీకి చెందిన వారైనప్పటికీ వారిని వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని జిల్లా ఎస్పీని కోరానని వెల్లడించారు. ఊర్కొండలోని ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో ఆరుగురు యువకులు ఒక వివాహిత యువతిపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన సంఘటన పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే సోమవారం జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ తో ఫోన్లో మాట్లాడిన అనిరుద్ రెడ్డి పవిత్ర ప్రదేశంలో ఈ దురాగతానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. అత్యాచారానికి పాల్పడిన వారు బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారని తన దృష్టికి వచ్చిందని అయితే ఈ సంఘటనకు పాల్పడింది ఎవరైనాప్పటికీ తాను రాజకీయం చేయదలుచుకోలేదని బాధిత యువతికి న్యాయం చేయాలన్నదే తన ఉద్దేశమని చెప్పారు. ఈ సంఘటనలో బాధిత యువతికి అండగా ఉంటానని అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సంఘటన నేపథ్యంలోని ఊర్కొండ పోలీసులతో కూడా మాట్లాడి ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చి రాత్రి పూట బస చేసే భక్తులకు రక్షణ కల్పించాలని కోరారు. గ్రామంలోనీ యువతులు కూడా జరిగిన సంఘటన పట్ల భయాందోళనలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కూడా అనిరుధ్ రెడ్డి ఆదేశించారు.


# భూ రికార్డులో మా పేరు నమోదు చేయండి,

- సీతారామ ప్రాజెక్టు పాలవాగు కాలువ ఆదివాసి నిర్వాసితులకు



మార్చి 31 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం జగ్గారం ఆదివాసీలు సోమవారం సమావేశమయ్యారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ నష్టపరిహారం ఇవ్వకుండానే భూ రికార్డు లోంచి పేర్లను తొలగించిన తమ పేర్లను తిరిగి నమోదు చేయాలని కోరారు 2019లో సీతారామ ప్రాజెక్టులోని భాగమైన పాలవాగు కాలవకు అవసరమని భూసేకరణ నిబంధనల ప్రకారం అధికారులు ఒప్పందం చేసుకున్నారని ఒప్పందం అయిన వెంటనే రికార్డులోంచి పేర్లను తొలగించిన ఇరిగేషన్ ప్రాజెక్టు అని నమోదు చేశారని తమ పేర్లు తొలగించిన నాటినుండి బ్యాంకు రుణాలు రైతుబంధు అనేక సంక్షేమ పథకాలను కోల్పోయామని తమకు రావాల్సిన నష్టపరిహారం ప్రభుత్వం నేటికీ ఇవ్వలేదని భూ సేకరణ చట్ట ప్రకారం రద్దు అయిన తమ పేర్లను తక్షణమే తిరిగి రికార్డుల్లో నమోదు చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వంగా ముత్యాలరావు, కారం నాగేశ్వరరావు, పాయం సీతారాములు, తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న పూర్ణచందర్ నాయక్



జన్నారం,మార్చ్ 31(వుదయం విలేఖరి): జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో నిర్వహించిన రంజాన్ వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పూర్ణచందర్ నాయక్ పాల్గొన్నారు. ఆ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఫజల్ ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జన్నారం మండల అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి, జనరల్ సెక్రటరీ సులువ జనార్ధన్, కామన్పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ విక్రమ్ రావు, సీనియర్ నాయకులు రాగుల శంకర్,కమ్మల విజయ్, పూర్ణన్న యువసేన సభ్యులు పోడేటి నరేష్ గౌడ్, పట్కూట్ ప్రశాంత్, అజ్మీర రాజేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు...

## - మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.



పరకాల మార్చి 31 (వుదయం ప్రతినిధి): పరకాల నియోజకవర్గంలోని జి డబ్ల్యు ఎం సి 17వ డివిజన్ ఆదర్శనగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు రంజాన్ పర్వదినం సందర్భంగా పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ని హన్మకొండలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి పూలబోకే అందచేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మైనార్టీ సోదరులకు స్వీట్లు తినిపించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ...పవిత్ర పర్వదినం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలు జరుపుకునే అతి పెద్ద పండుగల్లో రంజాన్ ఒకటి. ఆధ్యాత్మిక పునరుద్ధరణ, హృదయ శుద్ధితో పాటు ఆ అల్లా కృపను పొందే పవిత్రమైన పండుగగా బావిస్తారు. ఆ అల్లా కరుణాకటాక్షాలు అందరి పైనా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి

## - రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



నాగర్ కర్నూల్ మార్చి 31(వుదయం ప్రతినిధి): రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో సంబంధిత జిల్లా అధికారులు, తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణానికి వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణానికి 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుందని రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారనీ, ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని , పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలనీ తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, .రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను మంత్రికి వివరించారు.

# అల్లా దయతో పరకాల ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి....

## - పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ..



పరకాల మార్చి31 (వుదయం ప్రతినిధి): పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం రంజాన్ పండుగను పురస్కరించుకొని పరకాల పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లిం మత పెద్దలను, మత గురువులను కలిసి, ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన పరకాల పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన గొప్ప మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ సోదా రామకృష్ణ , కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్, పేర్కొన్నారు.

ఈద్-ఉల్-ఫీతర్ (పవిత్ర రంజాన్) పర్వదినం పురస్కరించుకొని ఈరోజు పరకాల పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగలో ఒకటి రంజాన్ అని కొనియాడుతూ చెడు భావాలని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ పండుగని అన్నారు. ఈ పవిత్ర మాసం దీక్షలు, ప్రేమ, దయ, సౌభ్రతృత్వ గుణాలు పంచుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఇప్పుడు మన కాంగ్రెస్ ప్రభుత్వంలో మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ముస్లింలకు పెద్దపేట వేస్తుందని అన్నారు. అల్లా దయతో మన రాష్ట్ర, పరకాల నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ పండుగ మానవాళికిచ్చే గొప్ప సందేశమని అన్నారు.

ఈ కార్యక్రమంలో పరకాల కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, సమన్వయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచగిరి జయమ్మ, ఎండి రంజాన్ ఆలీ, ఒంటేరు రామ్మూర్తి, చందుపట్ల రాఘవరెడ్డి, మడికొండ సంపత్ కుమార్, పసుల రమేష్, బండి సదానందం, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, నల్లెల్ల అనిల్ కుమార్, మడికొండ శ్రీను, బొమ్మ కంటి చంద్రమౌళి, ఒంటేరు శ్రావణ్, మడికొండ సంపత్, అల్లం రఘునారాయణ, పబ్బ శ్రీనివాస్, బొచ్చు అనంత్, ఎండి సాబిర్, కోడపాక ఐలయ్య, ఎండి హాజీ, బొచ్చు దశకోటి, బొచ్చు సంపత్, ఒంటేరు వరుణ్, పోచనాపల్లి నాగరాజు, బొచ్చు అనిల్, బొచ్చు రాజు, ఒంటేరు సదానందం తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలకు తాగు నీరు అందజేత...



కోరుట్ల మార్చి 31 (వుదయం ప్రతినిధి): ముస్లీంల పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా స్థానిక అల్లమయ్య గుట్ట ప్రాంతంలో గల ఈద్గ వద్ద ప్రార్థనలు చేపట్టిన మైనార్టీ సోదరులకు ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో తమ గురువు స్వర్గీయ అల్లె సంగయ్య జ్ఞాపకార్థం తాగు నీటిని అందజేశారు ఇట్టి శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనీల్ కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ లు ప్రారంభించారు ఈకార్యక్రమంలో కటుకం మహాదేవ్ దగ్గుల నర్సయ్య కటుకం ప్రసాద్ నామాల రాకేష్ యూత్ సభ్యులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం.




పరకాల మార్చి 31(వుదయం ప్రతినిధి): పరకాల లోని ఎం ఎన్ రావు ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఉగాది పర్వదినాన 2004-2005 పదవ తరగతి విద్యార్థుల పూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఉగాది పచ్చడిని అందరూ ఆస్వాదించారు. విద్యార్థులు ఒకే చోట కలుసుకొని వారి వారి పూర్వ అనుభవాలను పంచుకున్నారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్నారు. ఆనాడు ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను మెమెంటో, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాంబమూర్తి, జగన్నాథం, సాంబయ్య, మల్లేశం, నర్సయ్య, మధు, నర్సయ్య, రవీందర్, జియావుల్, సరిత, రుక్మిణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోస్టర్ ను ఆవిష్కరించిన రాజ్ కుమార్ రెడ్డి



నారాయణపేట టౌన్ మార్చ్ 31( వుదయం ప్రతినిధి): కె.నాగరాణి రచన, దర్శకత్వంలో త్వరలో యూట్యూబ్ ద్వారా తెరకెక్కనున్న శివ కాల భైరవ ఆధ్యాత్మిక పాటకు సంబంధించిన పోస్టర్ ను భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సోమవారం నారాయణపేటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కే.నాగరాణి ఆధ్వర్యంలో శివ కాల భైరవ ఆధ్యాత్మిక పాటను ఇటీవల నారాయణపేటలో చిత్రీకరించారని తెలిపారు. ఈ పాట ప్రజల మన్ననలు పొందడంతో పాటు పాటను రచించి దర్శకత్వం వహించిన కె.నాగరాణి బృందానికి మంచి పేరు రావాలని ఆకాంక్షించారు. నారాయణపేటలో ఉన్న కళాకారుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు తమవంతు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో ఫౌండేషన్ సభ్యులు పోలీస్ పటేల్ మధుసూదన్ రెడ్డి, శివరాజ్, రుద్రారెడ్డి, ఎం.సంతోష్, హనుమంతు, నరసింహనాయుడు, వై.సంతోష్, వెంకటప్ప, శివ కాల భైరవ పాట బృందం పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా నిలిచిన రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు బీచని బాలకృష్ణ



కల్వకుర్తి మార్చి 31 (వు దయం ప్రతినిధి): కల్వకుర్తి పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు మారం రాకేష్ ఎలక్ట్రానిక్ షాపు ఆదివారం రాత్రి విద్యుత్ సర్క్యూట్తో భారీ అగ్ని ప్రమాదం జరిగింది సోమవారం ఆర్యవైశ్యులు కుటుంబాన్ని పరామర్శించారు డివిజన్ రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు బీచని బాలకృష్ణ బాధిత కుటుంబానికి పదివేల ఆర్థిక సాయం అందజేసి కుటుంబానికి అండగా నిలిచి భరోసా కల్పించారు ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు అందజేస్తానని పేర్కొన్నారు

# రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో శవపేటిక అందజేత



జన్నారం, మార్చ్ 31(వుదయం విలేఖరి): జన్నారం మండలంలోని రోటిగూడ గ్రామంలో ఆ గ్రామ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో శవపేటికను అందజేశారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి సభ్యులు, గ్రామస్తుల నుండి విరాళాలు సేకరించి శవపేటికను కొనుగోలు చేశారు. ఈ శవపేటికను సోమవారం రోజున గ్రామ ప్రజల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీకి అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు సేపూరి గోపాల్ మాట్లాడుతూ రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఏర్పాటయి ఆరు సంవత్సరాలు గడిచినప్పటికీ ఇప్పటివరకు కమిటీ నుండి 8లక్షల పైబడి ఆర్థిక సహాయాలు చేసామని భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని గల్ఫ్ కార్మికులకు కమిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటూ గ్రామాభివృద్ధికి పాటుపడతామన్నారు. శవపేటిక అవసరం ఉన్నవారు 9999753990-సేపూరి గోపాల్, 9888999974-పాలాజీ శ్రీనివాస్, 6305174200-శివనూరి శ్రీనివాస్, ను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరుగర్జన మహా ధర్నాకు తరలివెల్లిన బీసీ శ్రేణులు

## - ప్రత్యేక రైలుజెండా ఊపి ప్రారంభించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్ మార్చి 31 (వుదయం ప్రతినిధి): ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరుగర్జన మహా ధర్నాకు సోమవారం హైదరాబాదు నుండి ప్రత్యేక రైలు ద్వారా వేలాదిగా బీసీ శ్రేణులు తరలివెల్లారు. హైదరాబాద్ చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ఉదయం 10 గంటలకు బయలుదేరిన ప్రత్యేక రైలుజెండా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జాతి జనగణలో బీసీ కులగనన చేపట్టాలని, బీసీ రిజర్వేషన్లను 42 శాతం కు పెంచుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని ఈ పార్లమెంట్ సమావేశంలోని ఆమోదించాలని, తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే మహా ధర్నాకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లతో పాటు, అఖిలపక్ష రాజకీయ నేతలను కూడా ఆహ్వానించా మన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ రాష్ట్రంలో పోరాడి మొదటి మెట్టు సాధించాం ఇక బీసీ ఉద్యమాన్ని ఢిల్లీకి విస్తరిస్తున్నాం ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే కేంద్రం బీసీ బిల్లుకు ఆమోదం ముద్ర వేయాలి లేదంటే రెండో నెల జరిగే మహా ధర్నాతో బీసీల బలం ఏందో చూపిస్తాంబిజెపి పార్లమెంటులో బీసీ బిల్లు ఆమోదిస్తే రెండున విజయోత్సవ సభ నిర్వహిస్తామనీ తెలిపారు. లేదంటే దేశవ్యాప్త మరో మండల్ ఉద్యమానికి శ్రీకారం చుడతాం50% రిజర్వేషన్ల సీలింగుకు కాలం చెల్లింది అగ్ర వర్ణ రిజర్వేషన్ల కు ఒక న్యాయం బీసీ రిజర్వేషన్లకు ఇంకొక న్యాయమా ? బిజెపి రాష్ట్రంలో బీసీ బిల్లుకు మద్దతు ఇచ్చి ఇప్పుడు ముస్లిం రిజర్వేషన్ల సాకుతో డిల్లీ బిజెపి ద్వంద విధానాలు అవలంబిస్తుంది.

బీసీ బిల్లు పై ఢిల్లీ పెద్దలను ఒప్పించి ఆమోదించే బాధ్యత కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్లే బాధ్యత తీసుకోవాలి ఎన్నికల సమయంలో బిజెపి బీసీ సీఎం అంటూ ఇప్పుడు మాత్రం బీసీలకు సర్పంచ్ సీట్లు కూడా దక్కకుండా చేస్తుంది బీసీల ఢిల్లీ పోరుతో దేశంలో పెద్ద చర్చ జరిగేలా ఢిల్లీ గద్దె మీద కూర్చున్న పెద్దలు దిగివచ్చేలా బీసీ మహా ధర్నాను చేపడతామన్నారు. బీసీ ఉద్యమ చరిత్రలో మొదటిసారి ప్రత్యేక రైలు బండి ద్వారా వేలాదిమంది బిసి శ్రేణులు దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లి చరిత్ర సృష్టించబోతున్నామన్నారు.

# ఉరుకొండ పేట ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర వివాహితపై గ్యాంగ్ రేప్ కలకలం



ఊర్కొండ న్యూస్ 31 (వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఉరుకొండ పేట గ్రామంలోని అంజనేయ స్వామిదేవాలయం దగ్గర వివాహితపై 8 మంది గ్యాంగ్ రేప్ కలకలం లేపింది. ఈ విషయంపై నాగర్ కర్నూల్ గైడ్ వైభవ్ రంగనాథ్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలోని ఉరుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉరుకొండ పేట దేవాలయం దగ్గర గ్యాంగ్ రేప్ జరిగిందని కేసు నమోదు అయిందని స్థానిక పోలీస్ స్టేషన్ సీఐ నాగార్జున తో అటుగా ఈరోజు ఊరుకొండ పేట దేవాలయం విజిట్ చేయడానికి అదనపు ఎస్పీ సిహెచ్ రాజేశ్వర్ తో కలసి రావడం జరిగిందని ఫిర్యాదు పై విచారణ చేపట్టామని ఏడుగురు నుంచి 8 మంది వరకు ఉరుకొండ పేట దేవాలయం దగ్గరకు వచ్చి వివాహితపై దాడి చేసి గ్యాంగ్ రేప్ చేయడం జరిగిందని ఆమె దగ్గర ఉన్న జువెలరీ ఐటమ్ పుస్తెలతాడు హెయిర్ రింగ్స్. దొంగతనం చేశారని కంప్లైంట్ ఉందని పూర్తి విచారణ చేపట్టామని ఇప్పటివరకు అనుమానం ప్రకారం ఏడు మంది వరకు ఉన్నారని విచారణ ముమ్మరం చేసి ఇంకా ఎవరెవరు ఉన్నారో తెలియజేస్తామని అట్టి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని గ్యాంగ్ రేప్ చేసిన వ్యక్తులు గతంలో ఈ విధంగా ఇంకా ఈలాంటి క్రైమ్ లు ఇంకా ఏమైనా చేశారో విచారిస్తామని నాగర్ కర్నూల్ ఎస్పీ వైభవ్ గైక్వాల్ మీడియాకు తెలియజేశారు

# కోరుట్లలో క్యాంపస్ డ్రైవ్...

కోరుట్ల మార్చి 31 (వుదయం ప్రతినిధి): శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాల యాజమాన్యం వారు నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాల కల్పననే ధ్యేయంగా ప్రతి రెండు నెలలకు ఒకసారి బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాల కొరకు క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు ఇప్పటి వరకు 12 సార్లు క్యాంపస్ డ్రైవ్ నిర్వహించి ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించారు అదేవిధంగా ఏప్రిల్ 2వ తేదీ బుధవారం 13వ క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో 02 ఏప్రిల్ 2025 బుధవారం ఉదయం 10 గంటలకు యాక్సిస్ బ్యాంక్ హెచ్డిఎఫ్సి బ్యాంకులలో ఉద్యోగాల కొరకు శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు కావున కోరుట్ల పరిసర ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదవకాశాన్ని వృధా చేసుకోకుండా సద్వినియోగం చేసుకోగలరు ఉద్యోగాలు కల్పించడంలో భాగంగా మన శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ ఇప్పటి వరకు 12 సార్లు క్యాంపస్ డ్రైవులు నిర్వహించి వందల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలియజేశారు మీకు సహాయం కొరకు ఈ కింది నెంబర్లను సంప్రదించండి 8106764653 విద్యా అర్హతలు గ్రాడ్యుయేషన్ 30 సంవత్సరాలు వయసు మించకూడదు డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఎస్ఎస్సి ఇంటర్ డిగ్రీ కి సంబంధించిన సర్టిఫికెట్లు ఆధార్ కార్డు మీ యొక్క రెస్యూమ్ తీసుకొని ఇంటర్వ్యూకి రాగలరు






# బిజినెస్






## జూన్ నుంచి ప్రక్రియ ప్రారంభం

### ప్రయివేటు టెల్కోలకు శాటిలైట్ ఇంటర్నెట్ అనుమతులు
### కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడి

న్యూఢిల్లీ : ప్రభుత్వ టెలికం కంపెనీ బిఎస్ఎన్ఎల్ దేశ వ్యాప్తంగా ఒక్క లక్ష 4జి మొబైల్ టవర్లను స్వదేశీ పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిందని కేంద్ర టెలికం శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సిందియా తెలిపారు. వీటిని వచ్చే జూన్ నుంచి 5జిగా మార్చే ప్రక్రియను చేపట్టనున్నామని చెప్పారు. సెప్టెంబర్ 2023 నుంచి 2025 మార్చి 5 మధ్య 83,629 బిఎస్ఎన్ఎల్ టవర్లను 4జిగా ఆధునీకరించామని ఇటీవలే పార్లమెంట్‌కు మంత్రి తెలిపారు. మరో 74,123 సైట్లను 4జిగా మార్చనున్నామన్నారు. ఆత్మనిర్భర్ భారత్ యోజన కింద వీటిని అప్‌గ్రేడ్ చేస్తోన్నామని చెప్పారు. ప్రభుత్వం డైరెక్ట్ టు డివైస్ ఉపగ్రహ సేవలను ప్రారంభించిందని సింధియా తాజాగా వెల్లడించారు. ఈ సాంకేతికతలో నెట్‌వర్క్‌కు కనెక్ట్ కానప్పుడు కూడా స్మార్ట్‌ఫోన్ నుంచి సందేశాలను పంపొచ్చన్నారు. అప్పుడు కనెక్టివిటీ మొబైల్ టవర్ నుంచి కాకుండా ఉపగ్రహం నుంచి నేరుగా అందుతుందన్నారు.

ఆ రెండింటికి లైసెన్స్..

భారత్‌లో ఎలాన్ మస్క్ స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించడానికి దరఖాస్తు చేసుకున్నారన్నారు. దీని కోసం ఇతర అనేక కంపెనీలు సైతం ఆసక్తిని చూపిస్తున్నాయన్నారు. శాటిలైట్ ఇంటర్నెట్ కమ్యూనికేషన్ సేవల కోసం ఇప్పటికే రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్‌కు అనుమతులు ఇచ్చామని చెప్పారు. ప్రస్తుతం భారత్‌లో నాలుగు టెలికం కంపెనీలు ఉన్నాయన్నారు. 2014లో 90కోట్ల మంది మొబైల్ వినియోగదారులు ఉండగా.. ప్రస్తుతం ఈ సంఖ్య 120 కోట్లకు పైగా పెరిగిందన్నారు. 97 కోట్ల మంది ఇంటర్నెట్ వినియోగదారులున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ బిఎస్ఎన్ఎల్‌కు శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు ప్రయివేటు టెల్కోలకు స్పెక్ట్రం ఫీజులు, వేలం లేకుండానే ఈ సేవలకు అనుమతులు ఇవ్వడంపై ఆందోళనలు వ్యక్తమవుతోన్న విషయం తెలిసిందే.



## భారీగా తగ్గిన టోల్ ట్యాక్స్

కేంద్ర సర్కార్ నిర్ణయంతో భారీగా టోల్ ట్యాక్స్‌లు తగ్గాయి. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలను కలిపే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి ఊరట లభించింది. వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్-విజయవాడ హైవేపై మంగళవారం(ఏప్రిల్ 1) తెల్లవారుజాము నుంచి అమలులోకి రానున్నాయి. రవాణా మార్గాలు పెరిగిన తర్వాత రోడ్డు ప్రయాణాలు సరదా మారిపోయాయి. ప్రయాణ ధోరణి ప్రారంభమైనప్పటి నుండి, ప్రజలు మరింత ఎక్కువ రోడ్డు ప్రయాణాలు చేయడం ప్రారంభించారు. అయితే కారు తీసుకొని ప్రయాణం ప్రారంభించాలనుకుంటే, ముందుగా మ్యాప్‌ని చూసి, ఆ తర్వాత టోల్ ఎంత ఖర్చవుతుందో చూస్తాం. ఇటీవల టోల్ ట్యాక్స్ చూసిన తర్వాత, కొన్నిసార్లు మన ప్లాన్‌లను కూడా రద్దు చేసుకుంటాం. అయితే కేంద్ర సర్కార్ నిర్ణయంతో భారీగా టోల్ ట్యాక్స్‌లు తగ్గాయి. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలను కలిపే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి ఊరట లభించింది. వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్-విజయవాడ హైవేపై మంగళవారం(ఏప్రిల్ 1) తెల్లవారుజాము నుంచి అమలులోకి రానున్నాయి

. హైదరాబాద్-విజయవాడ మార్గంలోని 65 జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ ఎన్‌హెచ్ఏఐ నిర్ణయం తీసుకుంది. తగ్గిన టోల్‌ట్యాక్స్ ఏప్రిల్ 1 నుంచి అమలులోకి రానున్నాయి. తెలంగాణలో చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఆంధ్రప్రదేశ్‌లోని నందిగామ సమీపంలోని చిల్లకల్లు టోల్‌ప్లాజాల ద్వారా ప్రస్తుతం టోల్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. అత్యధికంగా పంతంగి టోల్ ప్లాజా వద్ద కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒక వైపు ప్రయాణానికి రూ.15, ఇరువైపులా కలిపి రూ.30, తేలికపాటి ట్రాన్స్‌పోర్టు వాహనాలకు అయితే ఒక వైపు ప్రయాణానికి రూ.25, ఇరువైపులా కలిపి రూ.40, బస్సు, ట్రక్కులకు ఒక వైపు ప్రయాణానికి రూ.50, ఇరువైపులా కలిపి రూ.75 వరకు తగ్గించినట్లు ఎన్‌హెచ్ఏఐ పేర్కొంది.

అటు ఆంధ్రప్రదేశ్‌లోని చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద అన్ని వాహనాలకు కలిపి ఒక వైపునకు రూ.5, ఇరువైపులా కలిపి రూ.10 చొప్పున మాత్రమే తగ్గించారు. 24 గంటలలోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని రకాల వాహనాలకు టోల్ రుసుములో 25 శాతం మినహాయింపు ఉంటుందని ఎన్‌హెచ్ఏఐ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. 2026 మార్చి 31 వరకు తగ్గిన టోల్ ధరలు అమలులో ఉంటాయని తెలిపింది. ఇదిలావుంటే, తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లా దండుమల్కాపురం నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని నందిగామ వరకు 181.5 కిలోమీటర్లను జీఎమ్మార్ సంస్థ రూ.1,740 కోట్లతో బీవోటీ పద్ధతిలో నాలుగు వరుసల రహదారిని నిర్మించింది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై 2012 డిసెంబరు నెల నుంచి పంతంగి,

కొర్లపహాడ్, చిలకల్లు వద్ద ఉన్న మూడు టోల్ ప్లాజాల ద్వారా టోల్ వసూళ్లు ప్రారంభమయ్యాయి. 2024 జూన్ 31 వరకు జీఎమ్మార్ సంస్థ టోల్ వసూళ్లు, రహదారి నిర్వహణను పర్యవేక్షించింది.

గతేడాది జులై 1 నుంచి టోల్ వసూళ్లను ఎన్‌హెచ్ఏఐ ఏజెన్సీల ద్వారా చేపడుతోంది. జీఎమ్మార్ సంస్థ ఉన్నప్పుడు ఏడాదికోసారి టోల్ ట్యాక్స్‌లను పెంచుకునేందుకు ఒప్పందం ఉండేది. ఇప్పుడు ఎన్‌హెచ్ఏఐ టోల్ వసూళ్లను చేపడుతున్న నేపథ్యంలో టోల్ టాక్సులను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది.

## 5.44 లక్షలకే 7 సీటర్ కారు.. 27 కి.మీ మైలేజ్..

మార్కెట్లో బడ్జెట్ విభాగంలో సరసమైన 7 సీట్ల కార్లు వస్తున్నాయి. దీంతో కుటుంబ తరగతిలో వాటి డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. ఇప్పుడు అందరూ హ్యాచ్‌బ్యాక్, సెడాన్ కార్లను కొనటం ఆపేసి ఈ చౌకైన 7 సీట్ల కార్ల వైపు మొగ్గు చూపుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, కార్ల కంపెనీలు ఇప్పుడు గతంలో కంటే ఈ విభాగంపై ఎక్కువ దృష్టి పెట్టడం ప్రారంభించాయి. ఇప్పుడు మీరు కూడా మీ కుటుంబానికి సరసమైన ధరలో 7 సీట్ల కారు కొనబోతున్నట్లయితే, మారుతి ఈకో కారు మీకు ఉత్తమం అని చెప్పవచ్చు. మారుతి ఈకో కారు 5, 7 సీట్లలో మార్కెట్లో లభిస్తుంది. ఈ కారు శక్తి విషయానికొస్తే.. ఇది 1.2 L పెట్రోల్ ఇంజిన్‌ను కలిగి ఉంది. మారుతి ఈకో 81 PS శక్తిని, 104 Nm టార్క్‌ను ప్రొడ్యూస్ చేస్తుంది. ఇది CNG ఆప్షన్ లో కూడా అందుబాటులో ఉంది. ఇక మైలేజ్ విషయానికి వస్తే.. మారుతి ఈకో కారు పెట్రోల్ మోడ్‌లో 20 కి.మీ/లీటర్ మైలేజీని అందిస్తుంది. మరోవైపు.. ఈ కారు CNG మోడ్‌లో 27 కి.మీ/కి.మీ మైలేజీని ఇస్తుంది. భద్రత కోసం..మారుతి ఈకోలో డ్యూయల్ ఎయిర్‌బ్యాగ్‌లు, EBD తో కూడిన యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్, చైల్డ్ లాక్, స్లైడింగ్ డోర్లు, డ్రైవర్, ప్యాసింజర్ సైడ్ ఎయిర్‌బ్యాగ్‌లు, రివర్స్ పార్కింగ్ సెన్సార్ వంటి ప్రత్యేక లక్షణాలు ఇందులో ఉన్నాయి. కాగా, ఈకో ధర రూ. 5.44 లక్షల నుండి ప్రారంభమవుతుంది.

## చట్ట ప్రకారం ఎంత బంగారం ఉండొచ్చు..

ఆదాయపు పన్ను చట్టం ప్రకారం.. వ్యక్తుల వద్ద ఉండే బంగారంపై కొన్ని పరిమితులు ఉన్నాయి. లిమిట్‌కు మించి బంగారం ఉంటే మాత్రం.. దానికి లెక్కలు చూపించాల్సి ఉంటుంది. ఇన్‌కమ్ ట్యాక్స్ యాక్ట్ 1961లోని 132 సెక్షన్ ఈ విషయాన్ని సూచిస్తోంది. ఇన్కమ్ ట్యాక్స్ అధికారులు సోదాలు నిర్వహించినప్పుడు.. మీ వద్ద పరిమితికి మించి గోల్డ్ లభిస్తే.. అవి ఎలా వచ్చాయో లెక్కలు చూపించాలి. అందుకు సంబంధించిన డాక్యుమెంట్లు సబ్మిట్ చేయాలి. వారసత్వంగా సంక్రమించిన నగలైతే.. గిఫ్ట్ రూపంలో వచ్చిన డాక్యుమెంట్స్ కూడా ఇవ్వాలి. లేదంటే జప్తు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. మన దేశం ప్రజలు బంగారు ప్రియులు. బంగారు ఆభరణాలను ఎక్కువగా ఇష్టపడుతుంటారు. ఆర్థిక



స్థోమతకు తగ్గట్టుగా నగదును పొదుపు చేసుకుని మరీ పసిడిని కొనుగోలు చేస్తుంటారు. పండగలు, పెళ్లిళ్లు ఇలా

శుభకార్యం ఏదైనా బంగారం కొంటూనే ఉంటారు. బంగారాన్ని ఓ హోదాగా భావించి ఒంటి నిండా బంగారు ఆభరణాలతో ముస్తాబు అవుతారు. ఎక్కడికెళ్లినా సరే బంగారం ఉండాల్సిందే. అయితే బంగారం గురించి కొన్ని నిజాలు తెలుసుకుందాం? అసలు మీరు ఒంటినిండా బంగారం వేసుకుంటున్నారు కదా అది ఎంత వరకు మీ దగ్గర ఉండాలో అన్న విషయం ఎవరికైనా తెలుసా? మోతాదుకి మించి బంగారం మీ వద్ద ఉంటే ఏం జరుగుతుందో తెలుసా? ఆదాయపు పన్ను చట్టం ప్రకారం, వ్యక్తుల దగ్గర ఉండే బంగారంపై కొన్ని పరిమితులు ఉన్నాయి. ఈ లిమిట్ మించితే, దాని గురించి లెక్కలు చూపించాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ యాక్ట్ 1961లోని సెక్షన్ 132 ఈ నియమాన్ని సూచిస్తుంది. ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులు సోదాలు చేసినప్పుడు, పరిమితి కంటే ఎక్కువ బంగారం దొరికితే, దాని మూలం గురించి వివరణ ఇవ్వాలి. సంబంధిత డాక్యుమెంట్లు సమర్పించాలి. వారసత్వంగా వచ్చిన నగలైతే, గిఫ్ట్‌గా వచ్చినట్లు ఆధారాలు చూపాలి. లేకపోతే, ప్రభుత్వం దానిని జప్తు చేయవచ్చు.

## సొంత కంపెనీకే 'ఎక్స్'ను అమ్మేసిన ఎలన్ మస్క్



ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం 'ఎక్స్' (గతంలో ట్విట్టర్)ను విక్రయించినట్లు ఎలన్ మస్క్ వెల్లడించారు. అయితే దీన్ని తన సొంత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ అయినటువంటి 'ఎక్స్ఎఐ'కే 33 బిలియన్ల డాలర్ల (దాదాపు రూ.2.82 లక్షల కోట్లు)కు అమ్మేసినట్లు 'ఎక్స్' వేదికగా మస్క్ ప్రకటించారు. ఈ లావాదేవీ పూర్తిగా స్టాక్ రూపంలో జరిగిందన్నారు.

తాజా స్వాధీనంతో ఎక్స్ఎఐ విలువను 80 బిలియన్ డాలర్లుగా నిర్ధారించారు. 2022 అక్టోబర్‌లో ట్విటర్‌ను 44 బిలియన్ డాలర్ల (రూ.3.76 లక్షల కోట్లకు)కు ఎలాన్ మస్క్ కొనుగోలు చేశారు. ఆ సంస్థలతో అనేక మార్పులు చేయడంతో పాటుగా ట్విట్టర్ పేరును కూడా ఎక్స్‌గా మార్చారు. దాదాపు 75 శాతం మంది ఉద్యోగులను తొలగించి వారిని రోడ్డున పడేశారు. చాట్‌జిపిటికి పోటీగా గతేడాది మస్క్ 'ఎక్స్ఎఐ'ను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఎక్స్ఎఐ అధునాత ఎఐ సామర్థ్యాన్ని, ఎక్స్‌కు అనుసంధానించడం ద్వారా ఉత్తమ ఫలితాలు రాబట్టవచ్చని మస్క్ తన పోస్టులో పేర్కొన్నారు.

## ఈ సంవత్సరంలో స్టాక్ మార్కెట్‌కు ఏయే రోజుల్లో సెలవలంటే..

ఈద్-ఉల్-ఫితర్ నేపథ్యంలో స్టాక్ మార్కెట్లకు సెలవు. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజితో పాటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీలో కూడా కార్యాకలపాలకు బ్రేక్ పడింది. ఇక్విటీలు, డెరివేటివ్స్, కరెన్సీ మార్కెట్లు, ఎన్ఎల్‌బీ, ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీట్స్ వంటివాటి ట్రేడింగ్ మళ్లీ రేపటి నుంచి ప్రారంభం కానుంది. తమ వ్యూహాలను సమీక్షించుకునేందుకు ట్రేడర్లకు సెలవులు ఓ గొప్ప అవకాశం. ఫ్రొర్ట్ పోలియోల పనితీరును జాగ్రత్తగా సమీక్షించి లాభాలను పెంచుకునేందుకు సెలవుల్లోనే అవకాశం దొరకుతుంది. అంతేకాకుండా, సెలవుల్లో కుటుంబసభ్యులతో గడపడం కూడా మానసిక ఉల్లాసాన్ని ఇస్తుంది. మరింత ఉత్సాహంగా మరుసటి రోజు పనిలోకి దిగే




మూడ్‌ను సెట్ చేస్తుంది. ఈ ఏడాదిలో స్టాక్ మార్కెట్లకు మొత్తం 14 సెలవలు ఉన్నాయి. మహాశివరాత్రి, హెూలీ సెలవులు పూర్తయ్యాయి. భారత్‌లోని స్టాక్ ఎక్స్ఛేంజీలల్లో జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ అతిపెద్దది. 3.4 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో ప్రపంచంలోనే నెం.1 స్థానంలో ఉంది. ఎన్ఎస్ఈలో సోమవారం నుంచి శుక్రవారం వరకూ ఉదయం 9.15 నుంచి మధ్యాహ్నం 3.30 వరకూ ట్రేడింగ్ సాగుతుంది. శని, ఆదివారాల్లో మాత్రం కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోతాయి. వారాంతాలతో పాటు జాతీయ, సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన రోజుల్లో కూడా ఎన్ఎస్ఈ కార్యకలాపాలకు సెలవు ప్రకటిస్తారు.

# జాతీయం – అంతర్జాతీయం

## హామీలు అమలయ్యే దాకా విరమించను

శంభు : నవంబర్ 26 నుంచి నిరాహార దీక్ష చేస్తున్న దల్లేవాల్ శుక్రవారం ఉదయం నీటిని స్వీకరించి నిరాహార దీక్షను విరమించారని పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు చెప్పిన మరుసటి రోజే..రైతు నాయకుడు జగ్జిత్ సింగ్ దల్లేవాల్ ప్రకటన జారీ చేశారు. తాను రైతుల కోసం పోరాటం చేస్తున్నానని, హామీలు అమలయ్యేదాకా నిరాహారదీక్ష విరమించనని స్పష్టం చేశారు. వ్యవసాయ సమూహం సంయుక్త కిసాన్ మోర్చా (నాన్–పొలిటికల్) అధిపతి దల్లేవాల్, పంజాబ్–హర్యానా సరిహద్దులో ఉన్న ఖనౌరిలో నిరాహార దీక్ష చేస్తున్నారు.చట్టబద్ధంగా హామీ ఇవ్వబడిన కనీస మద్దతు ధరల కోసం కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్‌ను అంగీకరించాలని పంజాబ్ వ్యవసాయ సంఘాలు చేస్తున్న విస్తృత ప్రచారంలో ఆయన సమ్మె భాగం. కనీస మద్దతు ధర(ఎంఎస్పీ)ఇవ్వాలని ప్రధాన డిమాండ్‌తో ఈ దీక్ష సాగుతోంది. వాస్తవానికి కనీస మద్దతు ధరకు చట్టపరమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 2024 నుంచి పంజాబ్–హర్యానా సరిహద్దులోని శంభు , ఖనౌరి వద్ద రైతులు నిరసన తెలుపుతున్నారు. పంజాబ్ ప్రభుత్వం సమర్పించిన తర్వాత, సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీని దాని అనుబంధ నివేదికను దాఖలు చేయాలని ఆదేశించింది.రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి నవాబ్ సింగ్ నేతృత్వంలో, నిరసన తెలుపుతున్న రైతుల ఫిర్యాదులను పరిష్కరించడానికి సెప్టెంబర్‌లో ఈ కమిటీని ఏర్పాటు చేశారు.పంజాబ్ ,హర్యానా ప్రభుత్వాలు క్షేత్రస్థాయి పరిస్థితిపై స్థితి నివేదికను దాఖలు చేయాలని కోర్టు కోరింది

.సుప్రీంకోర్టు కూడా దల్లేవాల్ నిజమైన రైతు నాయకుడని అభివర్ణించింది.కనీస మద్దతు ధరలకు చట్టపరమైన హామీతో పాటు, భారతదేశంలో వ్యవసాయం కోసం ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ విస్తృత సిఫారసులను అమలు చేయాలని, రైతులు మరియు వ్యవసాయ కార్మికులకు పెన్షన్లు, వ్యవసాయ రుణ మాఫీ, 2013 భూసేకరణ చట్టాన్ని పునరుద్ధరించాలని మరియు 2021 లఖింపూర్ ఖేరీ హింస బాధితులకు న్యాయం చేయాలని కూడా రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## సినిమా నిర్మాతలకు సంఘీభావం

### ప్రకటించిన కేరళ సీఎం

ఎంపురాన్ సినిమాలో కొన్ని సన్నివేశాలను స్వచ్ఛందంగా తొలగించాలని సినీ నిర్మాతలు భావిస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ప్రముఖ నటుడు మోహన్‌లాల్ నటించిన ఈ సినిమాపై కాషాయ మూకలు విద్వేష ప్రచారం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో 2002 గుజరాత్ మారణహోమాన్ని ప్రస్తావించినట్లు సమాచారం. తాజాగా ఈ సినీ నిర్మాతలకు కేరళ ముఖ్యమంత్రి విజయన్, ప్రతిపక్ష నేత వి.డి. సతీశన్ సంఘీభావం ప్రకటించారు. శనివారం తాను ఎంపురాన్ సినిమా చూశానని పినరయి విజయన్ ప్రకటించారు. సినిమాలు తీసే హక్కును, వాటిని చూసే హక్కును, వాటితో ఏకీభవించే లేదా విభేదించే హక్కును కాపాడుకోవడానికి ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సినిమాలో దేశ ఇప్పటివరకు చూడని అత్యంత క్రూరమైన మారణహోమాలలో ఒకదాని గురించి ప్రస్తావించడం, సంఘ్ పరివార్, దాని వ్యూహకర్తలను ఆగ్రహానికి గురిచేసింది. కాషాయ పార్టీ కార్యకర్తలేకాదు, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ నేతలు కూడా బహిరంగ బెదిరింపులకు దిగుతున్నారు. ఈ ఒత్తిడిలో నిర్మాతలు సినిమాను తిరిగి సెన్సార్ చేసి, సవరించాల్సిన వస్తోందని నివేదికలు కూడా వచ్చాయి. సృష్టించిన ఈ భయానక వాతావరణం ఆందోళన కలిగిస్తోంది. మతతత్వానికి వ్యతిరేకంగా నిలబడి, దాని భయానకతను చిత్రీకరించిన కారణంగా మతతత్వ శక్తులు కళను నాశనం చేసపి, కళాకారులపై క్రూరంగా దాడులకు దిగడం ప్రజాస్వామ్య ప్రభుత్వంలో మంచిది కాదని ఫేస్‌బుక్ పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో పౌరుడి భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడాలి.

కళలను, కళాకారలను నాశనంచేయాలని, నిషేధించాలని పిలుపునివ్వడం ఫాసిస్ట్ వైఖరుల తాజా వ్యక్తీకరణకు నిదర్శనమని అన్నారు. ఇది ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన అని విజయన్ అన్నారు. సంఘ్ పరివార్ కు చరిత్రపై పెద్దగా అవగాహన లేదు. చరిత్రను వక్రీకరించడం వారికే అలవాటు. భావప్రకటనా స్వేచ్ఛ అంటే తమకు అనుకూలంగా సృష్టించిన రచనలకు స్వేచ్ఛ అని సంఘ్ పరివార్ భావిస్తోందని ప్రతిపక్ష నేత సతీశన్ పేర్కొన్నారు. వక్రీకరించబడిన రచనలను ప్రసారం చేయడమే వారి అజెండా. సినిమా అనేది కళాకారుల బృందం సమిష్టి ఫలితం, సోషల్‌మీడియాలో బెదిరింపులు, అవమానాల ద్వారా సినిమా కంటెంట్‌ను మార్చాలనుకోవడం విజయం కాదు. ఇది పిరికితనానికి సంకేతం. మీరు దానిని కప్పిపుచ్చుకోవడానికి ఎంత ప్రయత్నించినా, చారిత్రక సత్యాలను ఎప్పటికీ చెరిపివేయలేరని మర్చిపోవద్దు అని అన్నారు.

## నేను జోక్ చేయడం లేదు..

### మూడోసారి అధ్యక్షుడయ్యేందుకు మార్గాలున్నాయ్ : డొనాల్డ్ ట్రంప్



న్యూ ఢిల్లీ మార్చి 31: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏం చేసినా సంచలనమే అవుతుంది. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. తన పాలన ఎలా ఉంటుందో మరోసారి అందరికీ రుచిచూపిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన మూడోసారి కూడా అమెరికా అధ్యక్షుడు కావాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. తాను మూడోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి మార్గాలున్నాయని ఓ న్యూస్ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ విషయంలో తాను జోక్ చేయడం లేదని వ్యాఖ్యానించారు.ఇంటర్వ్యూలో భాగంగా మరోమారు అధ్యక్షుడు కావాలనుకుంటున్నారా..? అందుకు ఏమైనా వ్యూహాలున్నాయా..? అన్న ప్రశ్న ట్రంప్‌కు ఎదురైంది. ఇందుకు ఆయన సమాధానమిస్తూ.. 'రాజ్యాంగం అనుమతించకపోయినా.. మూడోసారి అధ్యక్షుడు కావడానికి చాలా మార్గాలు ఉన్నాయి. ఈ విషయంలో నేను జోక్ చేయడం లేదు. నన్ను మూడోసారి కూడా అధ్యక్షుడిగా చూడాలని చాలామంది కోరుకుంటున్నారు. అయితే, దాని గురించి ఇప్పుడే మాట్లాడటం తొందరపాటే అవుతుంది. ఆ విషయం మీకు కూడా తెలుసు' అని ట్రంప్ పేర్కొన్నారు.నిజానికి అమెరికా రాజ్యాంగం ప్రకారం ఏ వ్యక్తీ రెండుసార్లకు మించి అధ్యక్ష పదవిని అధిష్ఠించడానికి వీల్లేదు. ట్రంప్ మూడోసారి అధ్యక్షుడు కావాలంటే 22వ రాజ్యాంగ సవరణను మార్చాల్సి ఉంటుంది. దానికి అమెరికా కాంగ్రెస్‌తోపాటు రాష్ట్రాల ఆమోదం పొందాల్సి ఉంటుంది. అది చాలా కష్టమైన పని. అమెరికా చరిత్రలో ఫ్రాంక్లిన్ రూజ్ వెల్ట్ ఒక్కరే నాలుగుసార్లు అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఇటువంటిది జరగకుండా నివారించడానికి 1951లో 22వ రాజ్యాంగ సవరణ తెచ్చారు.అయితే, ట్రంప్ మాత్రం మూడోసారి, వీలైతే నాలుగోసారి కూడా అమెరికాను ఏలాలని కలలు కంటున్నారు. మూడోసారి అధ్యక్ష పీఠాన్ని అధిష్ఠించడంపై ఆయన ఇప్పటికే పలు వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఓ వ్యక్తి రెండుసార్లకు మించి దేశాధ్యక్ష పదవి చేపట్టేందుకు వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలంటూ పాలక రిపబ్లికన్ పార్టీ కాంగ్రెస్ (పార్లమెంటు) సభ్యుడు యాండీ ఓగిల్స్ దిగువ సభలో ఇటీవలే సంయుక్త తీర్మానం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇది ఆమోదం పొందితే డొనాల్డ్ ట్రంప్ మూడుసార్లు అధ్యక్ష పదవికి ఎన్నిక కావడానికి వీలు కలుగుతుంది.

## సన్నగిల్లుతున్న రక్షణ సిబ్బంది ఆశలు

మండలే: మయన్మార్, థాయిలాండ్ లలో భారీ భూకంపం దాటికి 1,700 మంది మరణించి ఉంటారని అంచనా. అనేక ప్రాంతాల్లో సహాయక చర్యలు క్లిష్టంగా మారాయి. మయన్మార్ లోని మండలే అను ప్రాంతంలో శిథిలాల కింద చిక్కుకున్న వారిని ప్రాణాలతో బయటపడేయాలనే రక్షణ సిబ్బంది ఆశలు సన్నగిల్లుతున్నాయి. అనేక మంది నిర్వాసితులు రాత్రి బహిరంగ ప్రదేశంలో నిద్రపోయారు. సోమవారం తెల్లవారుజామున 1.7 మిలియన్లకు పైగా జనాభా ఉన్న మధ్య మయన్మార్ నగరంలో పరిస్థితులు కష్టంగా ఉన్నప్పటికీ సహాయక చర్యలు అంత చురుగ్గా లేవు. దీనికి కారణం ఆ ప్రాంతంలో అధిక ఉష్ణోగ్రతలు అని తెలుస్తోంది. తీవ్ర ఎండలు కారణంగా రెస్క్యూ కార్మికులను అలసిపోతున్నారని, మృతదేహాలు వేగంగా కుళ్ళిపోవడంతో గుర్తించడం క్లిష్టంగా మారిందని తెలిపారు. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ చేరుకునే అవకాశం ఉంది. ఆదివారం సాయంత్రం మయన్మార్‌లోని రెండవ అతిపెద్ద నగరంలో కూలిపోయిన అపార్ట్‌మెంట్ బ్లాక్‌లో శిథిలాల కింద చిక్కుకున్న గర్భిణీ స్త్రీ ప్రాణాలను కాపాడలేకపోవడంతో నిరుత్సాహానికి గురైయ్యారు. దాదాపు 55 గంటలకు పైగా రక్షణ చర్యలు చేపట్టి ఆమె కాలును తొలగించి ఆమెను బయటకు తీశారు. అయితే తరువాత ఆమె మృతి చెందింది. ముస్లిం ఆరాధకులు సోమవారం ఉదయం నగరంలోని ధ్వంసమైన మసీదు దగ్గర ఇస్లామిక్ ఉపవాస మాసం రంజాన్ తర్వాత వచ్చే సెలవుదినం అయిన ఈద్ అల్–ఫితర్ యొక్క మొదటి ప్రార్థనలు చేశారు. వందలాది మంది బాధితుల అంత్యక్రియలు సోమవారం కూడా జరుగుతాయని భావిస్తున్నారు.

## భారత్ మరోసారి సాయం..

### మయన్మార్‌కు 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది!

మయన్మార్, థాయ్‌లాండ్‌లను శుక్రవారం నాడు రెండు భారీ భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. ఈ ప్రకృతి విపత్తు కారణంగా మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. అంతేకాక.. అక్కడి ప్రజల జీవనవిధానం అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటివరకు మయన్మార్‌లో 1000 మందికి పైగా మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రకృతి విపత్తుతో అల్లాడిపోతున్న ఆ దేశానికి సాయం చేసేందుకు మరోసారి భారత్ ముందుకొచ్చింది. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని అక్కడికి పంపనుంది. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు వెల్లడించారు.

మరికొన్ని గంటల్లో 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది అక్కడికి బయలుదేరనున్నారు" అని సీనియర్ అధికారి ఒకరు మీడియాకు తెలిపారు. కాగా.. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 4.2 తీవ్రతతో మయన్మార్‌లోని భూమి కంపించినట్లు అధికారులు వెల్లడించారు. మయన్మార్‌కు సాయం అందించేందుకు భారత్ సిద్ధమైంది. ఈవిషయంపై సమావేశమై చర్చించారు. సహాయక చర్యల్లో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. ఈక్రమంలోనే బాధిత దేశానికి భారత్ ఆపన్నహస్తం అందిస్తోంది. ఇప్పటికే ఆపరేషన్ బ్రహ్మ కింద మయన్మార్‌కు 15 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు, స్లీపింగ్ బ్యాగులు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది. భూకంపం కారణంగా వెయ్యి మందికి పైగా చనిపోయారు. మరో 2 వేల మందికి పైగా ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. ఈ విపత్తు కారణంగా మృతుల సంఖ్య 10వేలు దాటే అవకాశం ఉందని అమెరికా ఏజెన్సీ హెచ్చరించింది. ఈనేపథ్యంలోనే మరోసారి మయన్మార్‌ను ఆదుకునేందుకు సిద్ధమైన భారత్.. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని అక్కడి సహాయక చర్యల్లో భాగం చేయనుంది.అమెరికా, ఇండోనేషియా, చైనా కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి. ప్రభావిత దేశాలకు సహాయక సామగ్రి పంపుతున్నామని ఐక్యరాజ్యసమితి జనరల్ సెక్రటరీ ఆంటోనియో–గుటెరస్ వెల్లడించారు. మరోవైపు మయన్మార్‌లోని పరిస్థితిపై స్పందించిన ప్రధాని నరేంద్ర మోడీ 'ఎక్స్' వేదికగా ఆందోళన వ్యక్తంచేశారు. మృతులకు సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. ఈ క్లిష్ట సమయంలో మయన్మార్‌కు భారత్ అండగా ఉంటుంది. మానవతా సాయం, సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని తరలించాం. బాధిత దేశానికి మేము అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు. మయన్మార్ సీనియర్ జనరల్ మిన్ అంగ్ హ్లైంగ్‌తో ఈ విషయంపై మాట్లాడాను. అక్కడి పరిస్థితిని భారత్ ప్రభుత్వం తెలుసుకుంది. ఈ ఘటనపై విచారం వ్యక్తంచేస్తున్నాం అని ప్రధాని మోడీ అన్నారు.

## వారంలోపు మూతపడనున్న గాజాలో బేకరీలు

గాజా స్ట్రిప్ : ఇజ్రాయిల్ ఆహారం, పంపిణీని అడ్డుకోవడంతో గాజాలో బేకరీలు వారంలోపు మూతపడే అవకాశం ఉందని ఐక్యరాజ్యసమితి (యుఎన్) ఆదివారం పేర్కొంది. బేకరీల్లో పిండి మంగళవారం వరకు రోజుకు 8,00,000 మందికి బ్రెడ్ ఉత్పత్తి చేయడానికి సరిపోతుందని ప్రపంచ ఆహార కార్యక్రమం (డబ్ల్యుఎఫ్‌పి) హెచ్చరించింది. మొత్తంగా ఆహార సరఫరా గరిష్టంగా రెండువారాల వరకు ఉంటుందని తెలిపింది. చివరి ప్రయత్నంగా 4,15,000 మందికి బలవర్ధకమైన పోషక బిస్కెట్లు అత్యవసర నిల్వలను కలిగి ఉందని తెలిపింది.గాజాలో ఆహార పంపిణీని సంస్థలు సగానికి తగ్గించాయని, మార్కెట్లలో చాలా కూరగాయలు ఖాళీ అయ్యాయని తెలిపింది.

ఇజ్రాయిల్ బాంబు దాడులతో సహాయసిబ్బంది వీధుల్లోకి వెళ్లలేకపోతున్నారని వెల్లడించింది.గత నాలుగు వారాలుగా, ఇజ్రాయిల్ గాజా స్ట్రిప్‌ఓని రెండు మిలియన్లకుపైగా పాలస్తీనియన్లకు ఆహారం, ఇంధనం, మందులు ఇతర సామగ్రిని నిలిపివేసింది. హమాస్‌కు వ్యతిరేకంగా 17 నెలలుగా చేస్తున్న దాడిలో ఇది అతిపెద్ద దిగ్బంధం,

ముగిసే సూచనలు లేవని విశ్లేషకులు పేర్కొంటున్నారు.తీవ్రమైన ఆకలి, పోషకారలోపం పెరిగే అవకాశం ఉందని సహాయ సిబ్బంది హెచ్చరించింది. సహాయ చర్యలను పునరుద్ధరించబడకపోతే ఆహారం అయిపోతుందని పేర్కొంది. ఇజ్రాయిల్ గాజాలో స్థానిక ఆహార ఉత్పత్తిని నాశనం చేసిందని తెలిపింది. తాము పూర్తిగా సాయంపైనే ఆధారపడి ఉన్నామని ముగ్గురు పిల్లల తల్లి షోరూఖ్ షమ్లుఖ్ పేర్కొన్నారు. ఉత్తర గాజాలోని జబాలియాలోని యుఎన్ పంపిణీ కేంద్రం నుండి తన కుటుంబానికి నెలవారీ సాయం సేకరిస్తామని అన్నారు. ఇవి మూసివేస్తే.. తమకు ఆహారం ఎవరు అందిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు.

## కాశ్మీర్‌కు వందే భారత్ రైలు

జమ్మూ: కాత్రా నుండి కాశ్మీర్‌కు మొదటి వందే భారత్ రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏప్రిల్ 19న జెండా ఊపి ప్రారంభించనున్నారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ జమ్మూలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలిపారు. ఈ రైలు ద్వారా 272 కిలోమీటర్ల ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైలు లింక్ ప్రాజెక్ట్ పూర్తి కానుంది. జమ్మూ రైల్వే స్టేషన్ పునరుద్ధరణలో ఉన్నందున జమ్మూ–కాత్రా–శ్రీనగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ మొదట కాత్రా నుండి నడుస్తుంది. అధికారుల ప్రకారం, రైలు లింక్ ప్రాజెక్ట్ గత నెలలో పూర్తయింది. కాట్రా–బారాముల్లా మార్గంలో రైలు ట్రయల్ రన్‌లు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. జనవరిలో కాట్రా – కాశ్మీర్ మధ్య రైలు సేవను రైల్వే భద్రతా కమిషనర్ ఆమోదించారని వారు తెలిపారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ జమ్మూ – శ్రీనగర్ మధ్య ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుందని, ఈ ప్రాంతానికి ఆధునికంగా, సమర్థవంతమైన రైలు సేవను అందిస్తుందని వారు తెలిపారు. ఈ రైలు ప్రారంభంతో కాశ్మీర్‌కు ప్రత్యక్ష రైలు కనెక్టివిటీ కోసం చాలా కాలంగా ఉన్న డిమాండ్ నెరవేరుతుంది. ప్రస్తుతం, లోయలోని సంగల్దాన్, బారాముల్లా మధ్య మరియు కాట్రా నుండి దేశవ్యాప్తంగా ఉన్న గమ్యస్థానాలకు మాత్రమే రైలు సేవలు నడుస్తున్నాయి. కాశ్మీర్‌ను రైలు ద్వారా అనుసంధానించే ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 1997లో ప్రారంభమైంది. అయితే భౌగోళిక మరియు వాతావరణ సవాళ్ల కారణంగా అనేక జాప్యాలను ఎదుర్కొన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టులో మొత్తం 119 కి.మీ.ల విస్తీర్ణంలో 38 సొరంగాలు ఉన్నాయి. వాటిలో అతి పొడవైనది 12.75 కి.మీ. పొడవైన టన్నెల్ %ు%–49. ఇది దేశంలోనే అతి పొడవైన రవాణా సొరంగం కూడా. ఈ ప్రాజెక్టులో 927 వంతెనలు కూడా ఉన్నాయి. ఇవి కలిపి 13 కి.మీ. పొడవును కలిగి ఉన్నాయి. వాటిలో ఐకానిక్ చీనాబ్ వంతెన ఉంది. దీని మొత్తం పొడవు 1,315 మీటర్లు, 467 మీటర్ల ఆర్చ్ స్పాన్ కలిగి ఉంది. నదీ గర్భం నుండి 359 మీటర్ల ఎత్తులో ఉంది. ఐఫెల్ టవర్ కంటే 35 మీటర్ల ఎత్తులో ఉండటంతో ఇది ప్రపంచంలోనే ఎత్తైన ఆర్చ్ రైల్వే వంతెనగా అవతరిస్తుంది.

## చైనాలో ప్రకంపనలు..

### ఆస్పత్రిలో చిన్నారులను కాపాడిన సిబ్బంది

చైనా : మయన్మార్ భూకంపం ప్రభావం పొరుగు దేశాలైన థాయిలాండ్, చైనా, భారత్, వియత్నాం, బంగ్లాదేశ్‌లపైనా పడింది. కాగా చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లోని ఓ పిల్లల ఆస్పత్రిలో ఒక్కసారిగా భారీ ప్రకంపనలు వచ్చాయి. ఆ సమయంలో నవజాత శిశువుల వార్డులో ఆరుగురు చిన్నారులు ఉన్నారు. ప్రకంపనలు తీవ్రం అవుతున్నా.. సిబ్బంది అక్కడి నుంచి భయంతో పారిపోకుండా శిశువులను కాపాడడానికి ప్రయత్నించారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రకంపనల తీవ్రతతో ఆ వార్డులోని బేబీ బెడ్‌లు చెల్లాచెదురయ్యాయి. అక్కడే ఉన్న సిబ్బందిలో ఒకరు నేలపై కూర్చుని ఒక చేత్తో శిశువును ఎత్తుకుని.. మరో చేత్తో ఇతర బెడ్లనుంచి చిన్నారులు పడిపోకుండా జాగ్రత్తపడ్డారు. అదే సమయంలో మరో నర్స్.. అటు ఇటు కదులుతున్న బేబీ బెడ్లను పట్టుకుని ఉండిపోయారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి చిన్నారులను కాపాడడానికి వారు చేసిన ప్రయత్నంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## అణు ఒప్పందంపై ప్రత్యక్ష చర్చలకు తిరస్కరణ

టెహ్రాన్: అణు ఒప్పందంపై అగ్రరాజ్యంతో ప్రత్యక్ష చర్చల ఆహ్వానాన్ని తిరస్కరిస్తున్నట్టు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ వెల్లడించారు. దీంతో ట్రంప్ లేఖపై టెహ్రాన్ ఏలా స్పందిస్తుందన్న దానిపై అధికారికంగా స్పష్టత వచ్చింది. ఇరాన్‌తో చర్చలకు సిద్ధంగా ఉన్నట్టు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించాక, ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీకి లేఖ రాసినట్టు చెప్పారు. "రెండు పక్షాల మధ్య ప్రత్యక్ష చర్చల అవకాశాన్ని తిరస్కరించాం. అయితే.. పరోక్ష చర్చలకు దారులు తెరిచే ఉన్నాయి" అని పెజెష్కియాన్ తెలిపారు. ఇటీవల ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘీ సైతం పరోక్ష చర్చలకు మార్గం తెరిచే ఉందని వ్యాఖ్యానించారు. తమ దేశం విషయంలో ప్రత్యర్థుల వైఖరిలో మార్పు రానంతవరకు ప్రత్యక్ష చర్చలకు అవకాశం లేదని తేల్చి చెప్పారు. అయితే, ట్రంప్ పరోక్ష చర్చలకు అంగీకరిస్తా రా? అనేదానిపై స్పష్టత రావాల్సి ఉంది. ట్రంప్ మొదటి హయాంలో టెహ్రాన్‌తో సంబంధాలు అంతంతమాత్రంగానే సాగాయి. ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే 2018లో అణు ఒప్పందం నుంచి అమెరికా వైదొలిగింది. అప్పటినుంచి అనేక ఏండ్లుగా పరోక్ష చర్చలు విఫలమయ్యాయి.ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేసుకోకుండా నిలువరించేందుకు అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే మరోసారి అణు ఒప్పందం కుదుర్చుకోడానికి ట్రంప్ ఇటీవల సంసిద్ధత వ్యక్తం చేశారు. "టెహ్రాన్ ముందు రెండు మార్గాలున్నాయి. సైనిక శక్తి, లేదా ఒప్పందం చేసుకోవడం. ఒప్పందానికే నేను ప్రాధాన్యం ఇస్తా. ఎందుకంటే ఆ దేశాన్ని దెబ్బతీయాలనుకోవడం లేదు. చర్చలకు వస్తారని ఆశిస్తున్నా. అలా చేయడమే వారికి ప్రయోజనకరం" అని ట్రంప్ పేర్కొన్నారు. కాగా ఒప్పందం కుదుర్చుకోకపోతే.. బాంబు దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు హెచ్చరించారు.

## 50 మంది మావోయిస్టులు లొంగుబాటు

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా బీజాపూర్ లో 50 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరితోపాటు మావోయిస్టులలో కీలక నేత రవీంద్ర కరం సైతం లొంగిపోయినట్టు తెలుస్తోంది. ఈయన పై రూ.8లక్షల రివార్డు ఉంది. మరో ఇద్దరూ కీలక మావోయిస్టులు రాకేశ్, రోషిణి పై రూ.8లక్షల చొప్పున రివార్డు ఉంది. మొత్తం 13 మంది మావోయిస్టులపై దాదాపు రూ.60 లక్షల రివార్డు ఉన్నట్టు సమాచారం. బీజాపూర్ సీఆర్పీఎఫ్ డీఐజీ దేవేంద్ర నేగీ ఎదుట వీరంతా లొంగిపోయారు. పీఎల్‌జీఏ బెటాలియన్ నంబరు–1కు చెందిన ఒకరు, కంపెనీ నంబరు–2 నుంచి నలుగురు, కంపెనీ నంబరు–7 నుంచి ఒకరు,

నేషనల్ పార్క్ కుతుల్ ఏరియా కమిటీ ప్లాటూన్ నంబరు–2 నుంచి ఇద్దరు సభ్యులు, పార్టీ ఇతర విభాగాలకు చెందిన వారు లొంగిపోయిన వారిలో ఉన్నారు. ఇందులో 14 మందిపై రూ.68 లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. తక్షణ సాయంగా రూ.25వేల చొప్పున చెక్కులను వారికి అందించారు. ఇది ప్రభుత్వ పునరావాస విధానంతో పాటు భద్రతా బలగాల విజయమని బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ పేర్కొన్నారు. వీరంతా గంగలూరు, బీజాపూర్ జిల్లాలో బాసగూడ పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో పని చేస్తున్నారని అంటున్నారు. మావోయిస్టులకు కంచుకోటగా ఉన్న ఈ ప్రాంతంలో 50 మంది లొంగిపోవడం ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్టైందని చెబుతున్నారు. వచ్చే ఏడాది మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టు పార్టీని కూకటి వేళ్లతో సహా పెకలించి వేస్తామని హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఇందులో భాగంలో ఆపరేషన్ కగర్ ను తెరపైకి తీసుకొచ్చారు. మావోయిస్టు ఏరివేతను కొనసాగించారు. గత ఏడాదిలో ప్రారంభమైన ఏరివేతను కొనిసాగించారు.

## మంటల్లో కాలిపోయిన పుతిన్ లగ్జరీ కారు..

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వినియోగించే అత్యంత ఖరీదైన లిమోజీన్ కారు అగ్ని ప్రమాదంలో కాలిపోవడం తీవ్ర కలకలం రేపింది. మాస్కోలో చోటు చేసుకున్న ఈ ఘటన అధ్యక్షుడి భద్రతపై పలు అనుమానాలను కలిగిస్తోంది. పుతిన్‌పై హత్యా ప్రయత్నం జరిగిందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సంఘటన ప్రపంచ దేశాధినేతలను ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. రష్యా మీడియా కథనాల ప్రకారం.. మాస్కోలోని లుబ్యాంకాలో ఉన్న జాతీయ భద్రతా సర్వీస్ ప్రధాన కార్యాలయం వద్ద ఈ నెల 29న తొలుత పేలుడు సంభవించింది. ఆ తర్వాత అధ్యక్షుడు పుతిన్ ఉపయోగించే అరస్ లిమోజీన్ కారు మంటల్లో చిక్కుకుంది. అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపు సమీపంలోని రెస్టారెంట్ సిబ్బంది కారుకు అంటుకున్న మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. ఇంజిన్ నుంచి వచ్చిన మంటలు కారు మొత్తానికి వ్యాపించడంతో పూర్తిగా దగ్ధమైంది. ఈ సందర్భంగా భారీగా పొగ వ్యాపించింది. ఈ దృశ్యాలన్నీ అక్కడి సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డయ్యాయి. అయితే, ఈ పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని రష్యన్ మీడియా వెల్లడించింది. ఈ ఘటనపై ప్రెసిడెన్షియల్ ఎస్టేట్ డిపార్ట్‌మెంట్ దర్యాప్తు చేస్తోంది.

## త్వరలో భారీ సుంకాల ప్రణాళికను ప్రకటిస్తా

ఎయిర్ ఫోర్స్ వన్: భారీ సుంకాల ప్రణాళికను బుధవారం నాడు ఆవిష్కరిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీనిని ఆయన "విముక్తి దినోత్సవం" గా పేర్కొన్నారు. 10 నుండి 15 దేశాలకు పరిమితం కాకుండా అన్ని దేశాలకు పరస్పర సుంకాలు ఈ ప్రణాళికలో ప్రకటించనున్నట్లు ఎయిర్ ఫోర్స్ వన్‌లో విలేకరులతో తెలిపారు. చైనా నుండి వచ్చే అన్ని వస్తువులపై సుంకాలను పెంచడంతో పాటు, అల్యూమినియం, ఉక్కు మరియు ఆటోలపై ఆయన ఇప్పటికే సుంకాలను విధించారు. అమెరికా ఎగుమతులపై రుసుములు వసూలు చేసే దేశాలపై పరస్పర సుంకాల సూట్‌ను విధిస్తానని, ఆ దేశాల సుంకాలకు అనుగుణంగా ఉంటామని హామీ ఇస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. యుఎస్ వాణిజ్య అధికారులను దేశం వారీగా వెళ్లి, తగిన ప్రతి–చర్యల జాబితాను రూపొందించాలని ఆదేశిస్తూ ఫిబ్రవరిలో ట్రంప్ ఒక మెమోరాండంపై సంతకం చేశారు.

# చక్కని ఆరోగ్యం

## వేసవికాలంలో తాటి ముంజలు మనకు ఎలా సహాయపడతాయో తెలుసా..?

వేసవికాలంలో తాటి ముంజలకు చాలా డిమాండ్ ఉంటుంది. ఎందుకంటే వేసవి కాలంలో ఉండే వేడికి మన శరీరం తట్టుకోవాలి అంటే, తప్పకుండా తాటి ముంజలు తినాల్సి ఉంటుంది. అందుకే తాటిముంజలను "ఐస్ ఆపిల్స్" అని కూడా అంటారు. అందుకనే ఈ వేసవి కాలంలో పుచ్చకాయ తో పాటు తాటి ముంజలు ఎక్కువగా తినడానికి ఆసక్తి చూపిస్తుంటారు. వీటిని తినడం వల్ల శరీరం డీహైడ్రేట్ నుండి తప్పించుకుంటుంది. అలాగే శరీరానికి కావలసిన నీరు అంది అలసట లేకుండా చేస్తుంది. తాటి ముంజలలో విటమిన్ ఏ, విటమిన్ డి,విటమిన్ సి, ఐరన్, క్యాల్షియం తోపాటు బి-కాంప్లెక్స్,నియాసిన్, రైబోఫ్లేవిన్, థయామిన్, జింక్, ఫాస్ఫరస్,పొటాషియం తదితర పోషకాలు కూడా ఉంటాయి. అంతేకాకుండా కాలేయ సంబంధిత వ్యాధులను కూడా నయం చేస్తుంది. తాటి ముంజలలో పొటాషియం ఎక్కువగా ఉండడం వల్ల మన శరీరంలో ఏర్పడే వ్యర్థపదార్థాలు తొందరగా బయటకు వెళ్తాయి..



అయితే తాటి ముంజల పైన తొక్క తీయకుండా అలాగే తినాలి. ఎందుకంటే వాటిలోని మన శరీరానికి కావలసిన ఎన్నో పోషకాలు ఉంటాయి. జీర్ణక్రియ సమస్యలతో బాధపడుతున్న వారికి తాటి ముంజలు ఎంతగానో సహాయపడతాయి. అధిక బరువును అదుపులో ఉంచుకోవడానికి కూడా సహాయపడతాయి. పిల్లలకు, వృద్ధులకు వేడి తాపాన్ని తట్టుకోవడానికి ఈ తాటి ముంజలు ఎంతగానో ఉపకరిస్తాయి.. అంతేకాకుండా బీపీని అదుపులో ఉంచి,కొవ్వును తగ్గిస్తుంది. ఎముకలు బలంగా మారడానికి, వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించుకోవడానికి తాటి ముంజలు చాలా మంచివి. అలాగే రొమ్ము క్యాన్సర్ కు కారణం అయ్యే పెట్రో కెమికల్స్ ను నిర్మూలిస్తుంది. కడుపులో మంట, అజీర్తి,ఎసిడిటీ సమస్యలను కూడా ఈ తాటి ముంజలు దూరం చేస్తాయి.. ఖరీదు తక్కువ.. ప్రయోజనాలు ఎక్కువ.. కాబట్టి ప్రతి ఒక్కరు వీటిని ఆనందం గా,ఎంజాయ్ చేస్తూ, తింటూ ఈ వేసవి తాపాన్ని తీర్చుకునేందుకు వీలుగా ఉంటుంది. కాబట్టి తాటి ముంజలు కేవలం పల్లెల్లోనే కాకుండా ఇప్పుడు పట్టణాల్లో కూడా అమ్ముతున్నారు. వీలైనంతవరకు తాటి ముంజలు తొక్కతో సహా తినడానికి ప్రయత్నించండి.

## చాక్లెట్ తో అందం ఆరోగ్యం..?

చాక్లెట్ అంటే ఇష్టపడని వారు ఈ భూమ్మీద ఎవరైనా ఉంటారా? ఒక చిన్న చాక్లెట్ ముక్క నోట్లో కరిగిపోతే చాలు మూడ్ ఎంత బాగాలేకపోయినా అంతా ఇట్టే సెట్ అయిపోతుంది. అంతేనా దీన్ని తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. జ్ఞాపకశక్తిని పెంచడం, కంటిచూపును మెరుగ్గా చేయడం, రక్తపోటును తగ్గించడం వంటివి చేయడమే కాదు ఇది అందాన్ని పెంపొందించేందుకు ఎంతో సాయపడుతుంది. చాక్లెట్‌లో విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి.ఇవి చర్మకణాల రిపేర్‌లో తోడ్పడి చర్మం అందంగా, మృదువుగా మారేలా చేస్తాయి. రోజూ చాక్లెట్ తినడం వల్ల మీ ఆరోగ్యానికి, అందానికి ఎంతో ప్రయోజనం ఉంటుందని చెబితే మీరు నమ్ముతారా? చాలామంది ఈ మాట వింటే నవ్వుకుంటారు. కానీ ఇది నిజంగా నిజం. అయితే పూర్తిగా చాక్లెట్ బార్ మొత్తం లాగించేస్తే కాదనుకోండి. రోజుకో చిన్న ముక్క తినడం మంచిదన్నమాట. ఎందుకంటే చాక్లెట్, కొకోవా, కొకోవా బటర్‌లలో ఎన్నో పోషకాలు నిండి ఉంటాయి. ఇవి మీ అందాన్ని, ఆరోగ్యాన్ని కాపాడతాయి. మరి, దీని వల్ల ఎలాంటి ప్రయోజనాలుంటాయో తెలుసుకుందాం రండి.చాక్లెట్ ద్వారా కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకునే ముందు మీరు తెలుసుకోవాల్సిన విషయం ఏంటంటే.. అన్ని రకాల చాక్లెట్లు మన ఆరోగ్యానికి మంచివి కావు. ప్రస్తుతం ఎక్కువగా లభించే చాక్లెట్లలో ఎక్కువ శాతం పాలు, పంచదార మాత్రమే ఉంటున్నాయి.దీని వల్ల ఆ చాక్లెట్లు మనలో కొవ్వును పెంచేందుకు తప్ప ఇంకెందుకూ ఉపయోగపడవు.

ఇప్పుడు మనం చెప్పుకోబోయే ఆరోగ్య ప్రయోజనాలన్నింటినీ కేవలం డార్క్ చాక్లెట్ మాత్రమే కలిగి ఉంటుంది.అందుకే కనీసం 70 శాతం మేరకు డార్క్ చాక్లెట్ ఉన్న బార్స్‌ని తీసుకోండి. చాక్లెట్ శాతం ఎంత ఎక్కువగా ఉంటే అది అంత ఆరోగ్యకరమన్నమాట. మామూలు చాక్లెట్‌లా దీన్ని తినడం అంత సులువేం కాదు. ఇది కాస్త చేదుగా కూడా ఉంటుంది. కానీ ఆరోగ్యం కోసం ఆ మాత్రం చేదు తినడం తప్పు కాదు.చాక్లెట్ వల్ల మన ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనం ఉంటుంది. అంతే కాదు ఇది మన చర్మం, జుట్టు, శరీరానికి కూడా ఎంతో ప్రయోజనకారి. చాక్లెట్ రక్త ప్రసరణను పెంచుతుంది. చర్మాన్ని మృదువుగా మారుస్తుంది. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. చాక్లెట్ మన చర్మానికి అవసరమైన ఎన్నో విటమిన్లు, మినరల్స్‌తో నిండి ఉంటుంది. క్యాల్షియం, ఐరన్‌తో పాటు విటమిన్ ఎ, బి1, సి, డి, ఇ విటమిన్లు కూడా ఇందులో ఉంటాయి. ప్రతి కొకోవా బీన్‌లోనూ ఎన్నో ట్యానిన్లు, ఫ్లేవనాయిడ్స్, పాలీఫినాల్స్ వంటివి నిండి ఉంటాయి. ఇందులో ఎన్నో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. జుట్టు పెరుగుదలను ప్రోత్సహించే కాపర్, జింక్, ఐరన్ వంటివన్నీ ఇందులో ఉంటాయి. అందుకే దీన్ని రోజూ చిన్న ముక్క తినడం వల్ల జుట్టు వేగంగా, ఆరోగ్యంగా పెరుగుతుంది. ఇవి చర్మాన్ని కూడా మరింత మృదువుగా మారుస్తాయి. ఇవే కాదు మూడ్ బాగాలేనప్పుడు చాక్లెట్ ముక్క తినడం వల్ల మూడ్ మెరుగు అవుతుందని ఎన్నో పరిశోధనలు తేల్చి చెప్పాయి. చాక్లెట్‌లో యాంటీఆక్సిడెంట్లతో పాటు కాస్త చక్కెర కూడా ఉంటుంది. ఇవన్నీ మెదడుపై పనిచేసి మన మూడ్‌ని మారుస్తాయి.



## పటిక బెల్లంతో ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో..?

పటికబెల్లం అంటే పిల్లలు చాలా ఇష్టంగా తింటారు. ఇది తియ్యటి రుచిని కలిగి ఉంటుంది. చెక్కర యొక్క శుద్ధి చేయబడని రూపమే ఈ పటికబెల్లం. దీన్ని వంటల్లోనూ మరియు వైద్య ప్రయోజనాల కోసం వాడతారు. పటికబెల్లం శరీరానికి చలువ చేస్తుంది, జీర్ణశక్తిని పెంచి దేహానికి బలాన్ని, వీర్యపుష్టిని ఇస్తుంది. వాత, పిత్త , కఫ దోషాల వల్ల కలిగే అనేక రోగాలకు ఔషధంగా పనిచేస్తుంది. అయితే తియ్యగా ఉందికదా అని ఎక్కువ తింటే మాత్రం మలబద్ధకం వస్తుంది. ఈ క్రమంలోనే పటిక బెల్లంతో మనకు కలిగే ఇతర ఉపయోగాలు ఏమిటోఇప్పుడు తెలుసుకుందాం. పటిక బెల్లం లో ఎస్సెన్షియల్ విటమిన్స్, మినరల్స్, ఎమైనో యాసిడ్స్ ఉన్నాయి. బీ12 అనే విటమిన్ ఎక్కువగా నాన్ వెజిటేరియన్ సోర్సెస్ నుండే లభిస్తుంది. ఆ విటమిన్ ఈ పటిక బెల్లం నుండి కూడా లభిస్తుంది. ఇది ఇంకా ఎందుకు పనికొస్తుందో చూద్దాం రండి.భోజనం చేసిన తరువాత మౌత్ వాష్ చేసుకోకపోతే లోపల ఉండే బ్యాక్టీరియా వల్ల నోరు వాసన వస్తుంది. భోజనం తరువాత పటిక బెల్లం కొంచెం చప్పరిస్తే శ్వాస తాజాగా ఉంటుంది. నోరు కూడా ఫ్రెష్ గా ఉంటుంది.జ్వరం వచ్చినా, గొంతులో జర్మ్స్ ఉన్నా దగ్గు వస్తుంది. పటిక బెల్లం లో ఉండే మెడిసినల్ ప్రాపర్టీస్ వలన ఇమ్మీడియెట్ గా దగ్గు తగ్గుతుంది. కొంచెం పటిక బెల్లం తీసుకుని నెమ్మదిగా చప్పరిస్తే దగ్గు నుండి రిలీఫ్ వస్తుంది.చల్లని వాతావరణం వల్ల రకరకాల హెల్త్ ప్రాబ్లమ్స్ వస్తాయి, అందులో గొంతు ఇబ్బందిగా మారడం కూడా ఒకటి.



పటిక బెల్లం ఇందుకు బాగా పని చేస్తుంది. కొద్దిగా పటిక బెల్లాన్ని మిరియాల పొడి, నెయ్యి తో కలిపి రాత్రి పూట తీసుకోండి.హిమోగ్లోబిన్ తక్కువగా ఉంటే ఎనీమియ, చర్మం పాలిపోవడం, డిజ్జీనెస్, నీరసం, నిస్త్రాణ వంటి వాటితో సఫర్ అవుతారు. పటిక బెల్లం హిమోగ్లోబిన్ లెవెల్స్ పెచడమే కాదు, బాడీలో బ్లడ్ సర్క్యులేషన్ ని రీజెనరేట్ చేస్తుంది కూడా.నోరు ఫ్రెష్ గా ఉండడానికే కాదు పటిక బెల్లం అరుగుదలకి కూడా హెల్ప్ చేస్తుంది. కొద్దిగా సోంపు గింజలతో కలిపి తీసుకుంటే అందులో ఉండే డైజెస్టివ్ ప్రాపర్టీస్ అరుగుదలకి హెల్ప్ చేస్తాయి. భోజనం తరువాత కొద్దిగా పటిక బెల్లం తీసుకునే అలవాటు చేసుకోండి. ముక్కులో నుండి రక్తం కారడాన్ని కూడా పటిక బెల్లం ఆపుతుందంటే కొద్దిగా ఆశ్చర్యం గానే ఉంటుంది. ముక్కు లో నుండి రక్తం కారుతున్నప్పుడు కొద్దిగా పటిక బెల్లన్ని నీటితో కలిపి తీసుకుంటే వెంటనే రిలీఫ్ వస్తుంది.పటిక బెల్లం మెదడుకి బాగా మేలు చేస్తుంది. జ్ఞాపక శక్తిని పెంచుతుంది. మెంటల్ ఫెటీగ్ ని దూరం చేస్తుంది. రాత్రి నిద్రకి ముందు పటిక బెల్లాన్ని కొద్దిగా వెచ్చని పాలలో కలుపుకుని తాగండి. ఇలా చేస్తే మెమరీ బాగా పెరుగుతుంది. పటిక బెల్లం బాలింతలకి పాలు పడేలా చేస్తుంది. ఇది యాంటీ డిప్రెసెంట్ గా కూడా పని చేస్తుంది. ఇందులో తీపి తక్కువ, తల్లికి దీని వల్ల ఎలాంటీ హానీ ఉండదు.


## నిత్యం బెండకాయను ఆహారంగా తీసుకుంటే ఏమవుతుందో తెలుసా...!!

సాధారణంగా మనకు నిత్యం అందుబాటులో ఉండే కూరగాయల్లో బెండకాయ కూడా ఒకటి. బెండకాయలను ఆంగ్లంలో లేడీఫింగర్ లేదా ఓక్రా అని కూడా పిలుస్తారు. బెండకాయను ఎక్కువమంది ఫ్రై చేసుకుని తినటానికి ఇష్టపడతారు. అయితే సాంబారు, పచ్చడి,మసాలా కూరలు ఇలా పలురకాల వంటకాల్లో బెండకాయలను విరివిగా ఉపయోగించవచ్చు. ఇందులో ప్రధానంగా థయామిన్, రిబోఫ్లోవిన్, నియాసిన్, ఏ, సి, ఈ, కె విటమిన్లు పుష్కలంగా లభిస్తాయి. బెండకాయను ప్రతి రోజూ ఆహారంగా తీసుకోవడం వల్ల మన శరీర పెరుగుదలకు అవసరమైన కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ఫాస్ఫరస్, పొటాషియం, జింక్ , ఫైబర్ వంటి పోషక విలువలు సమృద్ధిగా లభించి నిత్యం ఆరోగ్యవంతంగా జీవించడానికి సహాయపడతాయి.బెండకాయలు తింటే జ్ఞాపకశక్తి పెరుగుతుందని, లెక్కలు బాగా వస్తాయి అని మన పెద్దలు తరచూ అనడం మనం వినే ఉంటాం. బెండకాయలో ఉన్న పోషక విలువలను మన పెద్దలు ఆనాడే గ్రహించారు కాబట్టి ఇలా అన్నారేమో. అయితే బెండకాయ ప్రతి రోజూ ఆహారంగా తీసుకోమని కొందరు వైద్యులు, న్యూట్రీషియన్స్ కూడా సూచించడం జరుగుతుంది. బెండకాయలను ఆహారంగా తీసుకోవడం వల్ల కలిగే కొన్ని ఆరోగ్య ప్రయోజనాలను గురించి ఇప్పుడు తెలుసుకుందాం.



బెండకాయలు చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో సహాయపడుతాయి. తద్వారా రక్త ప్రసరణ వ్యవస్థ సక్రమంగా జరిగి బీపి, గుండె జబ్బు వంటి ప్రమాదకర వ్యాధుల నుంచి దూరంగా ఉండవచ్చు. బెండకాయలను తినడం వల్ల క్లోమగ్రంథిలో ఇన్సులిన్ ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది.తద్వారా శరీరం ఇన్సులిన్‌ను ఎక్కువగా గ్రహించి షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. బెండకాయలో సాల్యుబుల్ ఫైబర్స్ సమృద్ధిగా ఉండుట వలన దీనిని ఆహారంగా తీసుకుంటే కడుపు నిండిన భావన కలుగుతుంది దాంతో తక్కువ ఆహారాన్ని తీసుకుంటాం. తద్వారా బరువు తగ్గి ఆరోగ్యవంతంగా జీవించవచ్చు. బెండకాయలో పాలీఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉండుట వలన అలసట,నీరసం లేకుండా రోజంతా యాక్టివ్ గా ఉండేలా చేస్తాయి. బెండకాయలలో ఉండే విటమిన్ కె, ఎముకలు ఏర్పడటానికి మరియు రక్తం గడ్డకట్టడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా కాల్షియం శోషణలో కూడా సహాయం చేస్తుంది. ఇన్ని రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న బెండకాయను నిత్యం ఏదో రూపంలో ఆహారంగా తీసుకోవడం చాలా అవసరం అన్నది స్పష్టంగా తెలుస్తోంది.

## 'యాపిల్ ఫర్ కిడ్స్'సొల్యూషన్స్ టు పేరేంట్స్




ప్రజెంట్ టెక్ ఎరాలో చిల్డ్రన్స్ వద్ద ఐఫోన్, ఐప్యాడ్ లేదా ఆపిల్ వాచ్ ఉండటం సహజం. అయితే చిన్నారులకు మొబైల్ ఇవ్వడంతోనే పేరేంట్స్ బాధ్యత తీరిపోదు. మొబైల్‌లో పిల్లలు ఏం చూస్తున్నారు, ఎలాంటి కంటెంట్ వెతుకుతున్నారు అనే విషయాన్ని కూడా మానిటర్ చేయాలి. అంతేకాదు ఇంటర్నెట్ ఓపెన్ చేస్తే..పిల్లల్ని తప్పుదోవ పట్టించే ఎన్నో వెబ్‌సైట్స్, వీడియోలు ఉంటాయి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఈ సమస్యలకు చెక్ పెట్టడంతో పాటు మొబైల్ వాడకంపై పరిమితులు విధించడంపై తల్లిదండ్రులు, సంరక్షకులకు సహాయపడటానికి 'యాపిల్' సంస్థ పిల్లల కోసం ప్రత్యేక వెబ్‌సైట్ ప్రారంభించింది.

కొవిడ్ తర్వాత చాలామంది పిల్లలు ఆన్‌లైన్ లెస్సన్స్ నేర్చుకోవడం కామన్‌గా మారిపోయింది. ఈ నేపథ్యంలో పిల్లలకు తగిన గైడ్‌లైన్స్, టిప్స్ అందించడానికి యాపిల్ 'యాపిల్ ఫర్ కిడ్స్' అనే వెబ్‌సైట్ తీసుకొచ్చింది. ఇందులో భాగంగా ముందుగా 'ఫ్యామిలీ షేరింగ్' ఫీచర్ సెటప్ చేసుకోవాలి. ఇందుకుగానూ ప్రతి వ్యక్తికి వారి సొంత యాపిల్ ఐడీ అవసరం. ఫ్యామిలీ ఆర్గనైజర్, తమ పిల్లల కోసం యాపిల్ ఐడీలను క్రియేట్ చేయాలి. ఆ తర్వాత చైల్డ్స్ డివైజ్ సెటప్ చేయాలి. చిన్నారులు యాపిల్ ఐడీతో ఆపిల్ పరికరాలకు సైన్ ఇన్ అవ్వడానికి, పాస్‌కోడ్‌ను క్రియేట్ చేయాలి. 'యాపిల్ ఫర్ కిడ్స్' పేజీలో ఐఫోన్ లేని కుటుంబ సభ్యుల కోసం ఆపిల్ వాచ్‌ను ఎలా సెటప్ చేయాలో కూడా యాపిల్ వివరిస్తుంది. పిల్లల కార్యకలాపాలను ఎలా ట్రాక్ చేయాలో పరిమితులను నిర్ణయించడం ఎలానో, వినియోగాన్ని పర్యవేక్షించడం వంటి విషయాలకు సంబంధించిన ఆరు టిప్స్ యాపిల్ ఫర్ కిడ్స్ పేరేంట్స్‌కు అందిస్తోంది.

అప్రూవ్ పర్చేసెస్ విత్ ఆస్క్ టు బై

పిల్లలు ఆన్‌లైన్‌లో ఏవైనా వస్తువులు కొనుగోలు చేయాలంటే ముందు కుటుంబ సభ్యుల అనుమతి తప్పనిసరి.

లోకేట్ మిస్సింగ్ డివైజ్ విత్ ఫైండ్ మై

ఐఫోన్ డివైజ్‌లో 'ఫైండ్ మై' ఆన్ చేయాలి. దీని వల్ల ఒకవేళ పిల్లలు తమ ఐఫోన్‌ను పోగొట్టుకున్నా, ఎక్కడైనా పడేసినా అదెక్కడ ఉందో తెలుసుకోవడానికి మ్యాప్‌లో చూడొచ్చు. ఒకవేళ ఇంటి పరిసర ప్రాంతాల్లోనే ఉంటే..సౌండ్ ప్లే చేసి కనుగొనవచ్చు.

యూజ్ యాపిల్ క్యాష్ ఫ్యామిలీ

పిల్లలకు యాపిల్ పేలో క్యాష్ పంపిస్తే, ఖర్చు చేయాలనుకున్నా పేరేంట్స్ అనుమతి కావాలి. తద్వారా ఖర్చు నియంత్రణలో ఉండటంతో పాటు, ఎందుకోసం ఖర్చు చేస్తున్నారో కూడా తెలుస్తోంది.

ప్రివెంట్ ఇన్ యాప్ పర్చేస్

యాప్ స్టోర్స్ నుంచి అన్ ఆథరైజ్డ్ లేదా అన్ ఇంటెన్షనల్ పర్చేజెస్ చేయకుండా జాగ్రత్త పడొచ్చు.

సెట్ లిమిట్స్ విత్ స్క్రీన్ టైమ్


పిల్లలు డివైజెస్‌ను ఎలా ఉపయోగిస్తున్నారో గమనించొచ్చు. యాప్స్ లేదా యాప్స్ కేటగిరీస్ కోసం సమయ పరిమితులను సెట్ చేయొచ్చు. అంతేకాదు వారు కమ్యూనికేషన్ కూడా కంట్రోల్ చేయొచ్చు.

పేరెంటల్ కంట్రోల్స్ ఆన్ యువర్ చైల్డ్స్ డివైజ్

మొబైల్స్‌లో పిల్లలు చూసే ప్రతి విషయం పేరెంట్స్ నియంత్రణలో ఉంటుంది. పిల్లలు ఏ యాప్స్ ఉపయోగించవచ్చో, వారు ఏ కంటెంట్‌ను యాక్సెస్ చేయగలరో, సెట్టింగ్స్ మార్చకుండా కూడా నియంత్రించొచ్చు. స్క్రీన్ సమయాన్ని కూడా సెటప్ చేయొచ్చు.

## ఆకట్టుకునే అందమైన ముఖం కోసం ఈ పద్ధతులు పాటించండి....

అందమైన ఆకట్టుకునే సౌందర్యవంతమైన ముఖం కోసం ఈ గృహ చిట్కాలను పాటించండి.బాదం గింజలను తీసుకొని వాటిని నానబెట్టాలి. బాగా నానిన తర్వాత వాటి తొక్క తీసి గింజలను పేస్ట్‌లా తయారుచేయాలి. ఆపై కొద్దిగా పాలు కలిపి ముఖానికి, మెడకు రాసి పావుగంట ఆరనివ్వాలి. ఆ తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాల్సి ఉంటుంది.బాదం గింజల్లో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఇది చర్మానికి పోషణను అందిస్తుంది. అలాగే నిర్జీవంగా మారిన చర్మకణాలకు జీవం పోస్తుంది. పాలు చర్మాన్ని మాయిశ్చరైజ్ చేస్తాయి.టమాటాను తీసుకొని దాన్ని స్పూన్ సాయంతో మెత్తగా చేయాలి. దీనిలో కొద్దిగా చక్కెర కలిపి మిశ్రమంగా తయారుచేయాలి. దీన్ని ముఖానికి ఫేస్ ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. పది నిమిషాల తర్వాత చేతి వేళ్లను తడి చేసుకొని మసాజ్ చేసుకోవాలి. ఆ తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకొంటే సరిపోతుంది.ఇక టమాటాలో ఉన్న పోషకాలు, ఔషధ గుణాలు చర్మం పీహెచ్ విలువను క్రమబద్ధీకరిస్తాయి. చర్మం టోన్‌ను మెరుగుపరిచి ప్రకాశవంతంగా కనిపించేలా చేస్తాయి. దీనికి చక్కెరను కలిపి మసాజ్ చేసుకోవడం ద్వారా.. చర్మానికి రక్తప్రసరణ సక్రమంగా జరిగి చర్మం అందంగా మెరుస్తూ కనిపిస్తుంది.టేబుల్ స్పూన్ టమాటా గుజ్జులో టేబుల్ స్పూన్ పెరుగు వేసి మిశ్రమంగా తయారుచేయాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి పావుగంట పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకొంటే సరిపోతుంది.గంధపు చెక్కను రోజ్ వాటర్‌తో అరగదీసి.. దాన్ని ముఖానికి ఫేస్ ప్యాక్‌లా వేసుకోవాలి. బాగా ఆరిన తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకొంటే సరిపోతుంది. మీ దగ్గర గంధపు చెక్క లేకపోతే.. దానికి బదులుగా గంధపు పొడిని ఉపయోగించవచ్చు. గంధం పొడిలో సరిపడినంత రోజ్ వాటర్ కలిపి ముఖానికి మాస్క్‌లా వేసుకొంటే సరిపోతుంది. ఇక ఈ పద్ధతులు క్రమం తప్పకుండా పాటించండి.. ఆకట్టుకునే అందం మీ సొంతం అవుతుంది...



## రోజూ మెట్లు ఎక్కడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో తెలుసా..?



సాధారణంగా మెట్లు ఎక్కాలి అంటే అబ్బో మోకాలు నొప్పులు, కాళ్ళ నొప్పులు, అంటూ ఏదో ఒక సాకు చెప్పి తప్పించుకుంటూ ఉంటారు. ప్రస్తుతం లిఫ్టులు అందుబాటులోకి వచ్చిన తర్వాత, ఇక మెట్లు ఎక్కడాన్ని పూర్తిగా మానేశారు. అయితే మెట్లు ఎక్కడం వల్ల కూడా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అంటున్నారు నిపుణులు. ఆ ప్రయోజనాలేంటో ఇప్పుడు చదివి తెలుసుకుందాం.. రోజు మెట్లు ఎక్కడం, దిగడం లాంటివి చేయడం వల్ల అటు శరీరానికి, ఇటు శారీరక దృఢత్వానికి ఎంతో మంచిది అంటున్నారు నిపుణులు. అంతే కాకుండా శరీరంలో అనవసర క్యాలరీలు కరిగి, బరువు తగ్గడంతో పాటు గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది అంటున్నారు.. అయితే అటు ఆరోగ్యంగా ఇటు ఫిట్ గా ఉండాలి అంటే వారానికి మూడు నుంచి ఐదు రోజుల పాటు, కనీసం రోజుకు అరగంట పాటు మెట్లు ఎక్కడం, దిగడం లాంటి వ్యాయామం చేయాలి అంటున్నారు. అంతేకాకుండా మెట్లు ఎక్కి, దిగేటప్పుడు షూ వేసుకోవడం ఇంకా మంచిది. అయితే ఇవి మడమ భాగంలో మందంగా, మెత్తగా, ఫ్లెక్సిబుల్ గా ఉండే లాగా చూసుకోవాలి. శరీరంలోని కండరాలు దృఢంగా మారుతాయి. చాలామందికి తొడల భాగం బాగా లావుగా ఉండి, మిగతా భాగం సన్నగా ఉంటుంది. ఇలాంటి వారు కూడా రోజూ మెట్లెక్కి దిగడం వల్ల తొడ భాగంలో ఉన్న కొవ్వు ఇట్టే కరుగుతుంది.. ఇక మెట్లు ఎక్కడం, దిగడం లాంటివి చేయడం వల్ల గుండె కొట్టుకునే వేగం కూడా పెరుగుతుంది. తద్వారా రక్తప్రసరణ బాగా జరిగి గుండె ఆరోగ్యం మెరుగుపడే అవకాశం కూడా ఎక్కువ. కానీ మెట్లు ఎక్కి దిగేటప్పుడు కూడా పలు జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. బరువు తగ్గాలనుకునే వారు కూడా శరీరంలోని అనవసర క్యాలరీలను తగ్గించుకోవడానికి ఈ వ్యాయామం మంచిగా పని చేస్తుంది. మెట్లు ఎక్కడం వల్ల నిమిషానికి ఏడు క్యాలరీల వరకు ఖర్చు అవుతుందని ఒక అధ్యయనంలో వెల్లడైంది..

# సినిమా



## పెళ్లిపై త్రిష హింట్ ఇచ్చిందా


### ఆ పోస్ట్‌తో అందరిలో అనేక అనుమానాలు!

చెన్నై చంద్రం త్రిష ఇప్పటికి సింగిల్‌గానే ఉంది. ఆమె తోటి హీరోయిన్స్ అందరు పెళ్లి పీటలు ఎక్కుతుండగా, త్రిష మాత్రం ఆ ఊసే ఎత్తడం లేదు. కాకపోతే అప్పుడప్పుడు మాత్రం తాను పెళ్లి చేసుకోబోతున్నట్టుగా హింట్ ఇస్తుంది. సినిమాలు తప్పితే ఇతర విషయాల గురించి పెద్దగా పట్టించుకోని త్రిష గురించి అప్పుడప్పుడు అనేక ప్రచారాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా ఆమె పెళ్లి విషయంలో తరచూ ఏదో ఒక వార్త వినిపిస్తూనే ఉంటుంది. సోషల్ మీడియాలో ఆమె షేర్ చేసిన ఫొటోలు అభిమానులకి అనేక అనుమానాలు కలిగిస్తూ ఉంటాయి. త్రిష తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ట్రెడిషినల్ ఫొటో షేర్ చేసింది. అందులో ఆమె ఆకుపచ్చ రంగు చీర ధరించి, శారీ కలర్ కు మ్యాచింగ్ గా మెడలో నెక్లెస్, చేతికి ఉంగరం ధరించి అచ్చం అతిలోక సుందరిలా కనిపించింది. ఇక ఆ ఫొటోకి ‘ ప్రేమ ఎల్లప్పుడూ గెలుస్తుంది’ అని క్రేజీ క్యాప్షన్ ఇచ్చింది. త్రిష పోస్ట్‌తో అందరిలో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. ఆమె నిజంగా పెళ్లి చేసుకుంటుందా, ఆమె తన అభిమానులకి ఏం చెప్పాలని అనుకుంటుంది. త్రిష పెళ్లికి సమయం ఆసన్నమైందా అని అభిమానులు రకరకాలుగా ముచ్చటించుకుంటున్నారు. ఇక తెలుగు, తమిళ్ భాషల్లో స్టార్ హీరోయిన్ గా రాణించిన త్రిష టాలీవుడ్ లో త్రిష దాదాపు అందరు హీరోల సరసన నటించి మెప్పించింది. చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణ లతోనే కాకుండా మహేష్ బాబు, పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ లతో కూడా నటించి మెప్పించింది. ఈ మధ్య కాలంలో త్రిష టాలీవుడ్ కు దూరంగా ఉంటుంది. ఎక్కువగా ఆమె తమిళ్ సినిమాల పైనే ఫోకస్ పెట్టింది. మొన్నామధ్య పొన్నియన్ సెల్వన్ సినిమాలో నటించి మంచి హిట్ అందుకుంది. ఇప్పుడు తెలుగులో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న విశ్వంభర సినిమాతో టాలీవుడ్‌కి రీఎంట్రీ ఇస్తుంది. ఈ సినిమా తర్వాత త్రిష మళ్లీ టాలీవుడ్‌లో బిజీ కానుందా అనే అభిప్రాయం అభిమానులలో కలుగుతుంది. 1999లో నటిగా కెరీర్ స్టార్ట్ చేసిన త్రిష దాదాపు 15 సంవత్సరాలపాటు హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో 70కిపైగా సినిమాల్లో నటించింది ఈ అందాల ముద్దుగుమ్మ. 26 సంవత్సరాలుగా తన కెరీర్‌ను సక్సెస్‌ఫుల్‌గా కొనసాగిస్తున్న త్రిష చేస్తున్న పలు సినిమాలు ఇప్పుడు నిర్మాణంలో ఉన్నాయి. ఇప్పుడు త్రిష వయస్సు 41 కాగా, ఆమె ఎప్పుడు పెళ్లి చేసుకుంటుందా అని అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొదటి సినిమాలో త్రిష ఎలాంటి ఫిజిక్‌తో కనిపించిందో ఇప్పటికీ దాన్నే మెయిన్‌టెయిన్ చేస్తుంది.

## పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి పూనకాలే..!

ఒకప్పుడు పవన్ కళ్యాణ్ కనీసం ఏడాదికి అయిన ఒక సినిమా రిలీజ్ చేస్తూ ఉండేవారు. కాని ఆయన రాజకీయాలలోకి వచ్చాక సినిమాల సంఖ్య తగ్గించారు. ఇక ఉపముఖ్యమంత్రి బాధ్యత దక్కించుకున్న తర్వాత పవన్ కళ్యాణ్ సినిమాలు చేస్తారా లేదా అనే సందేహం కూడా అభిమానులలో కలుగుతుంది. అయితే ఇప్పుడు అభిమానులు అందరు కూడా ఓజీ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీకి సంబంధించిన క్రేజీ అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. సుజిత్ దర్శకత్వంలో తనకిష్టమైన సబ్జెక్ట్ ఓజీ కాగా, ఈ మూవీ 50 శాతం షూటింగ్ ఎన్నికలకి ముందే పూర్తి చేశారట. ఇక ఇప్పుడు పవన్ ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి ఈ సినిమా కోసం కాల్షీట్స్ కేటాయించడం కష్టం అవుతుంది. హరిహర వీరమల్లు విడుదలైన తర్వాత ఓజీకి కాల్షీట్లు కేటాయించి సెప్టెంబరులో విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారు. మే-జూన్ నెలల్లో 25 రోజుల షెడ్యూల్‌తో షూటింగ్‌ని ముగించాలని నిర్మాతలు భావిస్తున్నారట. మరోవైపు ఈ సినిమాని సెప్టెంబర్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయాలని మేకర్స్ అనుకుంటున్నారట. ఈ విషయం ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుండడంతో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో ప్రియాంక మోహన్ నాయికగా నటిస్తోంది. ఇమ్రాన్ హష్మి విలన్. సుజిత్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై దానయ్య భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఓజీ సినిమానే పవన్ కళ్యాణ్ చివరి సినిమానా లేదంటే ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం కూడా చేస్తారా అనేది తెలియాల్సి ఉంది. సనాతన ధర్మంపై దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ప్రచారం చేయాల్సిన బాధ్యతలు పవన్ కళ్యాణ్‌కి ఉండగా, రానున్న రోజులలో ఆయన మరింత బిజీ కానున్నారట.

## ఆ కొద్ది మందిలో నేనున్నా.. అది నా అదృష్టం



కథా బలమున్న చిత్రాల్లో నటిస్తూ తెలుగు సినిమా అభివృద్ధిలో ఒక స్టార్ హీరోగా తన వంతు కృషి చేస్తానని అన్నారు హీరో విజయ్ దేవరకొండ ఢిల్లీలో ఓ మీడియా సంస్థ నిర్వహించిన ‘వాట్ ఇండియా థింక్స్ టుడే’ కార్యక్రమంలో గెస్ట్ గా పాల్గొన్నారు విజయ్ దేవరకొండ. హీరోగా తన సక్సెస్, గ్లోబల్ గా తెచ్చుకున్న గుర్తింపు, పాన్ ఇండియా ట్రెండ్ లో టాలీవుడ్ క్రియేట్ చేస్తున్న సెన్సేషన్ వంటి అంశాలతో పాటు తన కొత్త సినిమా “కింగ్ డమ్” విశేషాలు ఈ కార్యక్రమంలో తెలిపారు. హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ - హీరోగా గ్లోబల్ గుర్తింపు తెచ్చుకోవడం, ఇంతమంది అభిమానం పొందడం మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. ఎంతోమంది ప్రతిభావంతులు ఉన్నా, ఏ కొద్ది మందికో దక్కే అవకాశమిది. మనం అన్నిసార్లూ సక్సెస్ ఫుల్ సినిమాలు చేయకపోవచ్చు. కానీ ప్రతి సందర్భంలో ప్రేమించే ఫ్యాన్స్ ఉండటం నా అదృష్టం. స్టార్ గా ఎదిగిన తర్వాత నాలో కలిగిన ఫీలింగ్ ఒక రిలీఫ్ లాంటిది. మనం సాధించాల్సింది సాధించిన తర్వాత దక్కే సంతృప్తి అది. ఇప్పుడున్న టెక్నాలజీలో ప్రపంచం చాలా చిన్నదైంది. మనం డ్రామాస్ చూస్తున్నాం, కొరియన్ బీటీఎస్ ను ఇష్టపడుతున్నాం. అలాంటప్పుడు సౌత్ సినిమాను నార్త్ ప్రేక్షకులు అభిమానించడంలో ఆశ్చర్యం లేదు. సక్సెస్, ట్రెండ్ అనేది ఒక సర్కిల్ అయితే అందులో ఇప్పుడు టాలీవుడ్ వంతు వచ్చింది. రేపు మరో ఇండస్ట్రీ లీడ్ తీసుకోవచ్చు. మన దగ్గర ప్రతిభావంతులైన దర్శకులు ఉన్నారు. నేను ప్రతి ఒక్కరితో వర్క్ చేయాలని అనుకుంటున్నా. దర్శకులు నాగ్ అశ్విన్, తరుణ్ భాస్కర్, సందీప్ రెడ్డి వంగా తమ మొదటి సినిమా నాతో చేశారు. ఇవాళ నేనిక్కడ ఉన్నానంటే వారి కాంట్రిబ్యూషన్ ఎంతో ఉంది. రాజమౌళి గారు బాహుబలి తీసినప్పుడు అదొక పెద్ద రిస్క్. దాని ఫలితం ఎలా ఉంటుందో తెలియదు కానీ సాహసం చేశారు. ప్రతి ఇండస్ట్రీ ఇలాంటి స్ట్రగుల్ పడాలి. అప్పుడే ట్రెండ్ క్రియేట్ చేయగలదు. నా కొత్త సినిమా “కింగ్ డమ్” టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. తెలుగులో తారక్ అన్న, తమిళంలో సూర్య, హిందీలో రణ్ బీర్ కపూర్ తమ వాయిస్ లతో మా టీజర్ ను మరింత ఎఫెక్టివ్ గా చేశారు. వారి వాయిస్ వల్ల మా టీజర్ ఇంకా బాగా ఆడియెన్స్ కు రీచ్ అయ్యింది. ప్రేక్షకులకు సరికొత్త కథలు చెప్పాలి, టాలీవుడ్ సక్సెస్ లో నా వంతు కృషి చేయాలని ప్రయత్నిస్తున్నా.



## క్షమించండి.. కన్నప్ప వాయిదా తప్పడం లేదు

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప సినిమా మరోసారి వాయిదా పడింది. వీఎఫ్ఎక్స్ కారణంగా సినిమా రిలీజ్ ఆలస్యం అవుతోందని విష్ణు సోషల్ మీడియాలో వెల్లడించాడు. చెప్పిన సమయానికి రావడం లేదని, అందుకు మన్నించాలని కోరాడు. ‘అత్యున్నత విలువలతో కన్నప్ప సినిమాను మీ ముందుకు తీసుకురావాలని మేము ఎంతగానో ప్రయత్నిస్తున్నాం. అయితే కొన్ని కీలక సన్నివేశాలకు ఇంకా వీఎఫ్ఎక్స్ చేయాల్సి ఉంది. దీనికి మరికొంత సమయం పడుతుంది. ఫలితంగా సినిమా రిలీజ్ కాస్త ఆలస్యం అవుతుంది. మీరందరూ పరిస్థితి అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాము. శివ భక్తుడైన కన్నప్ప సినిమా చరిత్రను మీ ముందుకు తీసుకురావడానికి చిత్రయూనిట్ విశేషంగా కృషి చేస్తోంది. త్వరలోనే కొత్త రిలీజ్ డేట్ ప్రకటిస్తాం అని ఓ నోట్ షేర్ చేశాడు. విషయానికి వస్తే.. మంచు విష్ణు శివ భక్తుడు కన్నప్పగా నటించాడు. అక్షయ్ కుమార్ శివుడిగా, కాజల్ అగర్వాల్ పార్వతీదేవిగా యాక్ట్ చేశారు. ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మోహన్‌బాబు, ప్రభాస్, శరత్ కుమార్, మోహన్ లాల్, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రల్లో నటించారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకాలపై మోహన్ బాబు నిర్మించారు. నిజానికి గతేడాది డిసెంబర్‌లో కన్నప్ప రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ పుష్ప 2 ఆగమనంతో వెనకడుగు వేసి మార్చికి రిలీజ్ చేస్తామన్నారు. అనంతరం ఏప్రిల్ 25న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు అనుకున్న సమయానికి రాలేమంటూ మరోమారు వాయిదా వేశారు.



# బీజేపీ టార్గెట్ ఫిక్స్

**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి అధ్యక్షతన పదాధికారుల సమావేశం జరిగింది. ఈ మీటింగ్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు హాజరయ్యారు. కీలక అంశాలపై కిషన్‌రెడ్డి చర్చించారు. సంస్థాగత వ్యవహారాలపై కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. మిగిలిన జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు పూర్తి చేయాలని చర్చించారు. రేవంత్ ప్రభుత్వంపై ప్రజల తరపున పోరాటాలకు సిద్ధం చేసేలా బీజేపీ కేడర్‌కు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఆరు గ్యారెంటీలపైన రైతుల తరపున పోరు బాట పట్టేలా తీసుకోవాల్సిన చర్యలపై కిషన్‌రెడ్డి చర్చించారు. రాష్ట్రంలోని ప్రజలు ఇప్పుడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పారు. బీజేపీ నేతలు ఇంకా పోరాటాలు చేయాలని, అధికారంలోకి రావాలని ఎదురు చూస్తున్నామని అన్నారు. టీచర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాము గెలిచామని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు



చేసినా రెండు సీట్లు తాము గెలిచామని అన్నారు. గత బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పోటీ చేయలేదని.. కాంగ్రెస్ ఎన్నికల ముందే చేతులు ఎత్తేసిందని కిషన్‌రెడ్డి విమర్శించారు.
ఓటేసిన ప్రజలకు వెన్నుపోటు పొడిచేందుకూ రేవంత్ ప్రభుత్వం చూస్తోందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం చేయాలని .. పోరాటాలకు సిద్ధం కావాలని బీజేపీ కేడర్‌కు పిలుపునిచ్చారు. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్‌పై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అన్నారు. పోరాటాల ద్వారా పార్టీని పటిష్టం చేసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కమిటీలను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేసుకోవాలని చెప్పారు. అంబేద్కర్ జయంతి సమయం లోపుల కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.
వందశాతం బూత్, మండల కమిటీలు పూర్తి చేసుకోవాలని కిషన్‌రెడ్డి అన్నారు. రైతు, విద్యుత్ కోతలు, నిరుద్యోగ సమస్యలపై పోరాటానికి సిద్ధం కావాలని చెప్పారు. యువమోర్చా, మహిళా సమస్యలపై మహిళా మోర్చా పోరాటాలు చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలవాలనే నినాదంతో ముందుకు పోవాలని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం అవుతూనే, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదే...

-మొదటిపేజీ తరువాయి

కేటాయించింది. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోని కేసుల్లో చట్టపరంగా గెలవడం ద్వారా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూమిపై యాజమాన్యాన్ని దక్కించుకుంది. ఆ భూమికి సంబంధించి సృష్టించే ఎటువంటి వివాదమైనా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది. సర్వేలో ఒక్క అంగుళం భూమి కూడా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (సెంట్రల్ యూనివర్సిటీ)ది కాదని తేలింది..

ఈ భూమిలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి ప్రణాళికలో ఏ చెరువు (లేక్) లేదు.

కొత్తగా చేపడుతున్న అభివృద్ధి ప్రణాళిక అక్కడ ఉన్న రాళ్ల రూపాలను (%=శీఎిం టశీతీఎ్‌ఱశీఅ%) దెబ్బతీయదు..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ప్రణాళికలో స్థానిక సుస్థిరాభివృద్ధి... పర్యావరణ అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది.

ప్రస్తుత ప్రాజెక్ట్ ను వ్యతిరేకించే వారంతా కొందరు రాజకీయ నాయకులు, స్థిరాస్తి వ్యాపారుల (రియల్ ఎస్టేట్) ప్రయోజనాలకు అనుగుణంగా విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారు...

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలి గ్రామంలోని సర్వే నంబర్ 25 లోని 400 ఎకరాల భూమికి సంబంధించి కొన్ని మీడియా సంస్థల్లో వచ్చిన తప్పుదోవ పట్టించే కథనాలు తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన సంస్థ (టీజీ ఐఐసీ) దృష్టికి వచ్చిన నేపథ్యంలో ఆ భూమికి సంబంధించిన వాస్తవాలు ప్రజల ముందుంచుతున్నాం...

ఆ భూమికి సంబంధించిన చట్టపరమైన అంశాలు...

1. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలి గ్రామం సర్వేనంబర్ 25లోని 400 ఎకరాల భూమిని 2004, జనవరి 13వ తేదీన నాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా వసతుల అభివృద్ధికి ఐఎంజీ అకడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్‌కు మెమో నంబర్ 39612/ చాంంఅ/ఎ (2) 2003 ప్రకారం కేటాయించింది. 2. ఐఎంజీ అకడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్ తన ప్రాజెక్టును ప్రారంభించకపోవడంతో 2006, నవంబరు 21న నాటి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం: 111080/ ూ 1/2003 ప్రకారం ఆ కేటాయింపును రద్దు చేసి ఏపీ యూత్ అడ్వాన్స్‌మెంట్, టూరిజం అండ్ కల్చరల్ డిపార్ట్‌మెంట్‌కు దానిని కేటాయించింది. 3. ఈ భూమి కేటాయింపులపై ఐఎంజీ అకడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్ గౌరవ హైకోర్టులో 2006లో రిట్ పిటిషన్ నంబర్ 24781/2006 దాఖలు చేసింది. ఈ న్యాయపోరాటం సుదీర్ఘ కాలం కొనసాగింది. రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం ఈ అంశాన్ని చాలా తీవ్రంగా పరిగణించింది. ఈ కేసులో (రిట్ పిటిషన్ నంబర్ 24781/2006) గౌరవ హైకోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా 2024, మార్చి 7వ తేదీన ఉత్తర్వులు ఇచ్చింది.

4. గౌరవ హైకోర్టు తీర్పును ఐఎంజీ అకడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్ గౌరవ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (సీ) నంబర్ 9265/2024 ద్వారా సవాల్ చేసింది. ఈ పిటిషన్‌కు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం పోరాడింది. 2024, మే 3వ తేదీన గౌరవ సుప్రీంకోర్టు ఐఎంజీ అకడమీస్ దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. దీంతో ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానికి దక్కింది.




5. టీజీఐఐసీ విజ్ఞప్తి మేరకు.. శేరిలింగంపల్లి మండలం డిప్యూటీ కలెక్టర్ మరియు తహశీల్దార్ రెవెన్యూ రికార్డుల ప్రకారం కంచెగచ్చిబౌలి సర్వే నెంబర్ 25లోని 400 ఎకరాలు కంచ అస్తబల్ పోరంబోకు సర్కారీ (అంటే... ప్రభుత్వ భూమి అని) అని నిర్ధారించారు. ఆక్రమణలకు గురికాకుండా తర్వాత అభివృద్ధి పనులకుగానూ ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని వారు సూచించారు.

6. 2022, సెప్టెంబరు 14న జారీ చేసిన జీవో ఎం.ఎస్.నంబర్ 571, రెవెన్యూ (అస్సైన్-1) డిపార్ట్ మెంట్ ప్రకారం భూ కేటాయింపులకు సంబంధించిన కొత్త విధానం ఆధారంగా కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని కొలిచి హక్కులు బదిలీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ఐ అండ్ సీ విభాగం 2024, జూన్ 19న సూచించింది.

7. ఐటీ మరియు ఇతర ప్రాజెక్టుల ఏర్పాటుకు తమకు ఆ 400 ఎకరాలు కేటాయించాలని టీజీఐఐసీ 2024, జూన్ 19న ప్రతిపాదనలు సమర్పించింది. ఆ భూమిని స్వాధీనం చేసుకునేందుకు అనుమతించాలని విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలి గ్రామం సర్వే నంబర్ 25లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమి హక్కులను టీజీ ఐఐసీకి బదలాయిస్తూ 2024, జూన్ 24న ఉత్తర్వులు జారీ చేశారు. శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారులు ఆ 400 ఎకరాల భూమికి సంబంధించి పంచనామా నిర్వహించి 2024, జులై 1వ తేదీన టీజీ ఐఐసీకి అప్పగించారు.

8. ఈ విధంగా ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వం స్వాధీనంలో ఉంది. కొన్ని మీడియాల్లో తప్పుడుగా వస్తున్నట్లు అటవీ భూమిగా లేదని రెవెన్యూ రికార్డుల్లోనూ ప్రభుత్వ భూమిగానే ఉందని స్పష్టమవుతోంది.

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ అధికారులతో సమన్వయంతోనే హద్దుల గుర్తింపు...

1. తమకు కేటాయించిన 400 ఎకరాల భూమికి సంబంధించిన ఉమ్మడి హద్దుల గుర్తింపునకు తమ అధికారులకు సహకరించాలని కోరుతూ టీజీఐఐసీ సైబరాబాద్ జోనల్ మేనేజర్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్‌కు 2024, జులై 04వ తేదీన లేఖ రాశారు. టీజీఐఐసీ అధికారులు తమ బృందంతో పాటు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్‌ను 2024, జులై 7వ తేదీన వ్యక్తిగతంగా కలిసి తమ ప్రాజెక్ట్ ప్రతిపాదనలను ఆయనకు వివరించారు. సర్వే నిర్వహణ విషయంపై టీజీఐఐసీ జోనల్ మేనేజర్ 2024, జులై 18న యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్ మెయిల్ %తీవస్త్రఱర్‌తీఞతీఏబశీఫ్త్రఎ.ఖఎ.అఅ% కు మెయిల్ చేశారు.

2. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ రిజిస్ట్రార్ సమ్మతితోనే 2024, జులై 19న యూనివర్సిటీ అధికారులు యూనివర్సిటీ రిజిస్ట్రార్, యూనివర్సిటీ ఇంజినీర్, యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, రెవెన్యూ అధికారులు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మండల సర్వేయర్ సమక్షంలో సర్వే జరిగింది. అదే రోజు హద్దులు నిర్ధారించారు.

3. టీజీఐఐసీ అభివృద్ధి చేస్తున్న 400 ఎకరాల్లో బఫెల్లో లేక్, పీకాక్ లేక్ లేవు. కొన్ని మీడియాల్లో వీటి విషయంలో తప్పుడు వార్తలు వస్తున్నాయి.

రాళ్ల అమరిక, చెరువుల (లేక్స్) పరిరక్షణ...

1. అక్కడ చేసిన సర్వేను పరిశీలించిన టీజీఐఐసీ తాము చేసే లేఅవుట్‌లో మష్‌రూమ్ రాక్స్‌తో పాటు ఇతర రాళ్ల అమరిక (రాక్ ఫార్మేషన్)ను హరిత స్థలాలుగా (గ్రీన్ స్పేస్) పరిరక్షించాలని ప్రణాళిక సిద్ధం చేసింది. తర్వాత మాస్టర్‌ప్లాన్‌లో ఆ ప్రాంతంలో సుస్థిరాభివృద్ధికి సమగ్ర పర్యావరణ యాజమాన్య ప్రణాళిక (ఈఎంపీ) తయారు చేయాలని నిశ్చయించింది. 2. పైన పేర్కొన్న అంశాలను గమనిస్తే టీజీఐఐసీ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ భూములు ఆక్రమించలేదని, ఇప్పుడు ఉన్న జల వనరులు (లేక్స్), రాళ్ల అమరిక (రాక్ ఫార్మేషన్)ను దెబ్బతీయడం లేదని స్పష్టమవుతోంది. 3. ఆ 400 ఎకరాల ప్రభుత్వ భూమిని మాస్టర్‌ప్లాన్ ప్రకారం సాధ్యమైనంత ఎక్కువగా వినియోగించుకునేందుకు 2025, ఫిబ్రవరి 28న టీజీఐఐసీ =ఫీూ (రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్స్) జారీ చేసింది.

4. ప్రపంచస్థాయి ఐటీ మౌలిక వసతులు, అనుసంధానత పెంపు, తగినంత పట్టణ స్థలాల లభ్యత అనే ప్రభుత్వ ప్రాధాన్యానికి ప్రస్తుత ప్రాజెక్టు కట్టుబడి ఉంది

# హైదరాబాద్‌లో అగ్నిప్రమాదం.. భయంతో జనం పరుగులు

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో ఇటీవల పలు ప్రాంతాల్లో భారీ అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక వాడ ఉన్న ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి. సరైన రక్షణ చర్యలు పాటించకపోవడంతో ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. సోమవారం నాచారం పారిశ్రామిక వాడలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. బీవైసీ ఫ్యాబ్రికేషన్స్ పరిశ్రమలో ఈ అగ్నిప్రమాదం జరిగింది. ప్రమాదం జరగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్థానికులు పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేస్తున్నారు. పొగలు దట్టంగా వ్యాపించడంతో అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. చట్టూ పక్కల ప్రాంతాల్లో పొగ వ్యాపించి స్థానికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ఫిలిప్పీన్స్‌తో ఒప్పందం చేసుకున్నాం

-మొదటిపేజీ తరువాయి

రూ. 45 కోట్ల విలువైన 12,500 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిస్తున్నాం. ఇతర దేశాలతో సంప్రదింపులు జరుగుతున్నాయి. తెలంగాణలో 280 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి జరుగుతుంది. మా రాష్ట్ర రేషన్ అవసరాలు తీరిన తర్వాత మిగిలిన వాటిని సివిల్ సప్లయి ద్వారా విదేశాలకు ఎగుమతి చేస్తున్నాం. గత ప్రభుత్వాలు ఇటువంటి ప్రయత్నాలు చేయలేదు. స్వయంగా నేను వెళ్లి రైస్ ఎగుమతులు చర్చిస్తాం. తెలంగాణలో వరి రైతులకు మేలు జరిగేలా ఆఫ్రికా, సౌత్ ఈస్ట్ ఏసియాలో మార్కెట్ ఎక్స్ ప్లోరర్ చేస్తాం' అని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## బీజేపీ టార్గెట్ ఫిక్స్

-మొదటిపేజీ తరువాయి

వెన్నుపోటు పొడిచేందుకూ రేవంత్ ప్రభుత్వం చూస్తోందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం చేయాలని .. పోరాటాలకు సిద్ధం కావాలని బీజేపీ కేడర్‌కు పిలుపునిచ్చారు. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్‌పై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అన్నారు. పోరాటాల ద్వారా పార్టీని పటిష్టం చేసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కమిటీలను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేసుకోవాలని చెప్పారు. అంబేద్కర్ జయంతి సమయం లోపుల కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కిషన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. వందశాతం బూత్, మండల కమిటీలు పూర్తి చేసుకోవాలని కిషన్‌రెడ్డి అన్నారు. రైతు, విద్యుత్ కోతలు, నిరుద్యోగ సమస్యలపై పోరాటానికి సిద్ధం కావాలని చెప్పారు. యువమోర్చా, మహిళా సమస్యలపై మహిళా మోర్చా పోరాటాలు చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలవాలనే నినాదంతో ముందుకు పోవాలని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం అవుతూనే, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## వారిని ఇబ్బంది పెట్టొద్దు

-మొదటిపేజీ తరువాయి



యాజమాన్యం ఆరోపించింది. దీంతో హైదరాబాద్‌ను వీడి వెళ్లిపోతామని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తెలిపింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధి లేఖ రాశారు. హెచ్‌సీయూ అధ్యక్షుడు జగన్మోహనరావు ఫ్రీ టికెట్స్ కోసం తమను వేధిస్తున్నారంటూ లేఖలో ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం పేర్కొంది. ఇప్పటికే పదిశాతం టికెట్లు ఇస్తున్నామని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం స్పష్టం చేసింది. టికెట్ల కోసం బెదిరిస్తూ మ్యాచ్‌కు ముందు.. కార్పొరేట్ బాక్స్‌లకు తాళం వేశారని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం ఆరోపించింది. ఐపీఎల్ కోసం స్టేడియం అద్దె మొత్తం చెల్లిస్తున్నా.. (హెచ్‌సీఏ పెత్తనం చేయాలని చూస్తోందని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అపెక్స్ కౌన్సిల్‌తో చర్చలకు ఏర్పాటు చేయాలని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం కోరింది. చర్చలు సఫలం కాకపోతే బీసీసీఐతో చర్చించి వేదికను మార్చుకుంటామని సన్‌రైజర్స్ హైదరాబాద్ తేల్చిచెప్పింది. ఉచిత టిక్కెట్ల కోసం హెచ్‌సీఏ నుంచి బెదిరింపులు ఎదురువుతున్నాయని ఆరోపణలు వచ్చాయని, ఈ అంశంపై తీవ్ర ఆందోళన చెందినట్లు హెచ్‌సీఏ కోశాధికారికి సన్ రైజర్స్ ప్రతినిధి రాసిన లేఖ వెలుగులోకి వచ్చింది. ఒప్పందం ప్రకారం హెచ్‌సీఏకు 10 శాతం కాంప్లిమెంటరీ టిక్కెట్లను కేటాయిస్తున్నామని, 50 సీట్ల సామర్థ్యం కలిగిన ఎఫ్ 12ఏ కార్పొరేట్ బాక్సు టిక్కెట్లు కూడా అందులో భాగమేనని ఆయన లేఖలో పేర్కొన్నారు. అయితే ఈ ఏడాది దాని సామర్థ్యం 30 మాత్రమేనని, కాబట్టి అదనంగా 20 టిక్కెట్లు కేటాయించాలని అడిగారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వెళ్లింది. ఈ క్రమంలో హెచ్‌సీఏ తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌సీఏపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరపాలని ఆదేశించారు.

## 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా?



-మొదటిపేజీ తరువాయి

స్పందించారు. తాజాగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. 'హెచ్‌సీయూ ఘటన వీడియోలు చూసి తెలంగాణ సమాజం బాధ పడుతుంది. దొంగతనంగా రాత్రికి రాత్రికి చెట్లు కొట్టేశారు. 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా?. వర్సిటీలో భూములు అమ్మితే కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నడిచే పరిస్థితి లేదు. గజం తావు కూడా లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేస్తోంది. ఏబీవీపీ కార్యకర్తను పోలీస్ స్టేషన్ లోపల వేసి కొట్టారు. బీఆర్ఎస్ కంటే ఎక్కువ అరాచకం కాంగ్రెస్ చేస్తోంది. విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. విద్యా కమిషన్ పదవులు తీసుకున్న అర్బన్ నక్సల్స్ ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదు. భూముల వేలం ఆపాలని డిమాండ్ చేస్తున్నాం. భూములు అమ్మి పాలించమంటే ఎవరైనా పాలించగలరు. రేషన్ బియ్యానికి ఏడాదికి పది వేల కోట్ల రూపాయలు కేంద్రం కేటాయిస్తుంది. కిలోకు 40 రూపాయలు ఇస్తున్నది మోదీ ప్రభుత్వం. కిలోకి పది రూపాయలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చి హంగామా చేస్తుంది. బీజేపీ కార్యకర్తలు రేషన్ షాపుల వద్ద ప్రజలకు అవగాహన కల్పించాలి. రేషన్ షాపుల వద్ద మోదీ ఫోటో పెట్టాలి.
హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి ఎంఐఎంకు మద్దతు చెబుతున్నారు. బీఆర్ఎస్‌కి ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, ఎమ్మెల్సీలు ఉన్నా ఎందుకు పోటీ చేయడం లేదు?. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసే ఎంఐఎంను గెలిపించాలని చూస్తున్నారు. తెలంగాణ సమాజాన్ని ఎంఐఎంకు అప్పగించాలని చూస్తున్నారు. గ్రూప్-1 అభ్యర్థుల ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకోవాలి. మెరిట్ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం' అంటూ కామెంట్స్ చేశారు.

### ఈటల హెచ్చరిక

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఈ రాష్ట్రానికి తలమానికమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హెచ్‌సీయూ భూములు అమ్మి అప్పులు కట్టాలని నీచమైన ఆలోచన రేవంత్ ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు. స్మశాన వాటికలకు, పార్కులకు జాగా లేకుండా పోతున్న రోజులివని.. కానీ రేవంత్ రెడ్డి ఎందుకు ఇలాంటి దుర్మార్గ నిర్ణయాలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. తిరోగమన నిర్ణయాలే తప్ప పురోగతి చర్యలు ఒక్కటి లేవన్నారు. హెచ్‌సీయూ విద్యార్థుల మీద పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే ప్రభుత్వం భూముల వేలం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని.. లేదంటే ప్రత్యక్ష చర్యలతో రంగంలోకి దిగుతామని రాష్ట్ర ప్రభుత్వానికి ఈటల రాజేందర్ హెచ్చరిక జారీ చేశారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.